మడకసిరతాలూకా తెలుగుప్రాంతమే శ్రీ సంజీవరెడ్డి ప్రకటన —5 వ పేజీ

ఆంధ్రపత్రిక

తిరుపతి విశ్వవిద్యాలయం: కమ్యూనిస్టు నాయకుని విమర్శ 8 వ పేజీ

THE ANDHRA PATRIKA - MADRAS సంపుటం 41. సంచిక 19 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO బుధవారం 21-4-1954 Reg. No.M. 1118 6 పేజీలు వెల 1 అణా.

నందికొండప్రాజెక్టు నిర్మాణం ఈఏడాదే ప్రారంభంకాగలఅవకాశం

హైడ్రోజన్‌బాంబుపై నెహ్రూ ప్రతిపాదన: రష్యాప్రశంస

నిరాయుధీకరణ సంఘంలో ఇండియాకుస్థానమివ్వాలనేతీర్మానఓటమి

న్యూయార్కు, ఏప్రిల్ 20: ఆయుధ విసర్జన ఉప సంఘంలో కమ్యూనిస్టు చైనా, ఇండియా, ఇండోనేషియాలకు స్థానమివ్వాలని సోవియట్ ప్రతిపాదనను సమితి ఆయుధ విసర్జన కమిషన్ గత రాత్రి తిరస్కరించింది.

దీనికిముందు రష్యా ప్రతినిధి విక్టర్ నిస్కీ, తమ ప్రతిపాదనను కమిషన్ తిరస్కరించినట్లయితే, ఆయుధ విసర్జనగురించి అయిదురాజ్యాల సంప్రతింపులు జరగాలనే బ్రిటిషు ప్రతిపాదనకు తాము వ్యతిరేకంగా వోటు చేస్తామన్నారు.

నెహ్రూ ప్రతిపాదన ప్రశంస

హైడ్రోజన్ బాంబుల ప్రేల్పుళ్ళ విషయంలో యథాతథపు టాడంబడికను చేపట్టటం ఉచితమని భారత ప్రధాని జవాహర్‌లాల్ నెహ్రూ చేసిన ప్రతిపాదన 'నిశ్చయంగా ముందుకు ఒక అడుగే'నని అంటూ, తాము ఈ బాంబును తయారుచేసి వున్నప్పటికీ దీనిని నిషేధించాలనే కోరుతున్నామని మాస్కో విక్టర్ నిస్కీ అన్నారు. నెహ్రూ ప్రతిపాదనను, ఆయుధ విసర్జన కమిషన్ వ్యవహారంలో అత్యంత శ్రద్ధా సక్తులుమూపిన ఒక గొప్ప దేశంయొక్క ప్రధానత్వంచేసిన ప్రశంసనీయ ప్రయత్నమని ఆయన అభివర్ణించారు. అటు పశ్చిమ దేశాలకి ఆయుధాల తిగ్గింపు, అణు శక్తి కంట్రోలు గురించి జరిగే చర్చలకు సంబంధించి ప్రతిపాదనలు చేయటానికి అవకాశమివ్వాలన్నా తమ ఉద్దేశం, హైడ్రోజన్ బాంబులను నిషేధించాలన్న తమకోరిక నిజమైనదీ, ఆచరణాత్మకమైనదీ కనిపిస్తుందన్నారు. తమకోరిక వెల్లడించటం ప్రచారార్థం కాదని గట్టిగాచెప్పారు.

కెనడా, ఫ్రాన్సు, రష్యా, బ్రిటన్ అమెరికాలతోకూడిన ఒక ఉపసంఘాన్ని ఆయుధవిసర్జన కమిషన్ నియమించాలనీ, ఆసంఘం శుక్రవారం నాడు న్యూయార్కులో సమావేశం కావాలనీ బ్రిటన్ ప్రతిపాదించివుంది. ఈ ప్రతిపాదనలోని ఉపసంఘంలో కమ్యూనిస్టుచైనా, ఇండియా, ఇండోనేషియాలనుకూడా చేర్చాలని రష్యా కోరింది.

నిన్నటి సమావేశంలో బ్రిటిష్ ప్రతినిధి, ఆరోపణపై పట్టుపట్టవద్దని రష్యా ప్రతినిధిని కోరారు. లెబనాన్ ప్రతినిధి ఇండియా, ఇండోనేషియాలకు స్థానమివ్వాలన్నారు.

టర్కీ - పాకిస్తాన్ ఒడంబడిక

వట్టి నిరర్థకమైనదని ఈజిప్టుప్రధాని విమర్శ

అలగ్జాండ్రియా, ఏప్రిల్ 19: పాకిస్తాన్ టర్కీ స్నేహ సమాధానాన్ని వట్టిపనికిమాలిన సమాధానంగాను, అర్థరహితమైనట్టిదిగాను నేడు ఈజిప్టు ప్రధాని కల్నల్ నజీర్ వర్ణించారు.

ఈ సమాధానంలో ఏ అరబ్ రాజ్యంగాని చేరదు. ఎవరు ఎంత బలాత్కారంచేసినా లాభంలేదు. ఈఅరబ్ రాజ్యాలు లేకుండా ఈ సమాధానం వట్టి నిరుపయోగం. ఇక ఆంగ్లో-ఈజిప్షియన్ తగాదా తేలేదాకా, ఏఅరబ్ రాజ్యము ఇట్టి ఒప్పందాలలో చేరదు అని ఆయన అన్నారు.

హైద్రాబాద్‌పబ్లిక్‌వర్క్సు మంత్రి మేల్‌ఖోటే సూచన

ఇంజనీర్లఒప్పందాన్ని తమప్రభుత్వంఆమోదించినట్లుప్రకటన

హైద్రాబాదు, ఏప్రిల్ 20: "నందికొండ ప్రాజెక్టు ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేర్చబడటమే కాకుండా, వీలైతే ఈ ఏడాదిలోనే పని ప్రారంభించబడుతుంది. 'డాం' ఎత్తు 590 అడుగులు ఉండాలని హైద్రాబాదు ప్రభుత్వం కోరింది" అని హైద్రాబాదు పబ్లిక్‌వర్క్సు మంత్రి డాక్టరు జి. ఎస్. మేల్‌ఖోటేగారు ఇవాళ ఇక్కడ ప్రెస్‌ట్రస్టు ఆఫ్ ఇండియా విలేఖరికి తెలియజేశారు.

ఆంధ్ర, హైద్రాబాదు ఛీఫ్ ఇంజనీర్లు కృష్ణానదిమీద నిర్మించవలసిన నందికొండ ప్రాజెక్టువిషయంలో చేసిన సంయుక్త సిఫార్సులకు హైద్రాబాదు ప్రభుత్వం ఆమోదించిందని కూడా మంత్రి మేల్‌కోటేగారు ప్రకటించారు.

ఉభయరాష్ట్రాల ఛీఫ్ ఇంజనీర్లు తయారుచేసిన నివేదికను ప్లానింగ్ కమిషన్ ప్రస్తుతం పరిశీలిస్తోందన్నారు.

డాక్టర్ మేల్‌కోటేగారు ఇక్కడకు ఢిల్లీనుంచి నిన్న తిరిగివచ్చారు.

నందికొండ ప్రాజెక్టును వెంటనే ప్రారంభించవలసిన ఆవశ్యకతను ప్లానింగ్ కమిషన్ సభ్యులకు నచ్చజెప్పామనీ, ప్రాజెక్టు తొలి పంచవర్ష ప్రణాళికలో చేర్చబడటమేకాకుండా, వీలైతే ఈ ఏడాదిలోనే పని ప్రారంభించబడుతుందనీ, 'డాం' ఎత్తు 590 అడుగులు ఉండాలని హైద్రాబాదు ప్రభుత్వంకోరిందని వివరించారు

ప్రాజెక్టు నిర్మాణానికయ్యే ఖర్చు మొత్తంలో హైద్రాబాదు ప్రభుత్వం 40 కోట్ల రూపాయలు భరిస్తుంది. తొమ్మిది ఏళ్లలో పూర్తిఅవుతుంది. ఆంధ్రలో ఇరవైలక్షల ఎకరాలు, హైద్రాబాదు రాష్ట్రంలో 9.25 లక్షల ఎకరాలు సాగు క్రిందకు వస్తాయి.

జాతీయ ఆరోగ్య సదుపాయాలు

అల్లోపతీ వైద్యపద్ధతిలోనే వుంటాయట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20: దేశంలో జాతీయారోగ్య సదుపాయాలు ఆగనిక శాస్త్రీయవైద్యపద్ధతిలోనే ఏర్పాటుచేసి, పెంపొందించాలని మంత్రిమండలి నిశ్చయించిందనీ, అయితే ఆయుర్వేద, యూనానీ వైద్యపద్ధతులను శాస్త్రీయంగా పరిశోధించటానికి సౌకర్యాలు కలగచేయాల్సి వుంటుందనీ ఆరోగ్యశాఖమంత్రిణి రాజకుమారి అమృతకౌర్ ఇవ్వాళ రాజ్యసభలో తెలియచేశారు. ఆయుర్వేద, యునానీ, మొదలైన వైద్యాలు చేసేవారిలో ఒక నిర్దిష్టకాలం వైద్యం చేసినవారిని రిజిస్టరు చేసేందుకూ, ఆ దరిమిలాను అట్లా రిజిస్టరు కాని వారు వైద్యం చేయకుండా నిషేధించేందుకూ యూనివర్శిటీకి సంబంధించే శాసనం చేయటానికికూడా ప్రభుత్వం నిశ్చయించిందన్నారు. ఆ శాసనం తొలూకు ముసాయిదా కేంద్ర ఆరోగ్య మండలి కార్యవర్గం ఈసారి సమావేశమైనప్పుడు దానిముందు పెడతామన్నారు. దేశీయవైద్య పద్ధతులలో పరిశోధనను ప్రోత్సహించే కేంద్ర ప్రభుత్వ స్కీము ఈ ఆర్థిక సంవత్సరంలో అమలు జరపాలనుకొన్నామంటూ, ప్రజలలో నూటికి 90 మంది ఆయుర్వేదపద్ధతినే వాంఛిస్తున్నారనటం పొరపాటనీ, కేం. ఆ. మం. క్రిందటి సమావేశంలో రాష్ట్రాల ఆరోగ్యమంత్రులు ఆయుర్వేద వైద్యశాలలు ఏర్పరచినా కూడా ప్రజలు అల్లోపతీ డాక్టర్ల కావాలని అంటున్నారని చెప్పారనీకూడా ఆమె అన్నారు.

కేంద్రప్రభుత్వ రుణానికి విరివిగా విరాళాలివ్వండి

ఆంధ్రులకూ, ఆంధ్ర సంస్థలకూ గవర్నరు శ్రీత్రివేదీ ఉద్బోధ

కర్నూలు, ఏప్రిల్ 20: భారత ప్రభుత్వం తలపెట్టిన నూటికి మూడున్నర రూపాయల వడ్డీఇచ్చే అప్పుకు విరివిగా విరాళాలివ్వ వలసిందిగా ఆంధ్రులకూ, ఆంధ్ర సంస్థలకూ విజ్ఞప్తిచేస్తూ గవర్నరు శ్రీ చందూలాల్ మాధవలాల్ త్రివేదిగారు నేడొక ప్రకటన చేశారు.

ఆప్రకటనలో ఇలా ఉన్నది:

"జాతీయ ప్రణాళిక అనులుపరచడానికిగాను కేంద్రప్రభుత్వం తలపెట్టిన రుణసేకరణ విషయంలో శాయశక్తులా సహాయపడ వలసిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ భారత ప్రధానిచేసిన ప్రకటనను ఆంధ్రులందరూ తప్పకుండా చూచియే వుంటారు. భారతప్రధాని అన్నట్లు ఈఅప్పు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెంటికీ ఉద్దేశించబడింది. అభివృద్ధి ప్రణాళికలకూ ముఖ్యంగా జాతీయాభివృద్ధి ప్రణాళికను పూర్తిచెయ్యడానికి ఈరుణం ఉద్దేశించ బడినది. పంచవర్ష ప్రణాళికనుసరించి అభివృద్ధిని సాధించవలసిన గురుతర బాధ్యత భారత దేశంలో మనందరిమీద ఉన్నది. ఇక ఆంధ్రలో అమలుజరపవలసిన ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి మొదలయిన అభివృద్ధి ప్రణాళికలేకం ఉన్నవి. కనుక ఈ కార్యభారం సెరవేరేటట్టు చూచే విషయంలో ఆంధ్రుల కొక బాధ్యత ఉన్నది. ఈ ప్రాజెక్టులను పూర్తిచెయ్యడానికిగాను ఈ జాతీయ రుణంలో కొంతచాటా మనం కోరవలసి ఉన్నది. కిందటేడు అవిభక్త మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన రుణానికి ఇప్పుడు ఆంధ్రలోఉన్న జిల్లాలు విరివిగా విరాళాలిచ్చినవి. ఈ జాతీయ రుణానికి శాయశక్తులా డబ్బు ఇవ్వడం ఆంధ్రలోని ప్రతిఒక్కరి ధర్మమూ అయిఉన్నది. వ్యవస్థితులేకాక, బాంకులు ఇన్సూరెన్సు కంపెనీలు మొదలయిన సంస్థలుకూడా ఈవిధిని నిర్వర్తించాలి. ఇది చాలా స్వల్పకాలిక రుణము. 1964 లో తీర్చివేయబడుతుంది.

"భారతప్రధాని అభివర్ణించిన ఈ మహాప్రయత్నంలో అంధ్రులందరూ కలిసి, ఈ రుణసేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిన బాధ్యత ఆంధ్రులందరిమీదా ఉన్నది. దేశంలోని వారందరికీ ఆశ్చర్యం కలిగించే విధంగా ఆంధ్రదేశంలోనితోటిపౌరులు ఈ విషయం గమనించి, అందరికంటె మిన్నగా ఈ రుణానికి విరాళాలిస్తారని నానమ్మకం." (స్వ. వి.)

'ప్రభుత్వానికి ఆత్మలేదు'

రాధాకృష్ణన్ ఫలోక్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20: 'ప్రభుత్వానికి ఆత్మలేదు. అందుచేత దానికి విశ్వాసాలు వుండవు' అని డాక్టర్ రాధాకృష్ణన్ ఇవ్వాళ రాజ్యసభలో ఫలోక్తిగా అన్నారు.

హెచ్. సి. మథుర్, ప్రభుత్వానికి ఆయుర్వేద వైద్యపద్ధతిలో విశ్వాసంవుందా అని ఆరోగ్యశాఖమంత్రిణిని ప్రశ్నించగా అధ్యక్షుడు ఈవిధంగా అన్నారు.

తిరుత్తనిసమీపంలోఘోరమైన బస్సు ప్రమాదం

ముగ్గురిమరణం: 15 మందికి తీవ్రగాయాలు: బస్సు తునాతునకలు

తిరుత్తని, ఏప్రిల్, 18: కాళహస్తి నుంచి తిరుత్తని మీదుగా కంచికి ప్రయాణంచేస్తూన్న లేబరు ట్రాన్సుపోర్టు మోటారుబస్సు, ఈరోజయం 11½ గంటలకు తిరుత్తనికి ఉత్తరంగా ఒక్క మైలుదూరంలో పందికుప్పం అనే ధరణివరాహపురంవద్ద ఒక్క చెట్టుకు ఢీకొని తునాతునకలైపోయింది. బస్సులో ప్రయాణంచేస్తూ ఉన్న ప్రయాణీకులలో ఒక్క స్త్రీ, ఒక పురుషుడు ప్రమాదం జరిగినచోట అప్పటికప్పుడే మరణించారు. మరి 15 మందికి బస్సు డ్రైవర్సు కండక్టర్లతోసహా ప్రమాదకరమైన గాయాలు తగిలాయి. తిరుత్తనిలోని ప్రభుత్వ వైద్యాలయం డాక్టరుగారు ఇటీవల మరణించిన కారణంగా ఇంతవరకు డాక్టరుగారిని శాశ్వతంగా ఏర్పరుపనికారణంవల్ల క్షతగాత్రుల నందరిని ప్రయాణంలో పుత్తూరు ఆసుపత్రికి చేర్చాను. అక్కడ ఎనిమిదేండ్ల పిల్లవాడొకడు మరణించాడు. ఈ ఘోరవిపత్తులో మరణించిన పురుషుడు తిరుత్తనితాలూకా రామకృష్ణరాజాపేట వాస్తవ్యుడని, మరణించిన స్త్రీ, పిల్లవాడు మచిలీపట్టణమునుంచి బయలుదేరి తిరుపతి, కాళహస్తి యాత్రలు పూర్తిగావించుకొని కంచికి బయలుదేరి ప్రయాణించుచుండిన వైశ్యం కుటుంబానికి చెందినవారని చెప్పబడుచున్నది. కారు టాక్సి బస్సు ప్రమాదముజరిగినచోటు రక్తసిక్తమై హృదయ విదారకంగాఉంది. స్థానిక పోలీసులు ఈ ప్రమాదాన్నిగూర్చి దర్యాప్తు సాగిస్తున్నారు. స్వ. వి.

మా తిరుపతి విలేఖరి యిలా వ్రాస్తున్నారు.

తిరుత్తనివద్ద బస్సుప్రమాదంలో గాయపడినవారిని ముందు తిరుత్తని ఆస్పత్రికి తీసుకొనివెళ్ళగా అక్కడ డాక్టరు లేనందున, అక్కడినుంచి పుత్తూరు కు తీసుకొని వెళ్లారు. కాని పుత్తూరులో డాక్టరు ఉన్నారు. కాని మందుల్లేనందునచే, క్షతగాత్రులను, అక్కడ ఉంచడానికి వీలుపడ లేదని తెలియవచ్చింది. పుత్తూరులో డాక్టరుగారు ప్రథమ చికిత్సచేసిన పిమ్మట క్షతగాత్రులందరినీ 18 తే రాత్రి 8 గం యిక్కడకు తీసుకొనివచ్చి, ఆసుపత్రిలో చేర్చారు.

అగ్నేయాసియా రక్షణ వ్యవస్థ

సింహళానికి సమష్టి ప్రకటన ప్రతి సమర్పణ

కొలంబో, ఏప్రిల్ 20: అగ్నేయాసియా రక్షణ వ్యవస్థ ఏర్పాటు విషయమై గతివారం డల్లెస్, ఈడెన్లుచేసిన సమష్టిప్రకటన ప్రతినోదాన్ని ఇవాళ యిక్కడి బ్రిటిష్ హైకమిషనర్ సింహళప్రభుత్వానికి అందచేశారు.

ఈ ప్రకటనలోని పథకాన్ని సింహళ ప్రధాని, అగ్నేయాసియా ప్రధానుల సమావేశానికి పూర్వం తమ సలహా దారులలో చర్చిస్తారని తెలుస్తోంది.

డీన్‌బీన్‌ఫూ విమానమైదానంపై వీట్మిన్ల దాడి

లండన్, ఏప్రిల్ 19: డీన్ బీన్ ఫూ దుర్గంవద్ద ఉన్న విమానమైదానంలో పగానికిపైగా, నిన్న ఉదయం వీట్మిన్‌దళాల బళమైనదని నవచైనా వార్తాసంస్థ ఇవాళ ప్రకటించింది.

ఈ దాడిలో వీట్మిన్లు ఫూ దుర్గంచిదళాలను ఓడించి, ఈ విమానమైదానానికి ఉత్తరంగాఉన్న ఒక రేఖనికూడా వశపరచుకున్నారని ఈ ప్రకటన పేర్కొంటున్నది.

మాడుగులలో 100 ఇళ్ళు పరశురామప్రీతి

మాడుగుల, ఏప్రిల్ 18: ఇవాళ మధ్యాహ్నం యిక్కడ అగ్నిప్రమాదం వల్ల 100 ఇళ్ళు పరశురామప్రీతి అయినవి. గాని విపరీతంగా ఉన్నందువల్ల అగ్నిపుటకు వీలుపడలేదు. నిర్వాసులైన వీరలు నిలువ నీడలేక అల్లాడుతున్నారు.

ఇండోచైనాకు అమెరికా సైన్యాన్ని పంపదు

--డల్లెస్ స్పష్టీకరణ

అగస్టా (జార్జియా), ఏప్రిల్ 19: ఇండోచైనానుంచి ఫ్రెంచి దళాలు, ఉపసంహరించబడినటయితే అమెరికా సేనలను అక్కడికి పంపడం జరుగకపోవచ్చునని అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్ ఇవాళ పత్రికా విలేఖరుల సమావేశంలో వ్యక్తం చేశారు.

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌తో చర్చించిన అనంతరం డల్లెస్ ఈ విషయం వెల్లడించారు.

అయితే ఈ అభిప్రాయం కేవలం వ్యక్తిగతమైనది మాత్రమేననీ ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ అభిప్రాయం కాదనీ డల్లెస్ స్పష్టీకరించారు.

ఉపాధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ ఇటీవల చేసిన ప్రకటనపై ఇవాళ విలేఖరులు ప్రశ్నించగా ఇండోచైనాకి అమెరికన్ సేనలుసహా అవకాశాలులేవని డల్లెస్ తమ అభిప్రాయం వ్యక్తం చేశారు

లావోస్, కాంబోడియాలపై దురాక్రమణ దారుల దుండగాలు దీన్‌బీన్‌ఫులో జరుగుతున్న ఘోరయుద్ధం చూస్తూంటే శాంతియుతంగా ఒక పరిష్కారమార్గం కనబడే అవకాశాలు ఉన్నట్లు తోచదని డల్లెస్ అన్నారు.

ఇండోచైనానుంచి ఫ్రెంచి సేనలు ఉపసంహరించబడినట్లయితే, అటుపై ఇండోచైనా కమ్యూనిస్టులపరం కాకుండా ఉండేటందుకుగాను, అమెరికన్ సేనలను అక్కడికి పంపాలన్న నిక్సన్ అభిప్రాయంతో మీరు ఏకీభవిస్తారా అని విలేఖరులు అడిగారు.

ఈప్రశ్నే ఊహాగానంమీద ఆధారపడినదనీ, నిక్సన్ జవాబు చెప్పివప్పటికూడా, ఆయన తన జవాబుని ప్రచురణకు నిర్దేశించలేదనీ, తనుకూడా ఇటువంటి ఊహలపై ఆధారపడిన ప్రశ్నకు జవాబివ్వదలచలేదని డల్లెస్ చెప్పారు.

ఈకీలకప్రాంతాన్ని గెలిచినట్లయితే, జనీవా సమావేశంలో, సైనికంగానూ రాజకీయంగానుకూడ విజయం సాధించామన్న స్తోమతతో నిలవచ్చుననే అభిప్రాయంతో కమ్యూనిస్టులు, ఈ యుద్ధంలో తమ సైనికులను బలిపెట్టు కుంటున్నారని డల్లెస్ విమర్శించారు.

పారిస్‌లో జరిగే ఉత్తర అట్లాంటిక్ ఒడంబడికరాజ్యాల సమావేశానికి డల్లెస్ ఇవాళ బయల్దేరి వెళ్లారు.

ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా సోవియట్ కమ్యూనిజంవల్ల సంభవించగల ప్రమాదాలను సమష్టిగా ఎదుర్కొనవలసిన ఆవశ్యకతనుగురించి ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్‌తో తాను ఇవాళ చర్చించానని కూడా డల్లెస్ అన్నారు.

పశ్చిమరాజ్యాల క్షేమం కోసమే కాక తూరుపు ఖండపు శాంతిభద్రతలు కూడా సంరక్షించాలనే సంకల్పంతో మిత్రరాజ్యాలు ఇనుమడించిన బలమత్యింతో కృషిచేస్తారని తనకు విశ్వాసం ఉన్నదనీ ఆ నమ్మకంతోనే ఏప్రిల్ 26 న జరిగే జనీవాసభకు వెళ్ళబోతున్నానని ఆయన అన్నారు.

'మనకు భయపడే రష్యా యుద్ధంప్రారంభించలేదు'

అమెరికారక్షణశాఖాకార్యదర్శి అభిభాషణ

వాషింగ్టన్, ఏప్రిల్ 19: రష్యా అంటే అమెరికాకు వున్న భయంకన్నా, అమెరికా అంటే రష్యాకు వున్నభయం ఎక్కువ అని, రష్యావారి సైన్యనిర్మాణం అంతా ఆత్మరక్షణకోసమేనని అమెరికా రక్షణశాఖ కార్యదర్శి చార్లెస్ విల్సన్ కాంగ్రెస్ తాలూకు ఒకవర్గంముందు మాట్లాడుతూ అన్నారు.

ప్రపంచంలో ఎట్టి దురాక్రమణనైనా అరికట్టడానికి మనం సిద్ధంగా వున్నాం. అందుకుతగిన దక్షత మనకు వుంది. రష్యన్‌లకు మన శాంతత్వం ఏమిటో తెలుసు. అందువల్లనే వారెప్పుడూ దాన్ని ప్రారంభించరు" అని గూడా ఆయన వీరికి తెలియజెప్పారు.

"అమెరికా సైనికబలం పెరగడంవల్ల ఉత్తరఅట్లాంటిక్ రాజ్యాలబలం పెరగడంవల్ల గతసంవత్సరంలో యుద్ధభయం తగ్గిపోయింది. అంటే ఆ భయం పూర్తిగా తీరిపోయిందని మనం సైనికనిర్మాణం నిమిత్తం పెడుతున్న ఖర్చు తగ్గించవచ్చునని నా అభిప్రాయంకాదు" అన్నారు.

ఈ సందర్భంలో ఆయన అమెరికా రక్షణశాఖ తయారుచేయించిన కొన్ని కొత్తరక్షణ ఏర్పాటులను గురించి గూడా మాట్లాడారు. అందులో "సైక్" అనేది ఒకటి. ఇది విమానవిధ్వంసకమైనఆయుధం. నాపద్యంతో నిమిత్తం లేకుండా పనిచేస్తుంది. స్వయంబోధితమైన శక్తినికల్గింది.

పాకిస్తాన్ రాజభాషలు

ఉర్దూతోబాటు బెంగాలీకి పరిగణన

కరాచీ, ఏప్రిల్ 19: ఉర్దూతోపాటు బెంగాలీనికూడా పాకిస్తాన్ రాజభాషగా ఆమోదించడానికి రాజ్యాంగ పరిషత్తు లీగుపక్షం నేడు నిర్ణయించుకుంది.

పాకిస్తాన్‌లో ఇంగ్లీషు ప్రస్తుతం వున్నట్లుగానే ఇంకో 20 ఏండ్లపాటు వుండాలనికూడా ఈ పార్టీ నిర్ణయించింది. సింధీ, అరబ్బీభాషలనుగూడా రాజ్యభాషలుగా గుర్తించడానికి వీలవుతుందేమో విచారించడానికి ఈపార్టీ నేడు ఒక కమిటీని నియమించింది. అయితే పుస్తూ, బలూచీస్థానీలను అట్టి భాషలుగా గుర్తించడానికి ఈ పార్టీ తిరస్కరించినట్లు తెలియవస్తున్నది.

పంజాబ్ కాలువ తగాదాపై త్వరతోనే నిర్ణయం

పార్లమెంటులో నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: భారత పాకిస్తాన్ కాలువ తగాదాను గురించిన సంప్రతింపులు చివరదశలో వున్నాయనీ, త్వరలోనే ఏదో నిర్ణయం జరుగుతుందనీ ప్రధాని జవాహర్‌లాల్ నెహ్రూ ఇవ్వాళ రాజ్యసభలో తెలిపారు. ఈ సంప్రతింపులు ప్రపంచ బాంకు అధ్వర్యాన వాషింగ్టన్లో జరుగుతున్నాయి.

దీనికిముందు నీటిపారుదల, విద్యుచ్ఛక్తిశాఖల ఉపమంత్రి జైసుఖ్‌లాల్ హాతీ ఈ తగాదా పరిష్కారానికి ప్రపంచ బాంకు ఉభయదేశాలకు కొన్ని సూచనలు చేసిందనీ. ఇప్పట్లో వాటిని వెల్లడించటం మంచిదికాదనీ అన్నారు. ఈ విషయమై పత్రికలలో పడినవార్తలు సరియైనవని తాము చెప్పజాలమని నెహ్రూ అన్నారు.

లాహోర్‌లో జరిగిన అనధికార కామన్వెల్తు సంబంధాల సమావేశంగురించి స్నేహపూర్వకమైన ఆంతరంగిక నివేదికలు అందాయనీ. ఇది అనధికారసమావేశం కనక భారత ప్రతినిధి అంటూ ఎవరూ పాల్గొనలేదనీ నెహ్రూ ఇంకో ప్రశ్నకు సమాధానమిచ్చారు.

అయిదురాష్ట్రాలజోన్‌లో స్వేచ్ఛగా బియ్యం రవాణాకు ఏర్పాట్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: పంజాబ్, పెప్సు, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, బిలాస్‌పూర్ అయిదురాష్ట్రాల జోన్ ప్రాంతంలోకి వర్తకులు స్వేచ్ఛగా బియ్యం రవాణా చెయ్యడానికి అనుమతించాలని నిర్ణయించబడింది. ఈ ప్రాంతంలో ఒక చోటిమించి మరొక చోటికి బియ్యం రవాణాపై ఎట్టినిర్బంధాలు లేనప్పటికి ఈ జోన్ నుంచి ఇతర రాష్ట్రాలకు, ప్రాంతాలకు మాత్రం బియ్యం రవాణా అనుమతించబడదు.

ఈ సంగతి గెజెట్‌లోకూడా ప్రకటించబడింది.

జాతీయఋణానికి విరివిగా సామాన్యప్రజానీకం విరాళాలు

బొంబాయి, ఏప్రిల్ 19: భారత ప్రభుత్వం జాతీయప్రణాళికల నిర్వహణం నిమిత్తం ప్రకటించిన అప్పుకు డబ్బునుకట్టడానికి ఈ జనం బాగా ముందుకువస్తున్న సూచనలు నేడు బాగా ద్యోతకంఅయినాయి. బొంబాయిలో రిజర్వుబ్యాంకులో అన్నికౌంటర్లులూ అప్పుఇవ్వడానికి వచ్చిన జనంతో కిటకిటలాడిపోయినాయి.

పెద్దపెద్ద వడ్డీవ్యాపారులు, బ్యాంకులు, ఇన్సూరెన్సు కంపెనీలవారేగాక, సామాన్యప్రజానీకంకూడ ఈ అప్పుఇవ్వడానికి బాగా ముందుకువస్తున్నాయి. ఇవ్వాళ బొంబాయిలో రిజర్వుబ్యాంకునుపట్టిన ఇట్టిజనంలో సామాన్యజనం సంఖ్య మిక్కుటంగా వుంది.

ఇట్లు వచ్చినజనంలో ఒక వ్యక్తిని పత్రికావిలేఖరులు నీవు ఎంతడబ్బును ఈ ఋణానికి ఇస్తున్నావు అని అడిగగా, తాను కష్టపడి సంపాయించిన దాచుకొన్న మొత్తాన్నంతా ఇస్తున్నానని, అది 800 రూపాయలు అని సమాధానం చెప్పాడు. ప్రధానమంత్రి నెహ్రూగారివల్లు తమనుగూడా తనకు తోచిన విధంగా జాతీయయుద్ధ నిర్మాణంలో పాలుగొనాలన్న కుతూహలంతోనే తానీ డబ్బును ఈ అప్పు క్రింద ఇస్తున్నట్లు గూడా ఆ వ్యక్తి తెలియజేస్తాడు.

డిప్యూటీ ఆర్థిక మంత్రి ఇంట దొంగతనం

నగానట్రా అపహరణ: పండ్లుఫలాల ఆరగింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20: డిప్యూటీ ఆర్థికమంత్రి ఎం. సి. షా ఇంట్లో ఆదివారం రాత్రి దొంగలు పడ్డారు. వాళ్లు రూ. 7000/- విలువచేసే నగానట్రా, చిన్నం, చదరు అపహరించటమేకాక, రిఫ్రిజిరేటర్ (చలవపెట్టే)లో వున్న నారింజపండ్లు, పన్నీ, మిఠాయిలు హాయిగా ఆరగించిపోయారు.

పోలీసులు దొంగలు ఇంట్లోకి ఎట్లా ప్రవేశించారో పరిశీలించిన మీదట, ఎవరో తెలియతెగిన దొంగ ఈపని చేశాడని అన్నారు. ఇంట్లో అంతా వరండాలో నిద్రపోతూండగా దొంగ దొడ్డి వైపునుంచి ఒక తలుపుతున్న అద్దపు పలకను బహుసేర్చుగాకోసి, గడియ తీసుకొని లోపలికి ప్రవేశించాడనీ, ఆ పక్కగదిలో మంత్రిగారి అమ్మాయి నిద్రపోతుంటే ఆగదిలోపలికి వెళ్లి పెట్టెడానీ, పోలీసులు వివరించారు. అద్దం పలకను కోస్తే ఒక్క శుక్కకూడ కిందపడలేదట.

బ్రిటిష్ గయానాలో ఆరేండ్ల పిల్లలచేశాసనోల్లంఘన

జార్జిటౌన్, ఏప్రిల్ 19: బ్రిటిషు గయానాలో శాసనోల్లంఘనోద్యమం తీవ్రరూపం దాలుస్తున్న భయాలు కన్పిస్తున్నాయి.

జరిగిన 48 గంటల్లోనే జార్జిటౌన్ వార్తాహరుల ముఖ్యమన్న టెలిఖాను టెలిగ్రాఫు తీగలను ప్రజలు నరికివార చేశారు. ఇటువంటి సంఘటనలే ఈ పలుసలో మరి 17 తోట్ల జరిగాయి.

జార్జిటౌన్‌లో చిన్న పిల్లలుగూడా ప్రభుత్వఆజ్ఞలను ఉల్లంఘిస్తున్నారు. ప్రభుత్వం గోడలకు అంటించిన హెచ్చరిక పత్రాలను పిల్లలు చింపివేస్తూ సుంపాగా, పోలీసులువచ్చి అందులో ఇద్దరు ఆరుఏండ్ల పిల్లకాయలను అరెస్టుచేశారు. మరి ఇంకో ముగ్గురిని కూడా అరెస్టుచేశారు.

గంటల పంచాంగం

జయ సం॥ చైత్ర బ॥ తృతీయ 1954 సం॥ ఏప్రిల్ 21 బుధవారం బు॥ తృతీయ 18-6 అహో 24-7 వర్జ్యం లేదు.

బ॥ చతుర్థి ఏప్రిల్ 22 గురువారం గు॥ చతుర్థి సా 19-58 జ్యే రా 2-26 వర్జ్యం 6-15 ల 8-0 కు.

ఆంధ్రపత్రిక

ఒడలేయని యెరవరించిన నరవర యత్నియము తన మనంబున తగు దా వొరులకు నవిపేయకునికి పరాయణము వరుదరర్మపథములకెల్లన్-(మహాభారతము)

శ్రీ జయ సం॥ చైత్ర బ॥ తృతీయ బుధవారం

'విశాలాంధ్ర ఒడంబడికలు'

విశాలాంధ్ర ఆందోళన ఉద్యమాల్లో ఆంధ్ర రాష్ట్ర నాయకుల ప్రమేయం లేనంత వరకూ హైదరాబాదు రాష్ట్రంలో విశాలాంధ్ర స్థాపనకు ఏవిధమైన ప్రాతికూల్యతా లేదు. రాజప్రముఖ్ పదవి రద్దు కావడానికి, నైజాం నామమాత్రపు పాలకుడుగా కూడా వుండేందుకు అవకాశం లేకుండా చేయడానికి హైదరాబాద్ రాష్ట్రాన్ని మూడు భాషా ప్రాంతాలుగా విభాగించి పంజ్లిష్ట రాష్ట్రాల్లో కలిపివేయడమే మార్గమని హైదరాబాదు ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఆదినుంచీ విశ్వసిస్తూ వచ్చారు. వాస్తవానికి విశాలాంధ్ర వుద్యమం తెలంగాణాలోనే ప్రారంభమైనది. తెలంగాణా ప్రజలకుగల ఆంధ్రాభిమానం మరి ఏప్రాంతంలోని ఆంధ్రులకు లేదనడం యథార్థానికి విరుద్ధంగా దు. ఆంధ్రజాతికి గర్వకారణమైన ప్రాచీన సాహిత్యం, సంస్కృతి, వారసత్వపు తెలంగాణాలోనే మొలకెత్తి, వృద్ధిపొంది అఖిలాంధ్రాన్నీ ఆవరించి, జీవంలో ఆంధ్రుల కొక విశిష్ట స్థానాన్ని సంపాదించినవి. ఈ నాటికీ ఆంధ్రుల ఔన్నత్యానికి సాక్షీభూతంగానే అయినా తెలంగాణాప్రాంతం మాత్రమే నిదర్శనంగా స్మృతిచిహ్నంగా వుంటున్నది. ఈ సత్యాన్ని అనేక సందర్భాల్లో మేము వివరించియున్నాము. అసలు ఆంధ్రప్రాంతము తెలంగాణాయే అనడానికి సందేహింపబనిలేదు.

అయినా ఈనాడు తెలంగాణాలో విశాలాంధ్ర స్థాపనోద్యమానికి సంబంధించి అపశృతులు వినవస్తున్నవి. ముల్కీ ఆందోళనలో ఈ ధ్వనులు దేశమంతటా వినిపించినవి. ఈ అపశృతులు ఒక్క సంవత్సరం క్రితమే ప్రారంభమైనవి తెలంగాణా ప్రజలుమాత్రం ఇందుకు బాధ్యులుగారు. హైదరాబాదు సంస్థానంపై భారత ప్రభుత్వం పోలీసుచర్య జరిపిన అనంతరం సంస్థాన పరిపాలనా యంత్రాన్ని ఆధునికం చేయడానికీ, ఈ సంస్థానాన్ని ఇతర రాష్ట్రాలస్థాయికి తీసుకురావడానికి పంపబడిన ఉద్యోగుల ప్రవర్తనే తెలంగాణాలో ఇట్టి ప్రతికూల వుద్యమం తలెత్తడానికి కారణం. అనేకమంది వుద్యోగులు మహమ్మద్ ఖుజ్నీ ధోరణిలో ప్రవర్తించారని ఇప్పటికీ తెలంగాణా ప్రజలు ఆరోపణలు చేస్తూనే వున్నారు. తమ సంస్థానాన్ని ఈ ఉద్యోగులు కొట్టారనే తెలంగాణా ప్రజల అభియోగం. నీతి, నిజాయితీ లేకుండా వీరు ప్రవర్తించారనే ఆ ప్రాంత ప్రజలు, నాయకులు ఈ నాటికీ ఈ ఉద్యోగులను విమర్శిస్తున్నారు.

'విశాలాంధ్ర' అనేవరికి తెలంగాణా ప్రజలకు అప్పటి అనుభవాలే స్ఫురణకు వస్తున్నవి. ఈ అసంతృప్తిని, ఈ ఆందోళనను, ఆగ్రహాన్ని తొలగించడానికి రాజకీయ వేత్తలు ఏమీ చేయలేదు. ఈనాడు కొందరు ప్రజాసోషలిస్టు పార్టీ నాయకులు ఒక 'శ్రీబాగ్' ఒడంబడికను తయారు చేసినంత మాత్రాన తెలంగాణా ప్రజలలో, ఇతర ప్రాంతాల్లోని ఆంధ్రులపట్ల గౌరవ, విశ్వాసాలు కలుగవు. విశాలాంధ్ర వుద్యమానికి నాయకత్వం వహింపవలసిన తెలంగాణాను త్రోసివేసి ఆంధ్రరాష్ట్ర నాయకులే తమ నాయకత్వాన్ని తెలంగాణా ప్రజలపై అమలు చేస్తున్నారు. విశాలాంధ్ర సాధనకు ఇది మార్గంకాదని, ఉద్యోగాల ఆశను కల్పించి. హైదరాబాద్ రాజధాని నినాదాలను వినిపించి ప్రజలను విశాలాంధ్రకు నుముఖులుగా చేయడం సాధ్యంగాదని ఆంధ్ర రాష్ట్ర నాయకులు ఇప్పటికీ గ్రహింపలేదు.

కాగా కలుగురు ప్రజాసోషలిస్టుపార్టీ నాయకులు ఒకజోట చేరి నిరర్థకమైన ఒడంబడికను తయారుచేశారు. ఈ ఒడంబడిక విశాలాంధ్ర స్థాపనను సుకరం చేయగలదనే విశ్వాసం ఈ నాయక చతుష్టయానికి ఎంతవరకు వున్నదో తెలియదు. విశాలాంధ్ర విషయంలో ఆ పార్టీ ప్రముఖుల మధ్య ఇటీవల ఉత్పన్నమైన తీవ్రవిభేదాలను పరిష్కరించుకోవడానికే వీరు ఒడంబడికను తయారుచేసినట్టు కన్పిస్తున్నది. తెలంగాణాను ప్రత్యేకరాష్ట్రంగా ఏర్పాటుచేయాలనే ప్రతిపాదన హైద్రాబాదు ప్రజాసోషలిస్టుపార్టీ ప్రముఖుల నుండే బయల్దేరినది. ఆంధ్ర ప్రజాసోషలిస్టుపార్టీ ప్రముఖులు కొందరు ఈ ప్రతిపాదనను ఆమోదించడంకూడా జరిగింది. ఈ ప్రతిపాదన అఖిల పక్షామోదాన్ని పొందే అవకాశం లేదు. ఈ ప్రతిపాదనను పట్టుకు కూర్చుంటే ప్రజాసోషలిస్టుపార్టీ ప్రజల్లో పలుకుబడిని కోల్పోయి ఏకాకి కాగల ప్రమాదం గలదని గ్రహించిన ప్రజాసోషలిస్టు నాయకులు, స్వయంకృతమైన వికృత పరిస్థితులనుండి బయట పడడానికి ఒక పెద్ద ఒడంబడికను తయారుచేశారు.

ఈ ఒడంబడికలో ఆంధ్ర రాష్ట్ర నాయకులు తమ ఆధిక్యతను నిరూపించుకున్నారు. తాము అధికులమనే భావంతో వీరు ప్రవర్తించడం వల్లనే తెలంగాణా వారికేమో చేస్తామని హామీ లివ్వడం జరిగింది. ఈ దృక్పథమే అత్యంతప్రమాదకరము; విశాలాంధ్ర స్థాపనకు తీవ్ర ప్రతిబంధకము. హామీల నివ్వగలవారు, ఇచ్చిన హామీలను నెల్లింపగల శక్తిగలవారు తెలంగాణావారు మాత్రమే గాని ఆంధ్రరాష్ట్ర నాయకులు ఎన్నటికీ గాదని గత ఆరుమాసాల చరిత్రా ఋజువు చేసినది.

"మనందరం కలసి మెలిసి వుందాం" రమ్మని ఆహ్వానింపగలవారు తెలంగాణా వారు. "మన రాజధానిని హైద్రాబాదులో ఏర్పాటు చేసుకుందాం" అని చెప్పవలసిన వారు హైద్రాబాదు ఆంధ్రులు. "ఉద్యోగులు మాకుచేసిన హానిని మాపట్ల చూపిన అమానుషవైఖరిని మరచినాము. గతాన్ని విస్మరించి ఆ దుష్పంథు టనలకు బాధ్యులైన వారిని క్షమించాము" అని చెప్పవలసినవారు తెలంగాణా ప్రజలు. వారిఆహ్వానం, ఆదరణలేకుండా, వారి అభిమానాన్ని పొందకుండా విశాలాంధ్రను ఒడంబడికల ద్వారా సాధించగలమని భావించేవారు ఆత్మవంచన చేసుకుంటున్నారని చెప్పవలసి వస్తుంది. మన ప్రవర్తనలు ప్రధానంగాని, ప్రకటనలు గాదు. ఈ నాటి ఆంధ్ర నాయకుల ప్రవర్తన, కార్యాచరణ విధానం రాష్ట్ర ప్రజలకే సమ్మతంగా లేదు. రాష్ట్రప్రజల విశ్వాసాన్నే వీరు పొందలేకుండా వున్నారు:

ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుల ఒడంబడికే ఇతర పక్షాలకు మార్గదర్శకంగాదని, రాష్ట్రంలోని ఇతర పక్షాలేవీ ఇట్టి అధిక్యతను ప్రదర్శింపవనీ, అన్ని పక్షాలూ తెలంగాణా నాయకత్వానే విశాలాంధ్ర స్థాపనకు సమైక్యకృషి చేయగలవనీ ఆశిస్తున్నాము.

బడ్జెట్ కేటాయింపులు

ప్రభుత్వ వివరణ

కర్నూలు, ఏప్రిల్ 20: సంవత్సరాన్ని ప్రాతిపదికగా చేసుకొని డబ్బు లెక్కించబడే పద్ధతి కారణంగా, బడ్జెట్‌లో కేటాయించబడిన మొత్తాలు మురిగిపోవడం, ముఖ్యంగా పనులకు కేటాయించబడిన సొమ్ము మురిగిపోవడం అనేది సాంకేతిక విషయం. ఇలా డబ్బు మురిగిపోవడం అసహజమైన విషయంకాదు. కనుక ఈవిధంగా డబ్బు మురిగిపోవడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడగలదని కాని, ఈ విధంగా మురిగిపోయిన మేరకు కేంద్రప్రభుత్వం రుణరూపంలోగాని లేదా గ్రాంట్ల రూపంలోగాని చేసిన ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోల్పోయిందనికాని అనడం సరికాదు. వీటివల్ల పనుల కార్యక్రమానికి అటంకం ఏర్పడదు" అని నిన్న సాయంకాలం వెలువడిన ప్రభుత్వ ప్రకటన వివరిస్తున్నది.

ఈవిధంగా మురిగిపోయినట్లు పత్రికలు ప్రకటించిన సొమ్ము అతిశయోక్తిగా ఉన్నదని ఆప్రకటనలో ఉన్నది. ఈనెల 18 వ తేదీన ధన వినియోగ కార్యక్రమం గురించి ఆంధ్ర ప్రతిక ప్రకటించిన ఒక వ్యాసానికి సమాధానంగా ప్రభుత్వం నిన్న సాయంకాలం ఈప్రకటన చేసింది. అందులో ఇంకా యిలా ఉన్నది.

"కొనవలసిన వాటిని సకాలంలో కొనలేక పోయినందున 1953-54 వ సంవత్సరం చివరి ఆరునెలలకు గాను డబ్బు ఖర్చుచేసే ప్రధాన శాఖలయిన ఇరిగేషన్, రోడ్లు, వ్యవసాయ, భవనాలు, వైద్యవంటి శాఖలకు కేటాయించబడిన మొత్తాలలో ఎక్కువ భాగం మురిగిపోయినట్లు కొన్ని పత్రికలు ప్రకటించినవి. ఈవిధంగా మూడు నాలుగు కోట్ల రూపాయల వరకూ మురిగిపోయినట్లు అంచనా వేయబడింది. ఇది సరికాదు. వాస్తవానికి ఇరిగేషన్ (సక్రమస్థితిలో ఉంచి మరమ్మతులు చేయించడం) నివైద్యం (రోగుల ఆహారం, ఆస్పత్రులకు పరికరాలు, ఆస్పత్రులు ఔషధ శాలలకు, గాను స్థానిక సంస్థలు, స్కైబేటు సంస్థలకు గ్రాంట్లు) రోడ్లు (సక్రమస్థితిలో ఉంచడం), విద్యాశాఖ, ప్రజారోగ్య శాఖ, పశుచికిత్సాశాఖ హరిజనశాఖ విద్యుచ్ఛక్తి సప్లయి నిర్వహణ ఖర్చుల శాఖలకు సప్లిమెంటరీ గ్రాంట్లుకింద టి మార్చి నెలాఖరున రాష్ట్ర శాసనసభ డబ్బు కేటాయించింది. 1953-54 వ సంవత్సరం చివరి ఆరునెలలూ ఖర్చితంగా ఎంత ఖర్చయిందనే విషయానికి సంబంధించిన వివరాలు ఆంధ్ర అకౌంటెంట్ జనరల్ వద్దనుంచి వచ్చే జూన్ నెలలో మాత్రమే వచ్చే అవకాశం కనిపిస్తున్నది. వివిధ పద్దులకింద ఎంత మొత్తం మురిగిపోయింది? ఎంత మొత్తం అదనంగా ఖర్చయింది అనే విషయాలు అప్పుడు మాత్రమే చెప్పవచ్చు.

తరుగు ప్రాంతాలకు ఆహార ధాన్యాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: దేశంలో వివిధతరుగు ప్రాంతాలకు యూనియన్ ప్రభుత్వంఆహారశాఖ 65,150 టన్నుల ఆహారధాన్యాలను పంపించింది.

ఇందులో బొంబాయికి 17,850 టన్నులు, ఢిల్లీకి 11,950 టన్నులు, పశ్చిమబెంగాలకు 10,200 టన్నులు మద్రాసుకు 7,450 టన్నులు, తిరువాన్కూర్ - కొచ్చికు 6450 టన్నులు సరుకు పంపించబడింది. మిగతా తరుగుప్రాంతాలకు మొత్తం [illegible] టన్నులు పంపించబడ్డాయి.

రాజధానిలో ఎండలు

సెక్రటేరియట్‌లో వైద్యోపచారాల కృషి

కర్నూలు, ఏప్రిల్ 19: రాజధానిలో ఎండలు ఇంకా ఎక్కువవుతున్నవి. కనుక రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల గదులలో వేడి తగ్గించడానికిగాను నీళ్ళు చల్లే కొత్త రకం యంత్రాలను నెలకొల్పే విషయాన్ని పబ్లిక్ వర్క్స్ శాఖవారు ప్రస్తుతం పరిశీలిస్తున్నారు.

ఇదొకరకమైన ఎయిర్ కండిషనింగు యంత్రంలాగా పనిచేస్తుంది. అయితే ఆ యంత్రంకంటే దీనిఖర్చు తక్కువ. ఈ యంత్రంలో ఒక గొట్టంద్వారా ఆ గదుల కిటికీలకు వేయబడిన పట్టాలపై తడికలకు నీళ్ళు సప్లయిచేసి ఎప్పుడూ తడిగా వుంచుతారు. ఇందువల్ల గది వేడి 88 డిగ్రీలకు తగ్గుతుంది. 106-109 డిగ్రీలమధ్య రాజధానిలో ఉష్ణోగ్రత ఉండడంవల్ల దేశంలోకల్లా రాజధాని ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటోంది. అయితే ఇప్పుడు గుంటూరు జిల్లా రెంటచింతలలో 111 డిగ్రీల ఉష్ణోగ్రత ఉన్నది. కర్నూలులోని సెక్రటరియేట్ కార్యాలయ గదుల కిటికీలకూ, ద్వారాలకూ పట్టాపేళ్ళ తడికలు సప్లయిచేయబడినవి. అకౌండర్లుపిచ్చికొరీలతో ఇప్పుడు వాటిమీద నీళ్ళు చల్లుతున్నారు. ఈ కొత్త ఏర్పాటు చేయబడితే అకౌండర్లకు ఆ బాధ తప్పుతుంది. రాజభవనంలో ఇదివరకే ఆ యేర్పాటు చేయబడింది. అది సంతృప్తికరంగా పనిచేస్తున్నది.

రాజధానిలో వడగాడ్పులు విసురుగా వీస్తున్నవి. అర్ధరాత్రి వరకూ తగ్గడంలేదు. ప్రభుత్వోద్యోగులుంటున్న జేరాలమీద ప్రతిరోజూ మధ్యాహ్నం పన్నెండు ఒంటిగంటల మధ్య నీళ్ళుచల్లిస్తున్నారు. (పి.టి.ఐ.)

భూదాన వుద్యమం

నెహ్రూ-భావే సమాలోచనలు

సర్వోదయ పురి, ఏప్రిల్ 19: ప్రధానమంత్రి పండిత జవహర్‌లాల్ నెహ్రూ గతరాత్రి ఆచార్య వినోబా భావేతో ఒక గంటకు పైగా రహస్యంగా సమాలోచనలు జరిపారు.

ఈ సందర్భంలో వీరు భూమి సంస్కరణలను గురించి, ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్మాణ కార్యక్రమాలను గూర్చి చర్చించినట్లు తెలుస్తున్నది.

జయప్రకాశ నారాయణ్ నిర్ణయం

సర్వోదయపురి, ఏప్రిల్ 12: తన జీవితాన్నంతా భూమి దానోద్యమానికి అంకితంచేయడానికి తాను నిర్ణయించుకున్నట్లు ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ నేడు సర్వోదయ సమ్మేళనంలో మాట్లాడుతూ వెల్లడిచేశారు.

ఆ అనంతరం తన ఈ ప్రకటనను వివరిస్తూ ఆయన యిలా అన్నారు. నేను ప్రజాసోషలిస్టుపార్టీలోంచి రాజీనామా ఇచ్చి బయటకు వచ్చేస్తానని కాదు. కాని రాజకీయాలతో వున్న సంబంధాన్ని క్రమంగా తుదముచేసుకోవడం నా అభిమతం. అయితే ఇప్పుడు నేను నిర్వహించవలసిన రాజకీయ కార్యకలాపాలు కొన్ని వున్నాయి. వాటిని నిర్వహించాక నా పని మొదలెట్టాలని నా జీవితాన్నంతా నిర్మాణ కార్యక్రమం నిమిత్తం, అహింసనుగూర్చి ప్రచారంచేయడం నిమిత్తం, మానవ సమాజపు నిర్మాణం నియత్తంఅయిన కృషికి అంకితంచేసేస్తాను. ఈ కృషి అంతకు భూదానోద్యమం ప్రాణం వంటిది.

రెండు పంటల సేద్యం

భారత వ్యవసాయ పరిశోధక సంస్థ కరపత్రం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: ఒకే ఋతువులో రెండుపంటలు పండించడానికి పూనుకోవడంవల్ల ఇండియాలో అధికాహారోత్పత్తికి విశేషమైన అవకాశం కలదు. రెండు ఋతువులలోను పుష్కలమైన నీటివనరు లున్నప్పుడు సస్యానుకూలంగా వర్షాలు కురిసే టప్పుడు సారవంతమైన భూములలో (మధ్యతరగతి వాటిల్లోకూడా) రెండు పంటల విధానం జయప్రదంగా అమలు జరుపవచ్చు.

ఈ రెండుపంటల సేద్యానికి అవలంభించబడే రకరకాలవిధానాలనుగురించి ఇందుకు అవసరమైన పరిస్థితులను గురించి పూర్తివివరాలతో భారత వ్యవసాయ పరిశోధకసంస్థవారు ఇప్పుడు ఒక కరపత్రాన్ని ప్రచురించారు.

ఇండియాలో వరి, జొన్న, గోధుమ ముఖ్యంగా పండే తృణధాన్యాలు. సేద్యపు వనరులనుబట్టి ఇవి ఏవో కొన్ని ప్రత్యేక ప్రాంతాలలోమాత్రమే హెచ్చుగా పండుతాయి. సాధారణంగా ఇవి ఒక ఋతువులోనే పండించబడుతాయి. రెండో ఋతువులో జొన్నలతోకలిపి ఇంకొకపంట ఏదో వేస్తూవుంటారు. ఈ రెండింటిని విడివిడిగానాని, ఏకకాలంలోగాని వీలునుబట్టి, పంటనుబట్టి కోసివేస్తూవుంటారు. సాధారణంగా పరిచేలు, గోధుమ చేలు నాలా భాగం రెండోపంట లేకుండా ఖాళీగానే ఉంచుబడుతూ ఉంటాయి. ఇలాంటి పరిస్థితులపై చేల్లో రెండు పంటల విధానాన్ని జయప్రదంగా అవలంబించడానికి అవకాశాలు చాలా ఎక్కువ.

ఆర్థిక బిల్లుపై ప్రజాసభ చర్చ

మాయపట్టుపై సుంకం తగ్గింపు గురించి ఆర్థిక మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఇవాళ ప్రజాసభలో ఆర్థిక బిల్లుకు సంబంధించిన వివిధాంశాలను వివరిస్తూ మాయపట్టుపై విధించే ఎక్సైజు సుంకంలో కొన్ని తగ్గింపులు, మినహాయింపులు ప్రకటించారు. వీటివల్ల మాయపట్టుపై వచ్చే ఆదాయం 1.6 కోట్ల రూపాయల నుంచి 75 లక్షలకు తగ్గిపోతుందని ఆయన వెల్లడించారు.

9 మగ్గాలలో పనిచేసే ఫ్యాక్టరీలకు పన్నుచేసే మినహాయింపును ఇటుపై 24 మగ్గాలవరకుగల ఫ్యాక్టరీలకు కూడా వర్తింపచేయగలమని ఆయన ప్రకటించారు.

మాయపట్టుపై చదరపు గజానికి ఒక అణా చొప్పున విధించబడుతున్న సుంకం ఇటుపై అర్ధణాకు తగ్గించబడుతుంది.

మాయపట్టు ఉత్పత్తి చేసే వారు తమ ఉత్పత్తి ప్రాతిపదికగా ఒక నిర్ణీతమైన రేటు ప్రకారం సుంకం చెల్లించడానికి బద్ధులుగా, వారికి ఇష్టమైతే ఇటుపై నుంచి ఒక్కొక్క మగ్గానికి నెలకో 22½ రూ॥ చొప్పున చెల్లించవచ్చునని, దీనివల్ల వాళ్లికి ఎక్సైజు కంట్రోలు బాధ తప్పుతుందనీ దేశముఖ్ అన్నారు.

సుంకం విధింపుకు సంబంధించిన వరకూ పట్టుపోగు మాయపట్టుగా పరిగణించ బడదని కూడా ఆయన ప్రకటించారు. ఈ తగ్గింపులు మినహాయింపులు మాయపట్టు తయారుచేసే చిన్న ఫ్యాక్టరీలకు ఎంతో సహాయకర మవగలమని ఆయన అన్నారు.

ఎక్సైజు సుంకం విధింపు విషయంలో "సబ్బు" కు నిర్వచనం స్పష్టీకరించే నిమిత్తం ఒక సవరణ ప్రతిపాదన చేయదలచానని, ఇపుడు ప్రకటించిన మినహాయింపులను గూడా సవరణలుగా ప్రతిపాదిస్తానని శ్రీ దేశముఖ్ అన్నారు.

కొళ్ళపై పన్ను విషయం ప్రస్తావిస్తూ, విద్యుచ్ఛక్తితో పని చేయని ఫ్యాక్టరీలకు, తాను ఇచ్చే మినహాయింపులవల్ల, ఇప్పుడున్న 76 యూనిట్లకి 12 యూనిట్లకు మేలు జరుగుతుందని చెప్పారు.

రాబడిపన్ను విషయంలో, 1954 మార్చి 31 వ తేదీ వరకూ అమలులో ఉన్న తగ్గింపులూ మినహాయింపులూ, మరొక రుపాయేళ్ళు పొడిగించాలని ఈ బిల్లు కోరగలదని ఆయన చెప్పారు.

పక్కలపై దిగుమతి సుంకం హెచ్చించడంవల్ల మధ్యవర్తుల లాభాలు తగ్గుతాయన్న ఊహ కొంతవరకు నిజమేఅయినదనీ, మణుగుకు 88 రూ॥ల సుంకంవేసినా, మార్కెటులో ధరలు 15 రూ॥ లకన్నా ఎక్కువగా పెరగలేదనీ తెలుస్తున్నదనీ ఆయన వివరించారు.

ఆర్థికబిల్లులపై సాధారణంగా జరిగే చర్చలలో ప్రస్తావనివిషయం వుండదు. ఇవాళ చర్చలోకూడా పరిశ్రమల ఆధునికీకరణనుంచి పల్లెటూళ్ళలో ఋణాలవరకూ, భారత విదేశాంగ విధానంనుంచి ఆలిండియా రేడియో ఉద్యోగుల తగ్గింపువరకూ అనేక విషయాల ప్రస్తావ వచ్చింది.

కమ్యూనిస్టు నాయకుడు ప్రొఫెసర్ హీరేన్‌ముఖర్జీ ప్రసంగిస్తూ నెహ్రూ విదేశాంగవిధానం ఆసియాస్వాతంత్ర్య పరిరక్షణపట్ల నయితేనేమి, మారణాయుధాల నివారణ విధానాలలోనయితేనేమి మనదేశ ఔన్నత్యానికి తగినట్లుగా వున్నదని ప్రశంసించారు. అయితే ఆర్థికవిధానం తగినట్లుగాలేదని విమర్శిస్తూ, విదేశాంగ విధానానికి తగినట్లుగా యిది రూపొందించుకోడం చాలాఅవసరమని అన్నారు.

క్వాశ్మీర్‌లో సమితి పరిశీలకులమని తిష్ఠవేసుకు కూర్చున్న అమెరికాకాల విషయంలో ప్రధాని నెహ్రూ యీ ఉదాసీనవైఖరిని ఇంకొంతకాలం అవలంబిస్తారో అర్థంకాలేదన్నారు.

కమ్యూనిస్టు దేశాలతో సరుకు మార్పిడి పద్ధతిపై దీర్ఘకాల ఒడంబడికలు చేసుకోటం అవసరమని కూడా ప్రొఫెసర్ ముఖర్జీ అన్నారు.

ఎఫ్. బి. దాభీ (కాం-బొం) కుటీర పరిశ్రమలకు ప్రభుత్వంచేస్తున్న సహాయం ఏవిధంగానూ చాలదన్నారు. నావిక, వైమానిక సైనికదళాలలో మద్యపానం నిషేధించాలనికూడా అన్నారు.

జి. ఎల్. బన్సాల్ (కాం-పం) ఆర్థిక బిల్లును సమర్థిస్తూ, మాయపట్టుపై విధించే ఎక్సైజు సుంకాన్ని దిగుమతి సుంకంగా మార్చివేయాలన్నారు.

శివనంజప్ప (కాం-మై) కేంద్ర సెక్రటేరియట్‌లో అనవసరపుసిబ్బంది బోలెడున్నదనీ, 33% వరకూ అనవసరమేననీ అన్నారు.

యీ బిల్లుపై యింకా కె. నిన్హా (బిహార్), సందలాల్ జోషి (మధ్య భారత్), టి. అన్నుపిళ్లై (మద్రాసు) మొదలైన సభ్యులు ప్రసంగించారు.

సభ మంగళవారానికి వాయిదా వేశారు. మంగళవారంనుంచి ప్రజాసభ ఉదయం 8-15 గంటలకే సమావేశమవుతుంది.

పార్లమెంట్ సభ్యుల జీత భత్యాలు

రాబడి పన్నునుండి మినహాయించడంపై కమిటిలో అభిప్రాయ భేదాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: పార్లమెంటు సభ్యులజీతాలు, అలవెన్సులు ఎట్లా వుండాలో నిర్ణయించడానికిగాను నియమించబడిన జాయింటు కమిటీవారు నేడు తమ రిపోర్టులో రెండోభాగాన్ని పార్లమెంటుముందు వుంచారు.

ఇందులో వీరు పార్లమెంటు సభ్యుడికి నెలకు 800 రూపాయల జీతం, పార్లమెంటు జరుగుతున్న రోజుల్లో రోజుకు అదనంగా 20 రూపాయల అలవెన్సు ఇవ్వాలని లేదా ఇప్పటిలాగానే జీతంతోటం లేకుండా ఇప్పటిలాగానే 40 రూపాయలు రోజువారీ అలవెన్సు ఇవ్వాలని సిఫార్సు చేశారు.

ఈ ఇచ్చే జీతంమీద రాబడిపన్ను విధించవచ్చునీ, కాని రోజువారీ అలవెన్సుకు ఆ పన్ను ను పట్టించరాదని గూడా వీరు ఇందులో సూచించారు.

సభ్యులకు ప్రయాణానికి అయిన అలవెన్సును డబ్బురూపేణా ఇప్పించాలని, రైళ్లలోమీద అయితే 2 సెకండుక్లాసు టిక్కెట్లు ఒక మూడో తరగతి టిక్కెట్టు ఇప్పించాలని విమానంమీద వచ్చినట్లయితే ఒక్క విమానం టిక్కెట్టుయిస్తే చాలని వీరు ఇందులో సూచించారు. మధ్యే మధ్యే సభ్యులు ప్రయాణాలు చేయవలసివస్తే రెండు సెకండ్‌క్లాసు టిక్కెట్ల డబ్బునుగాని, లేక ఒక విమానం టిక్కెట్టు డబ్బునుగాని ఇప్పించాలని లేదా జీతం అలవెన్సు పుచ్చుకుంటున్న సభ్యులకు 30 రూపాయల రోజుభత్యం, రోజువారీ అలవెన్సు పుచ్చుకోడానికి నిశ్చయించుకున్నవారికి 40 రూపాయలు రోజుభత్యం ఇప్పించాలని సూచించారు.

శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య ఈ సంఖ్యాకుల నివేదికకు ప్రతిపత్తిని వ్రాస్తూ జీతాన్నిగాక రోజువారీ భత్యాన్ని పుచ్చుకోదలచుకున్న సభ్యులకు 88 రూపాయల భత్యం చాలని, పూర్తిగాగాని, అంశంగాగాని పుచ్చుకోనే అన్ని అలవెన్సుల మీద రాబడిపన్నును విధించవలసి వుంటుందని, ఇందులో మినహాయింపులు అనవసరమని అందులో వ్రాశారు.

అయితే రెండు సంవత్సరాల పార్లమెంటు అనుభవాన్ని బట్టి, రోజువారీ భత్యంలో తగ్గింపునకు దిగడంసాధ్యం కాదని తేలింది. కాబట్టి అందులో ఎట్టి మార్పు అనవసరమన్న భావానికి తాము వచ్చినట్లు కమిటీవారు శ్రీ సుందరయ్య వి ప్రతిపత్తినిగూర్చి వ్రాస్తూ ఈ నివేదికలోవివరించేశారు. సుందరయ్యఇందుకు పూరుకున్నా, రాబడిపన్ను విషయంలో మినహాయింపులకు తాము అంగీకరించజాలమని, పెద్ద జీతాలను రాబడిపన్ను నుంచి మినహాయించే ఈ ఎత్తులను తమపార్టీ గౌరవించలేదని తమవి ప్రతిపత్తిలో వ్రాశారు.

ఫ్రెంచి ఇండియాకు రాకపోకల స్తంభన

భారతప్రభుత్వ ప్రయాణానుమతి పత్రాలపద్ధతి అమలు

పుదుచ్చేరి, ఏప్రిల్ 19: భారత ప్రభుత్వం ఇవ్వాళనుంచీ, ఫ్రెంచి ఇండియా, భారత ప్రాంతాలమధ్య రాకపోకలకు అనుమతి పత్రాలుఇచ్చే పద్ధతిని అమలుజరపటంతో, ఇవ్వాళ ఈ రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. భారత ప్రాంతంనుంచి పుదుచ్చేరికీ, ఇక్కణ్ణించి భారతప్రాంతానికీ వచ్చే, వెళ్ళే రైళ్ళు, బస్సులు, అన్నీ ఖాళీ. భారతదేశపు సరిహద్దువద్ద ఈ ప్రయాణ నిబంధనలను నిక్కచ్చిగా అమలు జరుపుతున్నారట. మిట్టమధ్యాహ్నం వేళకు సరిహద్దుకు అటూ ఇటూ రైళ్ళలో, బస్సులలో, సైకిళ్ళపైనా, కాలినడకనా ప్రయాణాలు చేస్తున్న వారు వేయి పైచిలుకుమందిని ఆపి, వెనక్కి పంపివేయబడినట్లు తెలిసింది.

ఇవ్వాళ ఇక్కడి భారత ప్రతినిధి కార్యాలయంలో 50మంది భారతీయులకు ప్రయాణానుమతి పత్రాలుఇచ్చారు. ఉదయంనుంచి సాయంత్రం బాగా పొద్దుపోయే వరకూ ఆ కార్యాలయం ముందు ప్రయాణానుమతి పత్రాల కోసం జనం బారులు దీరి నిలబడి వున్నారు.

ఫ్రెంచి ఇండియా ప్రభుత్వం తన పౌరులకు రేపటినుంచీ ఆనవాలు పత్రాలు జారీచేస్తుందని తెలిసింది.

ఇదిట్లా వుండగా, మన్నడిపేట కమ్యూనిస్టుకు చెందిన మరి 18 గ్రామాలు ఇవ్వాళ భారతి యూనియన్‌తో చేరిపోతున్నట్లు ప్రకటించాయి. వీటితో ఇట్లా ప్రకటించిన గ్రామాలసంఖ్య 32 అయింది. ఈ అన్ని గ్రామాలలోనూ పరిపాలనా నిర్వహణకు పంచాయతీలు నెలకొల్పుకొన్నారు. కచేరీలపై భారతపతాకలు ఎగురవేస్తున్నారు.

పుదుచ్చేరిలో విద్యార్థులు ఉద్యమంలోదిగి, ఫ్రెంచి పోలీసుల, గూండాల దౌర్జన్యాలను ఎదుర్కొంటున్నందుకు వారిని ప్రశంసిస్తూ సోషలిస్టుపార్టీ నాయకులు గుబేర్ ప్రభృతులు ఇవ్వాళ ఒక ప్రకటనతేశారు.

సంపాదకునకు లేఖలు

ఇనాందారుల ఇబ్బందులు

ఆర్యా, జమీందారీ రద్దుశాసనములోని లోపములవలన ఈమధ్య కోర్టు తీర్పులవలన ఏర్పడిన పరిస్థితులను పురస్కరించుకొని ఇనాందారులు, ఇనాం రైతులకు కలుగజేస్తున్న ఇబ్బందుల మూలమున రైతులుపడుచున్న అనేక బాధలనుండి రక్షించుటకుగాను జమీందారీ రద్దుశాసనము తిరువిధమున సవరించుటకు తగువర్య తీసుకోగలవని రెవిన్యూమంత్రి శ్రీ కడప కోటిరెడ్డిగారు మార్చి నెలలో జరిగిన శాసనసభా సమావేశంలో ప్రకటించియున్న సంగతి విదితమే.

కాంగ్రెసు లెజిస్లేచరు పార్టీవారు ఒక సబ్‌కమిటీ నియమించి, యినాం రైతుల ఇక్కట్లను సంటనే తొలగించుటకు తగువర్యలను తీసుకోవలసినదని ప్రభుత్వమునకు కొన్ని సూచనలు చేయుచు తీర్మానించియున్నది.

ఈ ప్రకటనతరువాతి, ఇనాందారులు కోర్టులకు ఎక్కించకుండా ఒకఆర్డినెన్సు ప్రకటింతురేమో యని ఇనాం రైతులు ఎదురుచూస్తూ వున్నారు. తిరిగి స్వల్పవ్యవధిలోనే అనగా మే నెలలోనే శాసనసభ సమావేశము జరుపుటకు నిశ్చయించి యున్నందున ప్రభుత్వము యిట్టి ఆర్డినెన్సుద్వారా యినాందారుల చర్యలను అరికట్టజాలక పోయినందున, ఇనాందారులు శరవేగంతో కోర్టులకెక్కి ఇనాంరైతులను యింకా అనేక ఇబ్బందులపాలు చేస్తూ, భూములనుండి రైతులను తొలగించుటకు తీవ్రప్రయత్నములు చేస్తున్నారు.

ఇట్టిపరిస్థితులను అవకాశంగా తీసుకొని కొన్నిరాజకీయ పార్టీలవారు, ప్ర

మదరాసు ధరలు

మదరాసు, ఏప్రిల్ 20:

బంగారు-వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1-కి ఎడ్వర్టుబొమ్మ సేల్సుటాక్సుతో పవరా	రు. 61-12-0
పెట్లాబంగారం తులం	రు. 93-0-0
నూన బంగారు	రు. 91-12-0
సీమవెండి తులం100కిరెడి	రు. 170-0-0
చిల్లర ధర	రు. 1-12-0

వేరుశనగ

(581 పౌ॥ 1-కి ఎక్సుకోస్తా గిడ్డంగులు మొదలు-సేల్సుటాక్సుతో పవా)

	రు. 158-162
వేరుశనగనూనె ఎక్సు పెల్లర్ బిలో 8% (500పౌ.) రెడి చిల్లరధర	రు. 318-0-0
పెంకాయనూనె (87½ పౌనులు)	
అంబుమూర్కు	రు. 81-0-9
యం. ఎస్. బ్రాండ్ డబ్బా	81-0-9
రాలా బ్రాండ్	రు. 80-4-9

ఆముదము

500 పౌనులు గల బారువ ఒకటికి 9 తిరుపత్తూరు	రు. 210-0-0
వేలూరు జాపిటర్ బ్రాండ్ 87½ పౌ.	18-0-9

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఏప్రిల్ 20: ఇవాళ బొంబాయి మార్కెట్ ధరలు ఈ విధంగా వున్నవి.

కాండి (100 తు.)	168-6-0
బంగారం (1 తు.)	92-0-0
సూపరిన్	61-4-0

కలకత్తామార్కెట్ ధరలు: 166-7-0 92-0-0; 60-6-0.

హైద్రాబాద్ మార్కెట్ ధరలు

(సప్లయిదారు గుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశం.)

హైద్రాబాద్, ఏప్రిల్ 20:

బంగారం రు. 1-కి	91-4-0
కాండి 100 తు.	168-13-0
పసుపుపల్లా	95-123
పెసలు	28-33-0-0
కందులు	24-4-0-28-12-0
మినుములు	35-41-0-0
అలసలు	26-0-0-26-8-0
ఈలలు	28-0-0-28-4-0
కంకిపప్పు పెద్దది	38-40
కంకిపప్పు చిన్నది	32-0-0-33
తెల్లరపప్పు	44-0-0-46
వేరుశనగపప్పు	76-0-0
మిరప పప్పు	57-59
ఆముదాలు	42-0-0-42-13-0
చింతపండు	95-118-0-0
బెల్లం	190-280-0-0
[illegible]	35-36-0-0
ధనియాలు	7-8-0-8-8-0
అవిసెలు	8-0-0-10-12-0
[illegible]	10-0-0-13-0-0
[illegible]	80-105

కావలెను

ఆంధ్ర స్టేట్ హౌండ్లూమ్ వీవర్సు కో-ఆపరేటివ్ సొసైటి, లిమిటెడ్, విజయవాడకు కార్యదర్శిగా నియమించుటకు-

ఆంధ్ర స్టేట్ హౌండ్లూం వీవర్సు కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్ విజయవాడకు కార్యదర్శిగా నియమించుటకై దిగువ వివరించిన అర్హతలు గల ఆంధ్రులు మరియు తదితర అభ్యర్థుల నుండి 30-4-1954 లోగా దరఖాస్తులు కోరబడుతున్నవి.

జీతము స్కేలు రు. 200-20 (సం॥సకు) 400/-. అనుభవము, ఎక్కువ విద్యాయోగ్యతలు గల వారు ఎక్కువ జీతముతో ప్రారంభింపబడెదరు.

యోగ్యతలు:

(1) ఎం. కాం., లేక బి. కాం., ఆంధ్ర, మద్రాసు లేక గుర్తింపబడిన మరే యూనివర్సిటీ డిగ్రీ గాని,

(2) ఏ యూనివర్సిటీయొక్క పరీక్ష అర్హతసైదేవక్ డిగ్రీ గాని, బి.ఏ., లేక బి. ఎస్సి. (ప్రథమ లేక రెండవ తరగతి) డిగ్రీ.

అనుభవము:

అభ్యర్థికి చేసేత వస్త్ర వ్యాపారములో అతిమపక్షం 5 సం॥లు అనుభవము వుండవలెను. అవసరమైనచో, అభ్యర్థి తన స్వంత ఖర్చులమీద, ఇన్‌టర్వ్యూకు రావలసియుండును. సెలక్టుకాబడిన అభ్యర్థి రు.5,000/-లు సెక్యూరిటీ రొఖంగా యివ్వవలెను. దరఖాస్తు కవరుపై "కార్యదర్శి ఉద్యోగమునకు దరఖాస్తు" అని వ్రాసి, ప్రెసిడెంటు, ఆంధ్ర స్టేటు హౌండ్లూం వీవర్సు కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్, విజయవాడ-2 అను అడ్రసుకు పంపవలెను.

కావలెను

క్రమముగా పనిచేయుచున్న ఒక ఏర్ కండిషనింగ్ అసిస్టెంటు డెవలప్‌మెంటు ఆఫీసరుగా పని చేయుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. సెలకు రు. 125/-లు జీతం, సైకిల్ అలవెన్సు రు. 45/- యివ్వబడును. రు. 301/- పెట్టుబడి పెట్టకలవారి రు. 5/- పోస్టలు ఆర్డరుతో దరఖాస్తు చేయుండి. బాక్సు నెం. 4/758 C/o ఆంధ్రపత్రిక, మద్రాసు-1.

అమ్మకము

ఒక సిగరెటు మిషను, ఒక వైట్ స్ప్రేయింగు, ఒక కూలర్, ఒక హీటర్ అంతా కలసి గాని విడివిడిగా గాని అమ్మకమునకు ఆఫర్లు కోరబడుచున్నవి. వివరములకు బాక్సు నెం. 4/755, C/o ఆంధ్ర పత్రిక, మద్రాసు-1.

ప్రజలలో ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడానికే తిరుపతి విశ్వవిద్యాలయం

తణుకు బహిరంగసభలో శ్రీ నాగిరెడ్డిగారి ఉద్ఘాటన

తణుకు, ఏప్రిల్ 19: "రాజధాని హైకోర్టుల నివయంలో చేసిందిచలక, విద్యార్థులలో గూడా కోస్తా రాయలసీమ అనే ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడానికే తిరుపతి విశ్వవిద్యాలయ పథకం. దీన్ని ప్రజలు ప్రతిఘటించాలి" అని రాష్ట్రశాసనసభ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు మొన్న రాత్రి యిక్కడ జరిగిన బహిరంగసభలో హెచ్చరించారు. శ్రీ నాగిరెడ్డిగారు, జిల్లాకమ్యూనిస్టులను శ్రేయుతులు ఉద్దరాజు రామరాజు, సంకు అప్పారావుగార్లతో కలసి విప్పర్రుగ్రామంనుండి యిక్కడికి వచ్చారు. పార్టీకి 5 లక్షలరూ. ల నిధి సేకరణకు వీరు పర్యటిస్తున్నారు.

జిల్లాపార్టీ కార్యదర్శి శ్రీ సంకు అప్పారావుగారి అధ్యక్షతన సంతబజారులో బహిరంగసభ జరిగింది. శ్రీ నాగిరెడ్డిగారు ఉపన్యాసం ప్రారంభిస్తూ, స్వాతంత్ర్యమవచ్చి 7 ఏండ్లఅయినా ప్రభుత్వం యేమీ అభివృద్ధి సాధించలేకపోయిందని విమర్శించారు. దేశంలో గల విశేష పెట్టుబడులను స్వాధీనం చేసుకొని పరిశ్రమలను జాతీయం చేయాలని సంస్థానాధీశులకు భరణాలు యివ్వరాదని సూచించారు. కోటీశ్వరులను వదలి జనసామాన్యం ఉపయోగించే చెప్పులపైనా పన్నులు విధించడం నాగిరెడ్డిగారు విమర్శించారు.

ఆంధ్రప్రభుత్వం, రాయలసీమ నాయకుల ధోరణి విమర్శిస్తూ యిలా అన్నారు.

"శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడుగా ఉండి కూడా రాయలసీమ, కోస్తా విభేదాలు రెచ్చగొట్టారు. ఇప్పుడు ఉపముఖ్యమంత్రిగా ఉంటూ కూడా ఆ పని మానలేరు. హైకోర్టు విశాఖపట్టణానికి యిస్తామని ఆశపెట్టి రాజధానిలాగే, హైకోర్టును గూడా ఒకమూలకు నెట్టాలని ప్రయత్నించారు. ఇదిచాలదన్నట్లుగా, రాయలసీమ విద్యార్థులను, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి వేరుచేయుటకు తిరుపతి విశ్వవిద్యాలయ స్థాపనకు పూనుకొన్నారు. పనిబిడ్డలను, విద్యార్థులను ప్రాంతీయ విభేదాలతో చీలదీయడం న్యాయమేనా. ప్రతివిషయంలోనూ ప్రజాభిప్రాయమును త్రోసిరాజనడం వల్ల ప్రస్తుతం ప్రజలు వీరికితప్పకుండా పాఠం నేర్పుతారు."

నూతన విద్యావిధానాన్ని విమర్శిస్తు యిలా అన్నారు:

"రాజాజీ ప్రవేశపెట్టిన విద్యావిధానాన్ని విశ్వనాథం గారు ఆనాడు తీవ్రంగా ప్రతిఘటించి, ఇప్పుడు అధికారంలోవుండి కొనసాగించడం మంచిదేనా? యీ నూతన ప్రాథమిక విద్యావిధానం ప్రకారం ఒకపూట చదువు, మరొకపూట తండ్రి వృత్తిలో తోడ్పడటం అని ప్రభుత్వం వివరించింది. అంటే మంగలికుమారుడు క్షురకర్మచేయడం, మంత్రి కుమారుడు మంత్రిత్వంచేయడం నేర్చుకోవాలన్న మాట. ఇందువల్ల బానిస బానిసగానూ, యజమాని యజమానిగానూ ఉండిపోవడం తప్ప మరేమీకాదు."

ఇక నీరావిషయం. తామేనియమించిన కమిటీ రిపోర్టును ప్రభుత్వం తోసివేసింది. ఇదిమరీవిచిత్రమైన సంగతి. తాత్కాలికంగా 'నీరా' ను ఆమోదించింది. దాన్ని కూడా ప్రభుత్వం అమలు జరుపదట. శైశవంలోఉన్న రాష్ట్రానికి కొత్త పన్నులు అవసరం లేకుండా, మద్యనిషేధాన్ని రద్దుచేయకూడదా. మనప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని ఎప్పుడు మన్నించిందనుక. మద్యనిషేధాన్ని అట్టే పెట్టి, పన్నులు పెంచుతోంది. ఇన్నీ చేసినా లోటుబడ్జెటే.

ఇక హరిజనుల ఇళ్లస్థలాలకు 3 లక్షలు కేటాయిస్తే, సహకార గృహనిర్మాణ పథకానికి 30 లక్షలు కేటాయించింది. ఈ పథకంక్రింద క్రిమంతులకు మంత్రులకు సినిమా తారలకు గ్రాంట్లు యివ్వడం జరుగుతున్నది. అయితే అలా గ్రాంట్లు పుచ్చుకొనే వారిపై నా శేమీ ద్వేషంలేదు. అలా గ్రాంట్లు యిచ్చే ప్రభుత్వ విధానంపైనే. ప్రజాభిప్రాయాన్ని ప్రతి విషయంలోనూ తృణీకరించి చేదలపై పన్నులువేసే ప్రభుత్వం ఎంతోకాలం గద్దెమీద ఉండదు. వీటన్నింటిని కమ్యూనిస్టుపార్టీ ప్రతిఘటిస్తుంది. దీనికి మీ చేతివైపంతో సహాయం చేయండి" అని నాగిరెడ్డిగారు అభ్యర్థించారు.

ఈ పట్టణంలో పార్టీనిధి వసూలు బాపతు 1868/-లు వి. వి. శర్మగారు నాగిరెడ్డిగారికి సమర్పించారు.

బాలికలు కష్టజీవి బుర్రకథ చెప్పారు. (స్వ. వి.)

ఆంధ్రప్రభుత్వ ఆహార ధాన్యాల కంట్రోలు ఉత్తర్వు

హైకోర్టులో రిట్ దాఖలు

మదరాసు, ఏప్రిలు 20: ఆంధ్ర ఆహారధాన్యాల(లైసెన్సింగు, సేకరణ) ఉత్తరవు 1954 క్రమమైనది కాదని ఆక్షేపిస్తూ గుంటూరునందలి బియ్యం మర యజమాని శ్రీ కె. లక్ష్మీనారాయణ తరఫున మదరాసు హైకోర్టులో యీవాళ దాఖలైన సర్టియోరారి రిట్ దరఖాస్తును న్యా॥ డబ్ల్యు. ఎస్. కృష్ణస్వామినాయుడుగారు అడ్మిట్ చేసుకొన్నారు. ఆంధ్రప్రభుత్వ ఆహార శాఖ కార్యదర్శి గుంటూరు తాలూకా సప్లయి ఆఫీసరు యీ దరఖాస్తులో ప్రతివాదులుగా పేర్కొనబడియున్నారు.

బహిరంగ బజారులో ఎక్కువ ధరకు తనుకొన్న ధాన్యమును ప్రభుత్వం నిర్ణయించియున్న తక్కువ ధరకు ప్రభుత్వంవారికి ఇవ్వాలని యీ ఉత్తరవుద్వారా ప్రభుత్వం నిర్బంధం చేయడం వ్యక్తిగత హక్కులకు భంగకరమని పిటిషనరు తరఫున వాదింపబడింది. మొదటిప్రతివాది ఉత్తరవులు తదనుగుణ్యంగా రెండవప్రతివాది తీసుకున్నచర్యలు రాజ్యాంగ చట్టంలో నిర్వచింపబడియున్న పౌరహక్కులకు విరుద్ధమనియు అందువల్ల రాజ్యాంగచట్టమునకు వ్యతిరేకముగా నున్నదనియు వాదన లో తెలుపబడింది. రాష్ట్రం మొత్తంపైన ధరలకంట్రోలు ఉత్తరవులేదని ఆంధ్రప్రభుత్వం సేకరణకు నిర్ణయించియున్న ధరకంటే మార్కెటుధర ఎక్కువగా నున్నదని కూడా తెలుపబడ్డది.

న్యాయమూర్తిగారు ప్రతివాదులకు రెండువారాల వ్యవధితో నోటీసు జారీ చేయ ఉత్తరవుచేసి తాత్కాలిక ఇంజక్షను మంజూరుచేశారు.

శ్రీ సేతి సుబ్రహ్మణ్యం, శ్రీ కె. వెంకటకృష్ణశర్మగార్లు పిటిషనరు తరఫున వాదించారు.

విజయవాడ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం

హైకోర్టులో పిటీషన్లు

మదరాసు, ఏప్రిల్ 20: విజయవాడ మునిసిపల్ కవున్సిలువారు ఏప్రిల్ 15 వ తేదీని సమావేశంలో అధ్యక్షుని యడల విశ్వాస రాహిత్యమును ప్రకటిస్తూ ఆమోదించిన తీర్మానము ప్రకారం ఆంధ్రప్రభుత్వం స్థానిక పరిపాలనాశాఖ కార్యదర్శి తన్ను విజయవాడ మునిసిపల్ అధ్యక్షుపదవినుండి తొలగిస్తూ ఉత్తరవు ప్రకటించకుండా నిషేధించే రిట్‌ను జారీచేయాలని కోరుతూ డా॥ టి. వి. యస్. చలపతిరావు తరఫున మదరాసు హైకోర్టులో యీదినం దాఖలు చేయబడిన దరఖాస్తును న్యా॥ డబ్ల్యూ. యస్. కృష్ణస్వామినాయుడుగారు అడ్మిట్ చేసుకున్నారు.

ఇదే పిటిషనరు విజయవాడ రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు పై కోర్టు ధిక్కారనేర మారోపిస్తూ తెచ్చిన దరఖాస్తును కూడా న్యాయమూర్తిగారు దాఖలు చేసుకొన్నారు. ఏప్రిల్ 15 వ తేదీని విశ్వాస రాహిత్య తీర్మానము చర్చించే నిమిత్తం మునిసిపల్ కవున్సిలు సభను సమావేశపరచరాదని కోర్టు ఇంజక్షను ఉత్తరవు ఆయనకు స్వయంగా జారీచేసినప్పటికీ ఆ ఉత్తరవును పై ఉద్యోగి బుద్ధిపూర్వకముగా తృణీకరించి నిర్లక్ష్యము చేసినందుకు అతను కోర్టు ధిక్కారనేరం చేసినవాడని దరఖాస్తులో ఆరోపింపబడినది.

న్యాయమూర్తిగారు ప్రతివాదులకు నోటీసులను ఒకవారం వ్యవధితో జారీ చేయ ఉత్తరవుచేసి తాత్కాలిక ఇంజక్షను మంజూరుచేసినారు.

శ్రీ పప్పు సోమసుందరం శ్రీ పి. సూర్యనారాయణగారు పిటిషనరు తరఫున హాజరై వాదించారు.

హైద్రాబాదు భూమి కమీషన్ సభ్యత్వం

శ్రీ పూల్‌చంద్ గాంధి రాజీనామా

హైద్రాబాద్, ఏప్రిల్ 19: హైదరాబాద్ రాష్ట్ర భూమి కమీషన్ సభ్యుడు పూల్‌చంద్ గాంధీగారు తమ సభ్యత్వానికి రాజీనామా నివ్వనిశ్చయించుకున్నారు. పూల్‌చంద్ గారు రాజీనామా పత్రమొకటి కల ప్రధాన కార్యదర్శికి పంపినట్లు తెలియరు. ఆ పత్రికా కథనం వల్ల ఈరాత్రి రాజీనామా నివ్వటానికి నిశ్చయం జరిగిందనిపిట్టుకుపన్ని హితవర్గాలద్వారా తెలుస్తోంది. కమీషన్ రెండు జట్లుగా విడిపోవటానికి తపంతటతానే నిర్ణయించుకుంటూ పూల్‌చంద్ గాంధీ, రాజారామ్ ఎమ్. పి. గౌతంగార్లు మధ్యలోనే ఇటీవలనే పర్యటించితిరిగివచ్చారు. భూమి కమీషన్ అధ్యక్షుడు ఎమ్. నర్సింగరావుగారికి రాజీనామాను రేపు అందజేస్తారు.

పశ్చిమ జర్మనీ విద్యార్థి వేతనాలు

విద్యాశాఖవారి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: ఇండియా-జర్మనీ పారిశ్రామిక సహకార ప్రణాళిక ప్రకారం ఇనుము, ఉక్కు, విద్యుత్ పరికరాలు, యంత్రాలు, యంత్రపరికరాలు, రసాయన పరిశ్రమలు వగైరా పశ్చిమ జర్మన్ పరిశ్రమలలో అనుభవశిక్షణ పొందడానికి కొన్ని విద్యార్థివేతనాలు యివ్వబడగలవు. ఇందుకు దరఖాస్తులు పంపవలసిందిగా అభ్యర్థులు కోరబడుతున్నారు.

ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, వైజ్ఞానిక పరిశోధక సంస్థలు, ప్రఖ్యాత పారిశ్రామిక సంస్థలు, వ్యాపార సంస్థలు పంపించే అభ్యర్థులు ఇందుకు దరఖాస్తుచేయడానికి అర్హులు. వీరు పట్టభద్రులై ఉండాలి. రెండుసంవత్సరాల అనుభవం ఉండాలి. వయస్సు 35 సంవత్సరాల లోపుగా వుండాలి.

దరఖాస్తు ఫారాలను, ఇందుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని "మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, స్కాలర్‌షిప్స్ డివిజన్ (సెక్షన్ ఎన్-9) గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ" అనే చిరునామాకు వ్రాసి పొందవచ్చు. ఈ దరఖాస్తులను 1954 మే 25వ తేదీలోగా ఇండియా ప్రభుత్వం విద్యామంత్రిత్వశాఖకు అందేటట్టు పంపాలి.

కర్నూలుజిల్లా ప్రజా సోషలిస్టు పార్టీ కార్యవర్గం

కర్నూలు, ఏప్రిల్ 20: కర్నూలు జిల్లా ప్రజా సోషలిస్టు పార్టీ కార్యవర్గం ఎ. శ్రీధర శేష శర్మగారి అధ్యక్షతన యీనెల 18 తేదీన సంధ్యాలలో సమావేశమైంది. శ్రీయుతులు బి. వి. ఆర్. రెడ్డి (ఆదోని) ఎమ్. వెంకటసుబ్బయ్య (కరివేన) నూచాని భీమారావు (ఎమ్మిగనూరు) పాణ్యం సంజీవశాస్త్రి (సంధ్యాల) ఎస్. పురుషోత్తం (కర్నూలు) గారలను జిల్లా ప్రజాసోషలిస్టు పార్టీ కార్యవర్గానికి కో ఆప్టు చేసుకున్నారు. ఫ్రెంచి ఇండియాలో ప్రజలు సాగిస్తున్న పోరాటాన్ని సమర్థించుతూ, పాకిస్తానుకు అమెరికా సైనిక సహాయం చేస్తున్నందుకు అధిక్షేపణ తెలుపుతూ, తిరువాన్కూరు-కొచ్చిన్‌లో ప్రజాప్రభుత్వం నెలకొల్పినందుకు పట్టంతానుపిళ్ళైను అభినందించుతూ, కార్మికనాయకుడు ఆర్. ఎస్. రూయికర్ నృతికి సంతాపం తెలుపుతూ తీర్మానాలు చేశారు.

కరివేన శ్రోత్రియం గ్రామంలోని శ్రోత్రియభూములను సాగుచేస్తున్న వారికే వాటిని యివ్వమనీ, అక్కడి రైతులమీదనున్న కేసులన్నింటినీ ఉపసంహరించుకోవలసిందిగానూ ప్రభుత్వాన్ని అభ్యర్థించుతూ తీర్మానాలు చేశారు. ఈవిషయం గురించి న్యాయ రెవిన్యూశాఖల మంత్రులవద్దకు రాయబారం నెళ్ళడానికిగాను శ్రీయుతులు శ్రీధర శేషశర్మ, ఎస్. మల్లికార్జున ప్ప, టి. కె. ఆర్. శర్మ ఐ. పంకటసుబ్బయ్యగారలు సభ్యులుగా ఒక ఉప సంఘాన్ని నియమించారు. స్వ. వి.

మద్రాస్ మరటాల జర్మనీ యాత్ర

మద్రాస్, ఏప్రిల్ 20: కార్పొరేషన్ సిబ్బంది పోయినవారం నగరంలో 34 కోతులను పట్టుకొని 'జంతుప్రదర్శనశాల'లో చేర్చారు. ఈ మర్కటాలను ఆర్డర్ మీన్స్ అనే విదేశీయుడు ఒక్కొక్కదానికి రూ. 2/-ల చొప్పున ఇచ్చి కొనుక్కొని జర్మనీ పంపించాడు.

పెట్రోవ్ సతీకిగూడా ఆస్ట్రేలియా ఆశ్రయం

మాస్కోకు పోర్చాలని రష్యా చేసిన యత్నాలు భగ్నం

డార్విన్ (ఉత్తర ఆస్ట్రేలియా), ఏప్రిల్ 20: ఈమధ్య ఆస్ట్రేలియాలో ఆశ్రయం పొందిన రష్యన్ రాజకీయవేత్త పెట్రోవ్ భార్య ఏవోక్యియా నేడు ఆస్ట్రేలియాలో తలదాచుకోడానికి ఆశ్రయాన్ని అర్థించి, ఆ ఆశ్రయాన్ని పొందింది.

యీ ఆశ్రయాన్ని అర్థించేముందు ఆమె తన భర్తతో కలిసి ఫోనులో మీద మాట్లాడినట్లు తెలుస్తున్నది. రష్యన్ రాయబారి కార్యాలయంవారు ఈమెను మాస్కోకు పంపివేయడానికి ప్రయత్నంచేసి, ఉత్తర ఆస్ట్రేలియాలోవున్న డార్విన్‌లో ఈ యేర్పాట్లు చేశారు. అయితే ఈమె ఈ విమానాశ్రయానికి అనుకున్న టైముకంటే రెండుగంటలు ముందుగావచ్చి డార్విన్ ప్రభుత్వ భవనంలో అధికారులను తనకు ఆశ్రయం ఇవ్వవలసిందిగా అర్థించింది.

ఈ ఉదంతం జరిగిన తర్వాత కాబెర్రాలోరష్యారాయబారిని కొలాయ్ జనరలోవ్ ఆస్ట్రేలియా తాత్కాలిక విదేశాంగ మంత్రి సర్ ఫిలిప్ మేన్ బ్రిడ్జిని కలుసుకున్నారు. ఈకలుసుకోవడం యీ డార్విన్‌లో జరిగిన ఉదంతాన్ని గురించేనని, ఆయన ఆస్ట్రేలియాకు యీ ఉదంతాన్ని గురించి అధిక్షేపణ తెలియజేసి ఉంటాడని అభిజ్ఞులు అనుకుంటున్నారు.

శ్రీమతి పెట్రోవ్‌ను ఆమె భర్తను కలుసుకోనీయవలసిందిగా ఆస్ట్రేలియా ప్రభుత్వం రష్యన్ రాయబారిని కోరగా ఆయన తిరస్కరించారు. ఇది గత వారంలో సంగతి. ఆ అనంతరం ఈమెను రష్యాకు చేర్చడానికి ప్రత్యేకంగా మనుష్యులు వచ్చారు. కాని అడేమీ లాభంలేక పోయింది. శ్రీమతి పెట్రోవ్ యీ నెల 10 వ తారీకున్న కప్పి, ఆస్ట్రేలియాలో ఆశ్రయాన్ని స్వీకరించింది.

ఆస్ట్రేలియా ప్రభుత్వం త్వరలో ఈ మెను పెట్రోవ్‌ను వుంచిన చోటు కుచేరుస్తారని తెలుస్తున్నది.

ఉద్యోగాల కోసం పట్టభద్రుల పాట్లు

ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీల సహాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: మొన్న మార్చి 31 తో అంతమయిన ఏడాదిలో ఢిల్లీలోని ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి ఆఫీసులో పేర్లు నమోదు చేయించుకొన్న పట్టభద్రులసంఖ్య 4612 అనీ, వీరిలో 2251 మంది పేర్లను ఉద్యోగాలిచ్చేవారికి సూచించుట మయిందనీ, ఉద్యోగాలు లభించిన పట్టభద్రులు 222 మంది అనీ భారత కార్మికమంత్రి వి. వి. గిరిగారు ఇవ్వాళ ప్రజాసభలో తెలిపారు.

ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీ లన్నిటిలోనూకలిపి మొత్తం 1562 మంది ఉద్యోగులున్నారనీ, ఉద్యోగాలు ఎన్నాళ్ళుంటాయో, ఎప్పుడు వారికు పోతాయో అన్న ఆందోళన వారికున్నదని ప్రభుత్వానికి తెలుసుననీ, సాధ్యమైనంత త్వరలో ఈ వ్యవహారం పైసల్ చేయటానికి ప్రయత్నిస్తున్నారనీ, పీటి నిర్వహణ, భవిష్యత్తుగురించి దర్యాప్తుచేయటానికి నియమించిన సంఘం నివేదిక ఈ నెలాఖరుకు వస్తుందనీకూడా గిరిగారు చెప్పారు.

మద్రాసులో విద్యపై పన్ను హెచ్చింపు

మద్రాసు, ఏప్రిల్ 20: నగరంలో విద్యాపన్నును ఆస్తిపన్నులో 100 కి 18 వంతులు వుండేటట్లు పెంచటానికి ప్రభుత్వం కార్పొరేషన్‌కు అనుమతి ఇచ్చింది. ఈ పెంపుదల ఈ ఏప్రిల్ 1-నుంచీ అమలులో వుంటుంది.

ప్రజల సౌకర్యార్థం అక్కడక్కడ పాయిఖానాలు కట్టటానికి కార్పొరేషన్ ప్రభుత్వాన్ని రూ.50,000/-లు ఋణం కోరగా ధనాభావంవల్ల ఇవ్వలేమని ప్రభుత్వం తెలియజేసింది.

చిత్తూరుజిల్లాలో పంటలుపోయిన పొలాలకు శిస్తు రెమిషన్

జిల్లా కలెక్టరు ప్రకటన: నీటి ఎద్దడి నివారణకు పంపుసెట్లు యివ్వాలనిఆలోచన

మదనపల్లి, ఏప్రిల్ 29: చిత్తూరు జిల్లాలో జలాభావంవల్ల పంటలుఎండిపాడైపోయిన పొలాలకు శిస్తురెమిషన్ యివ్వబడుతుందని జిల్లా కలెక్టరు యూ యంటీగారు నేడిక్కడ చెల్లడించారు. కలెక్టరు శ్రీ యూయంటీగారు, మదనపల్లి, వాయిల్పాడు మొదలైన తాలూకాలలో స్వయంగా పరిశీలించి వీటి పరిస్థితి స్వయంగా తెలుసుకొన్నారు.

ఐదేళ్ళుగా వర్షాభావం యేర్పడినందున, సకాలంలో నీటి సరఫరా లేనందున, కొన్ని తాలూకాలలో నీటి ఎద్దడి ఏర్పడిందని, మరికొన్నింటిలో నీరు పూర్తిగా వట్టిపోయిందని ఫలితంగా పంటలు పూర్తిగా ఎండిపాడైపోయినవని, మరికొన్ని ప్రాంతాలలో కనుప్రాణాలతో నిలిచివున్న పంటలకు యింకా 15 లేదా 30 రోజులవరకు నీరు కావలసి ఉంటుందనీ, రైతులకుపంపు సెట్లు యివ్వటానికి యీ యిబ్బంది నివారించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కలెక్టరుగారు నేడిక్కడ పి. టి. ఐ. విలేఖరితో మాట్లాడుతూ చెప్పారు.

పోర్చుగల్‌గోవా విధానానికి బ్రెజిల్ ప్రభుత్వ మద్దత్తు

బొంబాయిలోని బ్రెజిల్ గౌరవ ప్రతినిధి రాజీనామా

బొంబాయి, ఏప్రిల్ 19: బ్రెజిల్ తరఫున యిక్కడ గౌరవ ప్రతినిధిగా ఉంటున్న జె. ఎన్. హెరేడియా యివ్వాళ తమ ఆపదవికి రాజీనామా యిచ్చారు. ఈయన గోవా భారతీయుడు. ఇటీవల యిక్కడ జరిగిన యింట్లో జరిగిన ఒక అంతరంగిక సమావేశంలో ఈయన పోర్చుగీసు స్థావరాలు భారతదేశంలో చేరిపోవాలన్న అభిప్రాయం వెలిపుచ్చారట. ఢిల్లీలోని పోర్చుగీసు రాయబారి యీ విషయాన్ని అక్కడి బ్రెజిల్ రాయబారికి తెలుపగా, ఆయన, ఈయనను, ఇటువంటి కార్యకలాపాలు పెట్టుకొంటే పోర్చుగీసు వ్యతిరేకతగా కనిపిస్తుందికనుక యికమీదట అటువంటివి పెట్టుకోవద్దని హెచ్చరించారట. దానికి నిరసనగా, భారతీయ పౌరుడుగా తనకు యిట్టి కార్యకలాపాలలో పాల్గొనే హక్కు ఉన్నదని ఉద్ఘాటిస్తూ, ఆపదకి రాజీనామా యిచ్చిరి.

అహమ్మదాబాదులో నివసిస్తున్న పోర్చుగీసుడయ్యా, డామన్ వాస్తవ్యులు యివ్వాళ సమావేశమై ఇండియాలోని పోర్చుగీసు స్థావరాలకు వెంటనే విముక్తికోరుతూ తీర్మానించారు. గోవా అధికారులు దౌర్జన్యకాండను నిరసించారు.

హిమాచల్ ప్రదేశ్‌లో బిలాస్‌పూర్ విలీనం

రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: బిలాస్‌పూర్ రాష్ట్రాన్ని హిమాచల్ ప్రదేశ్‌లో విలీనంచేయాలని కోరే బిల్లుని రాజ్యసభవారు ఇవాళ ఆమోదించారు.

ఇద్దరు ప్రతిపక్ష సభ్యులు మినహా మిగతా సభ్యులు ఈ బిల్లు ఆమోదానికి సుముఖులుగానే ఉన్నారు.

భద్రాసంగల్ కమీషన్ సెలకొన్నేవరకూ బిలాస్‌పూర్ విలీనం జరుగరాదన్న కేంద్రప్రభుత్వ అభిప్రాయానికి ఈ చర్య విరుద్ధంగా ఉన్నదని ఈ ఇద్దరు సభ్యులు విమర్శించారు.

దివాన్‌చమన్‌లాల్ (కాం) ప్రసంగిస్తూ బిలాస్‌పూర్‌ని పంజాబ్‌లో విలీనంచేసి ఉండవలసిందని అభిప్రాయం వెలిబుచ్చారు.

బిలాస్‌పూర్ నేకాకుండా, మిగతా 'సి' తరగతి రాష్ట్రాలన్నిటినీ, ఆయా రాష్ట్రాలకు దగ్గరగాఉన్న పెద్దరాష్ట్రాలలో వెంటనే విలీనం చేయడం సముచితమని వక్కాణించారు.

తరువాత విద్యామంత్రి ప్రవేశపెట్టిన "పిల్లల బిల్లు" పై సభవారు పరిశీలనకు ఉపక్రమించారు. చర్చ పూర్తికాకుండానే సభ వాయుదాపడింది.

కాశ్మీర్ సమస్యా పరిష్కారం

నెహ్రూ వైఖరి అనుకూలంగా వున్నదని పాక్ ప్రధాని ఆరోపణ

కరాచీ, ఏప్రిల్ 19: "కాశ్మీరు సమస్య పరిష్కరించడానికి నేనెంతో ప్రయత్నించినా ప్రధాని నెహ్రూ కలిసిరాలేదు" అని పాకిస్థాన్ ప్రధాని ఇవాళ పార్లమెంటులో ప్రకటించారు.

అసలు ఈ కాశ్మీరు వివాదాన్ని సక్రమంగా పరిష్కరించడానికి తాను వ్యక్తిగతంగా నెహ్రూతో సంప్రతించి ప్రయత్నాలు మొదలుపెట్టానని, అయితే ఈలోగా నెహ్రూ పాకిస్థానుకు అమెరికా సైనికసహాయం గురించి కొత్తివాదం మొదలుపెట్టారని ప్రధాని నుహమ్మదాలీ అన్నారు.

"కాశ్మీరు సమస్య స్వరూపం అమెరికా సైనికసహాయంవల్ల మారిపోతుందని ప్రధాని నెహ్రూ అభిప్రాయపడటం శోచనీయం. నిజానికి ఈ సహాయంతో కాశ్మీర్ వివాదానికి ఏ సంబంధమూ లేదని నా అభిప్రాయం. ఇప్పటికైనా నెహ్రూ ఈ అనుమానాలను, అపార్థాలనూ తొలగించుకుంటారనీ కాశ్మీరుసమస్య పరిష్కరించే ప్రయత్నాలు తిరిగి కొనసాగగలవనీ ఆశిస్తున్నాను" అని నుహమ్మదాలీ అన్నారు.

రాజ్యసభ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: నెలరోజుల విరామానంతరం రాజ్యసభ సమావేశం ఇవ్వాళ తిరిగి ప్రారంభమయింది.

భద్రత్వికోలం తీరిపోయిన వారిస్థానే కొత్తగా ఎన్నికైనవారూ, ఇదివరకు సభ్యులుగాఉండి తిరిగి ఎన్నికైనవారూ ప్రమాణస్వీకారాలు చేశారు. తిరిగి ఎన్నికైనవారిలో కేంద్రమంత్రులు వి. వి. విశ్వాస్, కె. సి. రెడ్డి, లాల్ బహదూర్ శాస్త్రి కలరు.

కృత్రిమ పెట్రోలు ఉత్పత్తి కేంద్రం

స్థాపించాలని ప్రభుత్వం ఆలోచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: క

రైల్వే పోస్టలు ఉద్యోగులకు
ది బెజవాడ కాలేజి ఆఫ్ టెలిగ్రాఫ్ అండ్ స్టేషన్ మాస్టర్స్ ట్రెయినింగ్‌లో చేరండి.
కోర్సు 8 నెలలు మాత్రమే.
వివరములకు :-
అలమండ త్యాగరాజు, ఎం.పి.,
ప్రిన్సిపాల్,
20/50, పీకేంటు రోడ్డు, విజయవాడ-2

ప్రకటన
ఈ దిగువ తనువరచిన ట్రస్టీలమైన మమ్ము ఉద్దరిని సంప్రదించకుండా పేదరంతర ట్రస్టీ అయిన చీదెళ్ల యోగా నరసింహులు శెట్టి, నెల్లూరు నవాబుపేట పోలీసు స్టేషనుకు ఎదురుగా వుండు చీదెళ్ల వెంకటరమణయ్య శెట్టి సంతతి వారి వారి టీనుకు సంబంధించిన తోపు స్థలములో ఇంద్లు కట్టుకొనుటకు నేల వాడుగ వద్దతి పైన ఇచ్చుటకు 10-4-1954 తేది చేసిన ప్రకటనకు మేము బాధ్యులు కాము. ఈ విషయములో వారితో వ్యవహరించు వారు స్వంత పూచీపైననే చేయుచున్నారని గ్రహింపుకోవలయును.
మకాం: చీదెళ్ల సంపత్తు శెట్టి.
ముద్రాసు. చీదెళ్ల రామయ్య శెట్టి.
19-4-54. ప్రస్తుతి.

కొండరు నోటీసు
విజయనగరం మునిసిపాలిటీ
నెల్లిమర్లపద్దనున్న కాకా జాటర్ పట్టుయికి చెందిన 8 పెట్ల పాత స్టీమ్ ఇంజనులు, బాయిలర్లు, పంపులు, చిమ్నీ మరియు యితర విడిభాగములతో సహా కొనుటకు వీలువేసిన కొండర్లు 15-5-1954 సా॥ 4 గంటల వరకు దాఖలుచేసి కొనబడును.
ఇంజనులు మరియు పంపులు:—
వరింగ్ టన్ & సింప్సన్ తయారు, వర్టికల్ ట్రిపిల్ ఎక్స్‌పాన్షన్, టాన్‌డం టైపు, డైరెక్ట్ ఆక్టింగ్, సర్ఫేస్ కండెన్సింగ్ స్టీమ్ ఇంజనులు, వర్టికల్ డైరెక్ట్ ఆక్టింగ్, డూప్లెక్స్ ప్లంజర్ టైపు పంపులు పి. హెచ్. పి. 21½ ఆర్. పి. ఎం. 60 తో 250 అడుగుల ఎత్తు వరకు నిమిషమునకు 260 గాలనుల నీరు తోడగల కపాసిటీ గలది.
బాయిలర్లు:—
బాబ్‌కాక్ & విల్‌కాక్స్ తయారు-కోరిజాంటల్ టైపు, సింగిల్ డ్రమ్, ఒకార్క్షటికి ట్యూబులు గల నాలు హాడర్లు, హీటింగ్ సర్ఫేస్ 298 చ. అ. గరిష్టపు వర్కింగు ప్రెషర్ 120 చ. అం. పై పెట్టుల కన్నింటికి కలసి రు. 1,000/- డిపాజిట్టు కట్ట వలెను. బాగా పనిచేయుచున్న స్థితిలో నున్నప్పుడే యిది తీసివేయబడినది. పెట్టు 1-5 రు. 5-1-6 లు పంపుల కొండరు దాఖ్యుమెంట్లు వారదవచ్చును. ఇతర వివరములు దరఖాస్తుచేసి పొందవచ్చును.
డి. విశ్వనాథరెడ్డి,
కమిషనరు.

కొండరు నోటీసు
ఆంధ్రా ఎలెక్ట్రిసిటీ శాఖ.
1. డిపార్టుమెంటు వారు నిర్ణయించిన ఫారములో, కవరుపై "టెండర్ ఫర్ ఎలెక్ట్రిక్ స్కీము, బాపట్ల సబ్ స్టేషన్ వద్ద నివాసము వరకు యితర వుపయోగములకు పనికి వచ్చు కట్టడములు కట్టుటకు - స్పెసిఫికేషన్ GC. 12"
అని వ్రాసి, కొండరు శీర్షికగా, వివరముగా తెలుపుచూ పంపబడిన వీలువేసిన కవర్లు సూపరింటెండింగు ఇంజనీరు, జనరల్ కన్‌స్ట్రక్షన్ సర్కిలు, 5/110. డాబాగార్డన్సు, వాల్తేరు (ఆర్. ఎస్.) వారి ఆఫీసు నందు 1954 మేనెల 14-వ తేది, శుక్రవారము సా॥ 5 గంటలవరకు అంగీకరింపబడి 1954 మేనెల 15-వ తేది మ॥ 8 గంటలకు తెరువబడును.
2. GC. 12 స్పెసిఫికేషన్ కాపీలు పరిమాణముల షెడ్యూలు, ప్లానులు, దిగువ పంతకము చేసిన వారి ఆఫీసు నుండి రు. 10-2-6 చెల్లించి చలానా దాఖలు చేసి దరఖాస్తు చేసి పొందవచ్చును. సేలు టాక్సుతో కూడిన పైమొత్తము రు. 10-2-6 లు (కొండరు నోటీసు, పరిమాణముల బిల్లు మాత్రము రు. 2-0-6 చెల్లించి పొందవచ్చును.) యే ప్రభుత్వపు ఖజానాలోగాని, సేక రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచిలలో దేనిలో గాని "P. W. III - Other Remittances - A. Electricity - Receipts on account of Superintending Engineer, General construction circle, Waltair R. S. Miscellaneous-State of Andhra - Sale for Specificaison" అను హెడింగు క్రింద చెల్లించవలెను. కొండరు సెట్టులకు చెల్లించిన సొమ్ము తిరుగు రాదు.
(సం.) టి. కృష్ణస్వామి,
సూపరింటెండింగు ఇంజనీరు,
జనరల్ కన్‌స్ట్రక్షన్ సర్కిల్,
9-4-54. వాల్తేరు R. S.

నారసింహ తైల్యము
LENYAM
బంగారు చేర్పబడినది. మేహము, నిస్కాంతి, నిస్సత్తువ, శక్తి నష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని గలిగించు పరమప్రసాదము-
20 ఔం దర్శ రు. 3-4-0 పోస్టేజి 15 అ.
పి. పి. ఏ. & కంపెనీ. "ఆయుర్వేదపరిషత్" వారిచేతి, నెల్లూరు జిల్లా.

విద్యాసంస్థల వార్షికోత్సవం

యర్రగొండపాలెం

మార్కాపురం, ఏప్రిల్ 66: యర్రగొండపాలెం బోర్డు ఉన్నత పాఠశాల వార్షికోత్సవము మొన్న జరిగింది. సాయంకాలము డిస్ట్రిక్టు ముసబు, సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు, శ్రీ బి. సోమశంకరరావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరుపబడింది. అందు హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ యస్. నారాయణరావుగారు పాఠశాలా నివేదిక చదివారు. తదుపరి శ్రీ పి. విశ్వనాథరావు, పరకాలరావుని సూరయ్యగార్లు హైస్కూలు స్థాపనను ప్రస్తుతపనిని గురించి ఉపన్యసించారు. అధ్యక్షులు యీసందర్భమున సేర్పాటుచేసిన ఆటలపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంచారు. తదుపరి అనసూయ అను నాటకమును, ఎ. యస్. ఆర్. గుప్తగారి దర్శకత్వమున 'నేడు' అను నాటకమును ప్రదర్శించారు.
వందన సమర్పణలతో సభముగిసింది.

యడ్లపల్లి

స్థానికోన్నత పాఠశాల వార్షికోత్సవము యీనెల 9 వ తైదీముగ జరుపబడెను. గుంటూరు మండల విద్యాధికారి శ్రీ ఎ. సీతారామమూర్తిగారు సభకు అధ్యక్షతవహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ జంపాల లక్ష్మీనరసింహరావుగారు వార్షికనివేదికను చదివారు. శ్రీ ఎలవర్తి శేషయ్యగారు సభను ప్రారంభించారు. పండిత కె. సత్యనారాయణ చౌదరిగారు మున్నగువారు విద్యార్థుల సుదోభిధించారు. అధ్యక్షులవారిచే బహుమతులు పంచిపెట్టబడెను. ప్రధానోపాధ్యాయులవారి వందన సమర్పణములతో సభముగిసెను.

మాడుగుల

మాడుగులబోర్డు, ఉన్నత పాఠశాల ద్వితీయవార్షికోత్సవము యీనెల 14 వ తేదీన శ్రీ భమిడిపాటి రామసోమయాజులుగారి యధ్యక్షతను జయప్రదముగ జరుపబడెను. సాయంకాలము ప్రారంభముతో సభ ప్రారంభింపబడెను. శ్రీ ప్రధానోపాధ్యాయులగు శ్రీ కె. వి. దేశికాచార్యులుగారు వార్షిక నివేదికను సమర్పించినవెనుక కొందరు పురప్రముఖులు వదాన్యసీంచారు. అంతట సారస్వత విషయములయందును. వ్యాయామ క్రీడలందును పోటీలలో నెగ్గిన విద్యార్థులకు పారితోషికము. లూపంగబడెను. పిమ్మట ఈ పాఠశాలలో హిందీ పండితులగు శ్రీ పతి వేణుగోపాలశర్మగారిచే రచించి పబడిన 'ప్రజారాజ్యము' అనునాటకము కడురమ్యముగ ఉపాధ్యాయమండలిచే ప్రదర్శింపబడి ప్రేక్షకులకానంద పరచినది. మంగళగీతములతో నృత్యము ముగింపబడినది.

బుడితి

బుడితి హైస్కూలు వార్షికోత్సవము 5 వ తేదీని జిల్లాకలెక్టరు, జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరు శ్రీ యం. పి. కరియప్పగారధ్యక్షతను వైభవంగా జరిగినది. ప్రధానోపాధ్యాయుడు శ్రీ డి. వి. యస్. నారాయణమూర్తిగారు పాఠశాల యుపాధ్యాయులు, విద్యార్థులు విద్య, ఆరోగ్యాది విషయాలలో చేసిన కృషిని తెలిపారు.
కలక్టరు కరియప్పగారు విద్యార్థులు ఉపాధ్యాయులు ఇచ్చుట చేయుచున్న సాంఘిక సేవా కార్యక్రమాన్ని శ్లాఘించిన పిదప విద్యార్థులకు హితవొసంగుచు మంచిపౌరులు కావలెనని, విద్యచక్కగా నభ్యసించమని చెప్పారు.
శ్రీకాకుళంజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కె. వీరభద్రస్వామిగారు భారత యూనియన్ ఉపాధ్యక్షులు డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారి తైల చిత్రపటావిష్కరణము గావించారు.
బోర్డు హైస్కూలు విద్యార్థుల సంరక్షకులు శ్రీ చొప్పలి జగన్నాథస్వామిగారధ్యక్షతను సమావేశమై బుడితి హైస్కూలునందు పనిచేసిన శ్రీ వేదుల జగన్నాథంగారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు.
పిదప కొన్ని నాటక ప్రదర్శనములతో సభ ముగిసెను.

ఈడుపుగల్లు

శ్రీ వంపటి పురుషోత్తంగారధ్యక్షతను యీనెల 6 న బోర్డుహైస్కూలు వార్షికోత్సవం జరిగింది. శ్రీ రాయపంసుబ్బారావుగారు (ప్రధానోపాధ్యాయులు) అధ్యక్షులను, బహుమతి ప్రదాతలను, ఉపన్యాసకులను సభికులకు పరిచయముచేసిన పిదప నివేదిక చదివారు. పిమ్మట అధ్యక్షులు విద్యార్థుల బాధ్యతను గురించి ఉపన్యసించారు. శ్రీమాన్ యం. రాఘవాచార్యులుగారు ప్రథమబహుమతులను, ద్వితీయ బహుమతులను విద్యార్థులకు పంచిపెట్టారు. శ్రీ పువ్వాడ శేషగిరిరావుగారుపన్యసించారు. విద్యార్థి, విద్యార్థినులు కొంతమంది ఉపాధ్యాయులు విచిత్ర వేషములలో, నాటిక ప్రదర్శనములలో పాల్గొని సభికుల నానంద పరిచారు. శ్రీ డి. శ్రీరాములుగారి వందనములతో సభ ముగిసినది.

సినీమా హాలులో దొంగతనం

మచిలీపట్టణం, ఏప్రిల్ 17: మానుకోట తాలూకాలోగార్లగ్రామంలోని లక్ష్మీటూరింగ్ సినీమాలో 15వ తేదీ రాత్రి సామాను ఎత్తుకుపోయారు. పోలీసువారు విచారణ చేస్తున్నారు.



వెలుగోడు ఉన్నత పాఠశాల ప్రథమ వార్షికోత్సవంలో అధ్యక్షత వహించిన మంత్రి డి. సంజీవయ్య, కాపనపభ్యులు సి. పుల్లారెడ్డిగార్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నప్పటి దృశ్యం.

రాష్ట్రవార్తలు

గూడూరు

స్థానిక బాలాభ్యుదయ నాట్యమండలి ప్రథమ వార్షికోత్సవం ఉగాది నాడు కార్మిక శ్రేయోధికారి శ్రీమతి జి. సుశీలాదేవిగారి అధ్యక్షతను జరిగింది. మండలి బాలబాలికలు "రుక్మిణీ విజయం" నాటకాన్ని ప్రదర్శించారు. శ్రీ పూడి వీరరాఘవయ్యగారు, గాలిముని సుబ్బారావుగారు, ఉదయగిరి వెంకట కృష్ణయ్యగారు, వి. నర్సయ్యగారు వాయిద్య సంగీతముతో శ్రోతల నానందపరచిరి. 'రుక్మిణీ విజయం'లో నారదపాత్రను ధరించిన ఎనిమిది సంవత్సరాల బాలిక ఉదయగిరి కస్తూరీదేవి నటనా కౌశల్యాన్ని ప్రశంసించి, ఆ బాలికకు శ్రీమతి సుశీలాదేవిగారు సువర్ణపతకాన్ని బహూకరించారు. నాట్యమండలి కృషిని ప్రశంసిస్తూ శాంతి సేవా సంఘాధ్యక్షులు జనపాల సుబ్బరామయ్యగారు. పూణిసేనుడు గోపాలరావుగారు, శ్రీమతి గృహపరిశ్రమల సహకార సంఘాధ్యక్షురాలు శ్రీమతి నక్కా రంగనాయకమ్మగారు వుపన్యసించారు. నాటకంలో చిన్న నారదపాత్రను ధరించిన రాజేంద్రప్రసాద్‌కు శ్రీ కృష్ణపాత్రను ధరించిన రాజేశ్వరికి సువర్ణ అంగుళీయక బహూకరింపబడినవి.

కాళహస్తి

ఏప్రిల్ 16 తేదీన సాయంత్రం కాళహస్తి సాలిపేట భావనాబుషి ఆలయంవద్ద జేసేత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సాదు గోపన్నగారి అధ్యక్షతన జేసేత బహిరంగసభ జరుపబడినది. పై సభలో ముఖ్యముగ ఆ శ్రీకాకుళ ఎనుమతియగు పట్టిమార్పు రకములో ఏర్పడియున్న కూండ్యమును దానికి కారణములను దానిని ఎదుర్కొనుటకు మార్గములను గురించి శ్రీ పి. ఎస్. మునిస్వామి, శ్రీ నూరాతి శ్రీనివాసులు, శ్రీ పి. సి. నారాయణశెట్టి తదితరులు ఉపన్యసించారు.
పై సభలో ఎనుమతిదార్లకు ప్రభుత్వమునకు మహజర్లు పంపవలయునని నిర్ణయింపబడెను.

యలమంచిలి

నెలదినములు పైగా విజయనగరం వాస్తవ్యులు శ్రీ జయంతి సుబ్బారావుగారి ధర్మపత్ని శ్రీమతి సూర్యకాంతం భాగవతారిణిగారిచే యిక్కడి కోమటిపేట జమ్మిచెట్టువద్ద ఆర్యవైశ్య సంఘ కార్యదర్శి శ్రీ రంగా వెంకటరమణగారి యాజమాన్యమున సంపూర్ణ రామాయణము హరికథా కాలక్షేపము అనుదినము జరుపబడెను. యీ సందర్భమున ఏప్రిల్ 15 వ తేదీన శ్రీ సమయమంతుల కూటేశ్వరంగారి కుమార్తె శ్రీ వెంకటస్వామిగారిచే పట్టాభిషేక ఘట్టము జరుపబడినది 3 వేల పైగా జనము వచ్చారు. భాగవతారిణి దంపతులకు రు 116 లు ప్రత్యేక బహుమానమును గ్రామస్థులందరు రు 1216 లు కట్నము యిచ్చారు.

సత్తెనపల్లి

శ్రీ చదలవాడ ఆదినారాయణగారధ్యక్షతన శ్రీ శరభయ్యగుప్త హైందవోన్నత పాఠశాల పాత విద్యార్థుల సంఘ ద్వితీయ వార్షికోత్సవము యీనెల 11 న జరుపబడినది. శ్రీ పులవారి లక్ష్మీజిబాబుగారు, సభను ప్రారంభించారు. సభలో శ్రీ మూరూరి లింగారెడ్డి, అత్తలూరి వెంకటేశ్వర్లు, వెలుగూరి వెంకటేశ్వర్లు, పత్రి జగన్నాథరావు, జి. వేమయ్య, కూదల వీరభద్రరావుగార్లు పాఠశాలలో తమ తమ అనుభవాలు వివరించారు. తదుపరి సంఘ కార్యదర్శి శ్రీ కున్నం లక్ష్మీనారాయణగారు సాంవత్సరిక రిపోర్టును సభ్యులకు ఎరుకపరచారు. మాతృసంవత్సరమునకు శ్రీ మద్ది ఆదినారాయణ అధ్యక్షులగాను, బి. యల్లమందు, ఉపాధ్యక్షులగాను, యం. లింగారెడ్డి, కార్యదర్శిగాను, పేల్పూరి సుందరరావు, పి. లక్ష్మీజిబాబు, జి. వెంకటేశ్వర్లు, అత్తలూరి వెంకటేశ్వర్లు, కూదల వీరభద్రరావుగార్లను సభ్యులుగాను ఎన్నుకొన్నారు. పాఠశాలకు శాశ్వత రికార్డు పని యివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. సాయంత్రము సభ్యులకు వ్యాయామపు పోటీ జరిగినది. పోటీలలో యం. శివాజీరావు, జనపాలు వెంకటేశ్వర్లు గార్లకు బహుమతులు యివ్వబడినవి. సభ్యులకు గురిపయము చెయుట, పాట. తేనేటివిందు జరుపబడినది.

రాత్రి 'ఆడది' అను నాటిక ప్రదర్శింపబడినది. తదుపరి కె. వీరారెడ్డిగారి కుమార్తె చి॥ సరోజిని భరతనాట్య ప్రదర్శన గావించింది.

మార్టేరు

పెనుకొండ జమీందారు నూలి వెంకటరత్నం హైస్కూలు వార్షిక ఆటలపోటీల బహుమతి ప్రదానోత్సవము శ్రీ ద్వారంపూడి బసివిరెడ్డిగారి అధ్యక్షతను జరిగెను. పాఠశాలసంస్థాపకులు శ్రీ నూలి లక్ష్మీనారాయణగారు స్వాగతము పలికారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. శీతారామస్వామిగారు స్వాగత పత్రమునకు సమాధానమిస్తూ, విద్యార్థులు సత్ ప్రవర్తన, క్రమశిక్షణ అలవరచుకోవాలని వుద్బోధించారు. స్కూలు విద్యార్థి నాయకుడు జి. బ్రహ్మానందరావు పాఠశాల కార్యకలాపముల నివేదికను సమర్పించారు. డాక్టరు సత్తిరాజు సూర్యనారాయణగారు యింకా పలువురు వుపన్యసించారు. పాఠశాల విద్యార్థులచే కుహనా వేమనులు నాటికలు ప్రదర్శింపబడినవి. తదుపరి ఆటలలో గెలుపొందిన వారికి బహుమతులను శ్రీ డి. బసివిరెడ్డిగారు పంచిపెట్టారు. ప్రధానోధ్యాయులు శ్రీ కె. శీతారామస్వామిగారి వందనములతో సభముగిసెను.

కాకరపర్రు

కాకరపర్రు శ్రీ వెంకటశాస్త్రిస్థానికోన్నత పాఠశాలలో 10-4-54 తేదీని వసంతోత్సవము జరుపబడినది. 6-4-54 వరకు వార్షిక క్రీడోత్సవము శ్రీ యార్లగడ్డ గోపాలస్వామిగారిచే జరుపబడినవి. చాలమంది విద్యార్థులు ఈ ఆటలలో పాల్గొన్నారు. శ్రీ వేదుల వెంకటశాస్త్రిగారి అధ్యక్షతను కమిటీవారు సమావేశమై పాఠశాల భవన నిర్మాణమును సత్వరమే పూర్తిచేయుటకు తీర్మానించారు. అనంతరం శ్రీ వెంకటశాస్త్రిగారు లోగడ పాఠశాలలో జరుపబడిన హిందీపరీక్షలలో కృతార్థులైన విద్యార్థులకు యోగ్యతాపత్రముల నొసగారు. సభ్యులకు, విద్యార్థులకు అల్పాహారవిందు చేయబడెను.

రాజమండ్రి

నవభారత రాజ్యాంగ నిర్మాత ప్రముఖ హరిజన నాయకుడు డా॥ బి. ఆర్. అంబేద్కర్ 62 వ జయంత్యుత్సవములు రాజమండ్రిలో పెద్దయెత్తున తరగతుల ఫెడరేషన్ ఆధ్వర్యమున జరుపబడినవి.
శ్రీ కుదుపూడి సుత్యం అధ్యక్షతను కంబాలచెరువు పైదారములో జరిగిన సభలో విజయవాడ బాస్తవ్యులు శ్రీ కోనాడ సూర్యప్రకాశరావు, అంబేద్కరుగారి జీవితము వారు అస్పృశ్యులకు జాతులకు చేసిన సేవను ప్రశంసిస్తూ చెప్పారు. శ్రీ అంబేద్కరు చిరాయువుగా వర్ధిల్లాలని కోరారు.

పిఠాపురం

ఏప్రిల్ 16 తేదీ సాయంకాలం స్థానిక శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలో శ్రీ కందుకూరి వీరేశలింగం కవిగారి జన్మదినోత్సవం వైభవంగా జరిగినది. సభకు శ్రీమాన్ విద్వాన్ పరవస్తు గోవిందాచార్యులుగారు అధ్యక్షతవహించారు. గ్రంథాలయ కార్యదర్శి శ్రీ శివరామకృష్ణ కవిగారు శ్రీ వీరేశలింగంపంతులుగారి జీవిత చరిత్రను వివరించి వారు సంఘానికి, బాలికలకు చేసిన సేవను గూర్చి తెలియజేశారు.
శ్రీ శిష్టా వెంకట్రామశాస్త్రిగారు శ్రీ పంతులుగారి సాహిత్య [illegible] గారు శ్రీ పంతులుగారి సాంఘిక [illegible] గారు అంధ్రదేశానికి ధృవతారలన్నారు. అధ్యక్షులు తమ ఉపన్యాసంలో శ్రీ పంతులుగారు చేయివేయని సాహిత్య శాఖలేదనియు పద్యగద్య కావ్యములనేగాక సకల జనులకు అర్థమగుచు నీతిదాయకములైన అవినీతిని నివారించు ప్రశాసనాలు, స్త్రీ జనోపయుక్తమగు అనేక గ్రంథములు రచించిరని చెప్పారు.
అంతేగాక ఆయన ఆంధ్రకవుల జీవిత చరిత్రను రచించి ఆంధ్ర సాహితీపరులు జన్మ జన్మాలకూ మరువలేని భిక్షపెట్టారని చెప్పారు.
కార్యదర్శి వందనసమర్పణతో సభ ముగిసినది.

సోంపేట

ఏప్రిల్ 16 తేదీ సోంపేట రేడియో పార్కులో మహావీరుని జయంత్యుత్సవము సోంపేట మాజిస్ట్రీటు శ్రీ పల్లా విశ్వేశ్వరరావుగారి అధ్యక్షతను జరుపబడినది. యీసభకు పి. శ్రీరాములు గారు ఏర్పాటుచేశారు. సభలో జీవకారుణ్య సంఘం ప్రసిడెంటు శ్రీ డి. దాసన్నగారు మాట్లాడారు. సభ్యులు [illegible]

"మధ్యమ" పరీక్షా ఫలితాలు

మద్రాసు, ఏప్రిల్ 20: దక్షిణ భారత హిందీప్రచార్ సభ వారు 1954 ఫిబ్రవరిలో జరిపిన మధ్యమ పరీక్షలో నెగ్గిన విద్యార్థుల రిజిస్టర్ నెంబర్లు:

ఆంధ్ర ప్రాంతం

మొదటి తరగతి: 92 99 108 118 122 135 136 143 195 287 324 370 388 393 451 460 573 585 604 608 609 626 627 723 777 802 818 839 864 991 1011 1017 1084 1149 1166 1222 1253 1292 1324 1336 1387 1384 1387 1388 1423 1429 1430 1461 1494 1507 1509 1542 1637 1661 1711 1714 1716 1722 1769 1774 1795 1803 1838 1864 1867 1883 1900 1946 1969 2173 2174 2207 2226 2232 2260 2284.

రెండవ తరగతి: 1 3 టు 7 9 13 14 16 18 టు 20 22 టు 24 29 32 39 40 టు 44 46 47 50 52 53 56 టు 62 64 65 68 76 టు 78 80 టు 82 84 టు 89 93 టు 98 100 టు 6 9 10 12 టు 17 25 టు 28 30 31 33 34 37 38 40 41 44 49 50 52 55 టు 57 61 63 65 66 71 టు 77 79 టు 84 88 89 97 200 టు 2 4 టు 6 8 టు 10 13 15 18 టు 47 49 54 టు 57 59 61 63 టు 66 69 71 73 75 టు 77 84 88 90 92 టు 94 96 98 99 301 4 5 7 8 12 టు 15 20 టు 23 27 31 35 38 40 48 టు 50 52 54 55 58 టు 60 62 68 65 టు 68 71 78 79 82 టు 87 89 టు 92 94 95 97 98 402 6 7 13 15 17 20 21 27 29 టు 31 33 టు 36 38 40 41 43 45 47 52 58 55 59 61 టు 65 69 టు 74 77 టు 79 81 టు 83 86 89 91 టు 94 96 97 99 500 టు 2 4 5 13 14 22 24 26 27 30 31 33 34 36 టు 38 40 41 43 45 46 49 51 55 టు 59 62 టు 68 70 76 77 79 80 84 86 88 92 97టు99 601 2 5 టు 7 10 టు 12 14 15 17 20 23 24 32 34 36 39 40 టు 42 45 46 48 50 టు 53 57 58 63 64 66 67 69 71 78 75 77 78 93 700 టు 8 5 6 9 టు 12 15 16 20 టు 22 24 25 30 31 34 టు 49 52 టు 54 58 టు 63 65 67 68 70 71 73 టు 75 82 84 టు 87 89 90 92 98 99 801 5 6 11 టు 15 19 20 22 25 28 32 35 36 38 40 41 45 టు 47 51 టు 53 57 టు 59 62 67 71 72 74 75 81 83 87 టు 89 94 95 98 900 1 3 5 6 8 10 13 15 టు 18 25 టు 31 35 టు 37 39 44 45 47 48 50 51 54 57 59 62 65 66 68 70 టు 72 74 76 టు 78 82 83 88 89 90 92 94 96 1000టు 2 4 6టు8 13 15 18 20 22 24 25 31 32 35 టు 37 40 45 టు 48 51 53 టు 56 59 టు 62 64 66 67 69 70 74 టు 76 78 టు 80 82 టు 85 89 90 94 96 టు 99 1101 2 4 6 10 12 టు 19 22 టు 24 26 30 31 34 టు 36 38 43 టు 45 47 50 51 53 టు 56 58 62 63 65 67 టు 69 72 75 77 78 81 86 టు 88 90 91 94 96 టు 98 1203 5 9 11 13 16 18 టు 21 24 టు 26 29 30 32 35 37 38 41 44 45 47 టు 52 55 56 58 టు 60 62 63 71 74 78 టు 80 84 టు 90 96 98 99 1300 1 3 6 టు 9 14 17 టు 20 22 23 28 29 32 35 38 40 టు 43 45 టు 47 49 70 టు 78 82 86 86 89 90 92 93 94 97 టు 99 1404 8 12 14 టు 16 18 20 21 24 టు 26 28 31 34 టు 37 40 41 43 45 46 48 టు 53 55 58 63 టు 65 69 70 73 82 టు 84 86 88 టు 92 95 96 99 1501 4 టు 6 8 10 12 14 15 17 20 23 25 31 33 టు 38 41 43 టు 46 52 53 55 57 58 61 63 65 టు 67 70 71 73 75 77 83 86 87 89 టు 91 93 94 97 98 1600 టు 8 10 టు 13 16 టు 18 21 22 25 28 30 టు 35 41 42 45 టు 47 49 టు 52 55 56 58 టు 60 62 టు 69 71 టు 73 76 టు 80 82 85 87 88 90 92 టు 95 1712 13 15 17 టు 19 23 25 టు 27 29 టు 31 33 34 36 38 41 47 టు 49 51 టు 55 58 70 71 73 77 టు 80 84 85 87 90 92 93 96 97 99 1801 2 5 6 8 10 టు 13 16 17 19 21 23 25 26 29 టు 35 37 40 43 టు 52 56 58 63 65 66 68 69 71 టు 74 76 టు 78 80 81 86 87 93 టు 95 97 1901 2 4 టు 22 24 టు 27 30 టు 32 36 37 39 టు 42 45 48 టు 50 52 54 55 57 టు 60 65 టు 67 70 74 టు 77 79 80 88 90 91 93 98 99 2001 5 7 టు 9 16 17 23 28 30 32 టు 35 37 39 40 42 టు 46 50 51 63 70 టు 72 78 80 83 84 86 89 91 92 97 2100 3 టు 7 12 15 19 23 25 టు 27 30 టు 35 38 40 42 45 46 52 టు 55 58 59 62 టు 64 66 టు 68 71 75 79 81 టు 84 86 87 90 91 94 టు 96 2200 1 3 6 8 9 11 13 టు 18 20 టు 22 27 29 33 34 36 టు 38 40 41 45 46 48 49 57 టు 59 62 66 66 టు 69 73 74 77 81 టు 83 86 టు 89 91 94 95 97 98 2300 3 6.

1696 నుంచి 1710 వరకు గల రిజిస్టర్ నెంబర్ల ఫలితాలు నిలుపు చేయబడ్డాయి.

974 నెంబరు ఫలితం రద్దు చేయబడినది.

క్రీడారంగం

సుమంత్ మిశ్రాపై కృష్ణన్ గెలుపు

మైసూరురాష్ట్ర టెన్నిస్ ఛాంపియన్ షిప్‌పోటీఫలితాలు

బెంగళూరు, ఏప్రిల్ 19: కారింగ్ ఇన్‌స్టిట్యూట్ సిల్వర్ జూబిలీ మైసూరురాష్ట్ర టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీల సింగిల్స్ ఫైనల్‌లో ఇద్దరు నేషనల్ ఛాంపియన్ ఆర్. కృష్ణన్ సుమంత్ మిశ్రాని స్ట్రెయిట్ సెట్స్‌లో ఓడించాడు. గంటన్నరపై చిలుకు జరిగిన ఈమ్యాచ్ స్కోరు 6-4, 6-8, 6-8.
మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో మిసెస్ మోడి, సు. మిశ్రా 7-5, 7-5 తో మిసెస్ విజయలక్ష్మి, ఆర్. కృష్ణన్‌లను ఓడించారు.
స్త్రీల డబుల్స్ ఫైనల్‌లో మిస్ ఇందిరా నారాయణరావు మిసెస్ రాజగోపాల్ 6-1, 6-1, 6-1 తో మిసెస్ మోడి, మిసెస్ ఇన్నాటీలను ఓడించారు.

కోలంక హైస్కూలు కమిటీ

కోలంక, ఏప్రిల్ 19: దంతులూరి వెంకటరాయపరాజా హైస్కూలు సర్వసభ్యసమావేశం శ్రీ మల్లిపూడిపల్లంరాజుగారి అధ్యక్షతన ఏప్రిల్ 15 వ తేదీన జరిగినది. హైస్కూలు కార్యనిర్వాహకవర్గముగా యీ దిగువ వారిని ఎన్నుకొన్నారు.
అధ్యక్షులు: శ్రీ దంతులూరి వీరవెంకట సత్యనారాయణరాజు, కార్యదర్శి శ్రీ నృశింహదేవర రామమూర్తి, శ్రీ కోశాధిపతి. దుడ్డు రామమూర్తి మిగతా సభ్యులు: శ్రీయుతులు మోపూరి సత్యనారాయణమూర్తి సుంకర రామచంద్రరావు, సాగి సూర్యనారాయణరాజు వత్సవాయి తిమ్మరాజు, దాట్ల వెంకటపతిరాజు, భూపతిరాజు వీరరాజు, మల్లిపూడి పల్లంరాజు, దాట్ల సుబ్బరాజు, దంతులూరి వెంకటరాయపరాజు గారలు, ఈ హైస్కూలుకు రాయపరాజుగారు ర్ ఎకరములభూమిని దానం గాయిచ్చినందుకు సభ్యులు కృతజ్ఞత తెలిపి, హైస్కూలుకువారి పేరు పెట్టుటకు తీర్మానించారు.

విదేశాలకు తపాలు

బొంబాయి, ఏప్రిల్ 19: గ్రేట్ బ్రిటన్, ఐర్లండు, యూరప్, మధ్య అమెరికా, దక్షిణ అమెరికా, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా, కెనడా ట్రినిడాడ్, డెమరారా, బ్రిటిష్ పశ్చిమ ఆఫ్రికా, సైబీరియా, గోల్డుకోస్ట్, మధ్యధరా సముద్ర ప్రాంత దేశాలు, ఈజిప్టు, అరేబియా, ఏడెన్‌లకు తపాలు ఏప్రిల్ 23 వ తేదీని పి. అండ్ ఒ. ఆర్. ఎం. ఎస్. "కోర్సు" నౌకపై పంపబడతాయి. ఏప్రిల్ 22 వ తేదీ సాయంత్రం ఆరుగంటలవరకు బొంబాయికి చేరుకునే విదేశతపాలు, నౌకలో పోటునుబట్టి ఇందులో పంపబడగలవు.

హైద్రాబాద్, తదితర ప్రాంతాలు

మొదటి తరగతి: 4435 4550 మాత్రమే.
రెండవ తరగతి: 4423 28 30 32 46 50 52 53 55 62 66టు 68 73 79 80 85 86 88 92 93 98 4500 2 4 5 27 36 41 44 48 49 51 57 62 63 68 71 73 86 92 96 98 4602 4 6 8 టు 10 12 13 16 17 20 టు22 24 27 29 టు 31 35 46 టు 49 51 టు 55 57 టు 60 62 65 82 91 94 4711 13 17 18 20 28 24 29 30 33 39టు 44 46 టు 50.

మద్రాసునగరం

మొదటి తరగతి: 3687 95 98 3700 4 12 25 26 33 35 40 42 45 49 55 56 65 69 85 92 3800 4 10 14 17 19 20 27 30 32 టు 34 39 59 91 92 3900 13 45 47 94 4016 25 51 71 81 83 4100 22 26 67 70 4201 9 74 93 4336 37 42 72 88 4406.
రెండవ తరగతి: 3679 టు 83 88 టు 92 94 96 97 99 3701 6 టు 11 15 18 20 టు 24 29 టు 32 34 36 37 41 44 47 48 50 52 57 59 62 63 68 73 74 76 78 79 82 టు 84 88 టు 91 95 టు 97 99 3801 టు 3 5 6 8 11 12 15 18 21 టు 26 29 31 35 టు 38 41 టు 46 49 51 టు 54 56 57 63 69 73 75 83 87 93 టు 95 98 3902 5 6 8 9 11 12 14 16 19 22 24 26 27 30 32 35 37 41 42 44 46 49 53 55 57 59 64 69 టు 71 73 టు 79 83 84 87 88 92 93 96 టు 99 4000 1 4 6 8 టు 11 14 15 17 టు 20 23 26 28 33 36 38 టు 48 50 52 టు 54 62 68టు70 72 టు74 76 79 80 84 88 96 4102 4 6 7 11 15 16 18 20 28 25 27 టు 31 36 35 36 40 టు 46 49 50 52 టు

రు. 660000 లు గెలవండి
బిరికి డర్బీ స్వీప్
టిక్కట్టు 1-కి అన్ని బహుమతులూ రు. 13-8-0 మాత్రమే. మొదటి బహుమతి రు. 660000 నుంచి చివర బహుమతి రు. 140 లు వరకు కొన్ని వేల బహుమతులు ఉండును.
టిక్కట్టు కావలసినవారు మనియార్డరు ద్వారా గాని లేక మా ఆఫీసుకు వచ్చి గాని తీసికొనవలెను. ఉత్సాహవంతులు టిక్కట్టు ఒక్కటి కూడ సప్లయిచేయబడును. వివరాలకు:
KOKరాజు మల్లి ఖార్జునరావు, స్పెషల్ రిప్రజెంటేటివ్, నెం. 7287, మేకలవారి వీధి, కొత్తపేట, విజయవాడ-1.

అమ్మకము
మావద్ద వాటరు పంపులు, ఫిల్టరు పాయింట్లు, చేపల మోటలు, అమెరికను పేట్రను మెల్లర్లు (స్టాండు రాయి) బందరు పేట్రను మెల్లర్లు, ధాన్యం నలగేటర్లు వగైరాలు అమ్మడమునకు సిద్ధముగా నున్నవి.
చోడే అప్పారావు
యింజనీరింగు వర్క్సు
పోస్టుబాక్సు, నెం. 8, కాకినాడ.

శూలహరణ
పరిణామశూలలకు ఏకకడుపునొప్పులకు దివ్యౌషధము
పై పేర్కొనబడిన రుగ్మతలకు ప్రత్యేకముగా మీకు పరిశోధించి కనుగొనబడిన మందులతో చికిత్స చేయబడును.
అనుభవ వైద్యశాల
3 లుగ్గు
177 గోపాలపురం అగ్రహారం 5 వీధి, మద్రాసు.

పరీక్షా పరిజ్ఞాపకము రు 2లు
పుస్తకములు. జ్యోతి మెడికల్ హాల్. విజయవాడ
గడివాం పానమంతరావు. నెల్లి.
అప్పుడాల మెడికల్ పిర్పు. గుంటూరు

1954 లో మీ అదృష్టము
ఏ వుద్యం పేరైనా తెలుపుతూ, మీ పేరు అడ్రెసు వ్రాసి మాకు ఒక పోస్టుకార్డు పంపితే మీకు రు. 1-4-0 లకు పోస్టేజీ వేరు.
[illegible] వెలల పలితములు అనగా [illegible] తారుస్థములు, వర్షము, ధ్రువము, జననం, [illegible], మరణము, తల్లులు మున్నగు [illegible] కలుగుదు. మీ రకమైన [illegible] ఇవ్వబడును.
Dr. Swami Satyanarain Jyotisb Ashram,
(A.P.) Nakoder (Punjab)

సవిరత్నత్రయము
లోధ్ర
కర్మాశయ రోగ నివారిణి
[illegible] గిలుగు బుతుకులు. [illegible] కొందుట. అశాల బహిష్టు, మైల [illegible] తక్కువగాను పోవుట. [illegible] రోగము పంతాని హీనత. రక్తహీనత, [illegible] ధ్రము, మూతికావాతము, కీళ్ళ నొప్పులు, అరికాళ్లు, అరచేతులు మంట మొదలగు స్త్రీ మర్మవ్యాధులను తుదుచ్చును
అమృత
రక్తశుద్ధి ద్రావకము
ఇది రక్తహీనత, పులబద్దము, అతి [illegible], కీళ్ల నొప్పులు, పోషణలేమి, [illegible], సుఖసంకటములు, విస్ఫోటక, కడుపులోమంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతిని ముఖమునకు తేజస్సును యిచ్చును.
అర్క
సర్వజ్వర నివారిణి
ఆహార, విహారజుతుభేద దోషంబుల వలన అన్నాశయమందు క్రిమికీటకము చేరి నలువిధములైన జ్వరములు సంభవించుచున్నవి. వాతజ్వరము, పిత్తజ్వరము కఫజ్వరము, సన్నిపాతజ్వరము మరి యితర విషమజ్వరములను, కడుపులోప్లీహమును జ్వరగడ్డను తుదుచ్చును.
కేసరి కుటీరం
లిమిటెడ్
రాయపేట : మద్రాసు-14.
తెనుగుజిల్లాలకు, నైజాముకు ఏజంట్లు:
శ్రీ సీతారాం జనరల్ స్టోర్సు
బెజవాడ. సికింద్రాబాదు.

34 సంవత్సరముల అనుభవము గల
రెడ్డి అండ్ కో. (రిజిస్టర్డ్)
స్త్రీమేహచర్మరోగనిపుణులు
ఘ. బొబ్బి కగ్యారంటీజిత్స
కడిలాగు ఉతిలము
రెడ్డి అండ్ కో. గోపాలపురం
తూర్పు గోదావరి జిల్లా (తణుకు)

కర్నూలుకు నీళ్ల సప్లయి

మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం వివరాలు

కర్నూలు, ఏప్రిల్ 12: కర్నూలు నీటి సప్లయి అభివృద్ధి ప్రణాళికకు అయ్యే ఖర్చులో నాలుగవవంతు అనగా సుమారు యాభైవేల రూపాయలు పురపాలక సంఘం చేతన నిధినుంచి భరించాలనీ, మిగతా లక్షా డబ్బయివేల రూపాయలు అప్పుగా ఇవ్వమని ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకోవాలనీ ఆంధ్ర ప్రభుత్వం 1954 ఫిబ్రవరి 15వ తేదీన పురపాలక సంఘానికి తెలియచేసింది.

ఈమధ్య జరిగిన పురపాలకసంఘసమావేశంలో యీ విషయాన్ని పునః పరిశీలించారు. (సమావేశంలో చేయబడిన ప్రధాన తీర్మానం నిన్న ప్రకటించాము. మిగతా వివరాలు నేడు ప్రకటిస్తున్నాము.) మున్ముందు కర్నూలు నీటిసప్లయి ప్రణాళికను అభివృద్ధిచెయ్యడానికిగాను విశాఖపట్టణం మున్సిపాలిటీవద్దనుంచి మెకానికల్ ఫిల్టర్ యంత్రాలను తెచ్చుకోవలసిందిగా కూడా కర్నూలు పురపాలక సంఘానికి ప్రభుత్వం సూచించింది.

రోడ్లు మొదలయిన వాటికి సంబంధించిన అనేక ఇతర అభివృద్ధి కార్యక్రమాలను పురపాలక సంఘం కొనసాగించవలసి ఉన్నది. కనుక నీటి సప్లయి అభివృద్ధి ప్రణాళికకు అయ్యే ఖర్చులో నాలుగింటరి వంతులు గ్రాంటుగానూ, మిగతా ఒక వంతూ అప్పుగానూ యివ్వవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థించుతూ నేటి సమావేశంలో పురపాలక సంఘం తీర్మానించింది.

విశాఖపట్టణం పురపాలక సంఘం వద్దనున్న మెకానికల్ ఫిల్టర్ యంత్రాలు సక్రమస్థితిలో ఉంటే ప్రభుత్వమే తన సొంత ఖర్చులతో వాటిని కర్నూలు పురపాలక సంఘానికి పంపించవచ్చునని మనోతీర్మానంచేశారు.

ఇప్పుడు రోజుకు మొత్తం సుమారు 6 లక్షల గాలన్ల నీళ్ళు కర్నూలుకు సప్లయి అవుతున్నవి. 'ఎ', 'బి' తరగతుల జేరలకూ, రాజభవనానికి కలిసి రోజుకు సుమారు 65 వేల గాలన్లనీళ్ళు సప్లయి అవుతున్నవి. పట్టణంలోని బయళ్ళలో మొత్తం 177 పంపులున్నవి. ఇండ్లలో 1143 పంపులున్నవి. యీ పంపులద్వారా రోజుకు 525 వేల గాలన్ల కంటే ఎక్కువ నీళ్ళు సప్లయి చేయబడుతున్నవి. దీనికితోడు 2 లారీలలో కూడా నీళ్ళు సప్లయిచేస్తున్నారు. ఈలారీలలో ఒకదానిలో 750 గాలన్ల నీళ్ళుపడతవి. రెండవదానిలో అయిదు వందల గాలన్ల నీళ్లు పడతవి. పట్టణంలోని ఎనుపప్రాంతాలలో పీఠి లోయిలులేని ప్రాంతాలలో ఒక్కొక్క ప్రాంతానికి రోజుకు ఏడుసార్లు ఈలారీలలో ఒక్కొక్క దానిద్వారా నీళ్ళు సప్లయి చేస్తున్నారు.

పురాణపురకుల గృహనిర్మాణ సహకారసంఘానికి ప్రభుత్వం లోగడ మంజూరుచేసిన స్థలానికి రెండువైపులా 12 అడుగుల వెడల్పుగల ఆ స్థలాన్ని మంజూరుచేసే విషయం నేటి సమావేశంలో చర్చకు వచ్చింది.

బి. హనుమంతరావుగారుపాయింట్ ఆఫ్ ఆర్డరు తెలియచేస్తూ ఇలా అన్నారు: "క్వీన్సు పార్కులోని స్థలాన్ని మంజూరుచేసే విషయంలో తన వ్యతిరేకాభిప్రాయం తెలుపుతూ పురపాలకసంఘం ఇదివరకే తీర్మానం చేసింది. ఆ తీర్మానం చేసి ఇంకా మూడు నెలలు పూర్తికాలేదు. పురపాలకసంఘాల చట్టంలోని 8 వ సెక్షన్‌లోని 8 వ నిబంధన ప్రకారం, లోగడ చేసిన తీర్మానాలను మూడు నెలలు కాకముందే సవరించడమవుతుంది. కనుక ఇటువంటి విషయం చర్చించడానికి ప్రత్యేకసమావేశం యేర్పాటు చేయడం అవసరం. కనుక ఈ విషయాన్ని నేటి సమావేశంలో చర్చించడం క్రమవిరుద్ధం."

ఈ పాయింట్ ఆఫ్ ఆర్డరును డాక్టరు ఎ. కృష్ణారావుగారు వ్యతిరేకించారు. చైర్మన్ నరసింహారెడ్డిగారు పాయింట్ ఆఫ్ ఆర్డరును తోసివేశారు.

ఈ విషయంలో ఆర్థిక ఆసక్తి ఉన్నది. కనుక ఇందుకు సంబంధించిన చర్చలో పాల్గొనవద్దని బి. నరసింహయ్యశెట్టిగారిని చైర్మన్ కోరారు.

ఈ విషయంగురించి పురపాలక సంఘం న్యాయ సలహాదారు చెప్పిన సలహాతోపాటు యీ విషయాన్ని మరో సమావేశంలో పరిశీలించాలని ఎమ్. మల్లయ్యగారు తీర్మానం ప్రతిపాదించగా పి. హనుమంతరావుగారు బలపరిచారు. 12 మంది తీర్మానానికి అనుకూలంగానూ, ముగ్గురు వ్యతిరేకంగానూ వోటు చేయగా తీర్మానం నెగ్గింది.

ప్రధాన డైవర్షన్ నీటిపంపు గొట్టాలను వేయించినందుకైన ఖర్చులో మున్సిపాలిటికి చెల్లించబడిన ఈ విషయం పరిశీలించాలని మరో తీర్మానం చేశారు. ఈ వ్యవహారం గురించి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నవి.

క్వీన్సుపార్కులోని స్థలంలో హోటలు పెట్టుకొనడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఆ విషయం గురించి న్యాయ సలహాదారు చెప్పిన సలహాను పరిశీలించి ఈవిషయం గురించి చైర్మన్ నరసింహారెడ్డి, ఎమ్. మల్లయ్య, డా॥ ఎ. కృష్ణారావు, సి. రామిరెడ్డి, వి. ఎల్లయ్యచెట్టి, కె. తుక్కోజీరావుగారలు ప్రభుత్వంవద్దకు రాయబారం వెళ్ళాలని ఒక తీర్మానం చేశారు. ప్రభుత్వం ఆ స్థలాన్ని పురపాలక సంఘానికి విక్రయించినట్లు రుజువుచేసే పత్రాలేమీ లేవు. కనుక ప్రభుత్వం ఆ స్థలాన్ని తన ఇష్టం వచ్చినట్లు వినియోగించుకునే అధికారం వున్నది. కాబట్టి హైకోర్టులో 'రిట్' దాఖలు చేయతగ్గ విషయమేమీ ఇందులో లేదని న్యాయ సలహాదారు పురపాలక సంఘానికి సలహా చెప్పిన విషయం పాఠకులకు తెలిసినదే.

క్వీన్సు పార్కులో హోటలుపెట్టుకొనడానికి ప్రభుత్వం అనుమతించిన విషయం గురించి న్యాయసలహాదారు చెప్పిన సలహాలను పరిశీలించిన పిదప ఇలా తీర్మానించారు:

"క్వీన్సుపార్కు స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనంచేసుకొన్న తరువాతే పార్కును అభివృద్ధి చెయ్యడానికి పురపాలక సంఘానికి డబ్బు లభించగానే ఆస్థలాన్ని కవున్సిల్‌కు ఇస్తామని ప్రభుత్వంవారు తెలియచేశారు. అందుచేతనే ఆ స్థలంలో పురపాలక సంఘంవారు కట్టించిన ప్రహరీగోడ మొదలయినవాటిని తీసివేయవలసిందిగా ప్రభుత్వం పురపాలక సంఘాన్ని కోరలేదు. ఈ విషయం దృష్టిలో పెట్టుకొని గ్రాంట్లు, రుణాలు మొదలయిన వాటిద్వారా డబ్బు సేకరించే మార్గాలను పురపాలక సంఘం అన్వేషిస్తున్నది. ఆ స్థలంలో హోటళ్లు మరుగుదొడ్లు మొదలయినవి నిర్మించడానికి పైవేటు వ్యక్తులకు ప్రభుత్వంఅనుమతిస్తున్నందుకు విచారిస్తున్నాము."

పి. హనుమంతరావుగారు ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు.

చేనేత పనివారిపై పన్నులమినహాయింపు

స్థితిగలవారికే వర్తించదు
ప్రభుత్వఉత్తర్వు వివరణ

మీరాల, ఏప్రిల్ 18: చేనేతవారి వృత్తి, ఆస్థి, యింటిపన్నులు రద్దు చేస్తూ ప్రభుత్వం యిచ్చిన వివరణలో పంపిన వుత్తర్వును వివరిస్తూ తిరిగి పట్టణ మున్సిపల్ కమిషనరుకు యిలా ఆదేశం పంపింది:

"1953 సం॥ డిసెంబరు 28 వ తేదీన చేనేతపరిశ్రమనే ప్రధాన వృత్తిగా పెట్టుకుని ప్రస్తుత మాంద్యపరిస్థితిలో తీవ్రంగా దెబ్బతిన్నవారికే వర్తిస్తుంది. ఇతర వృత్తులుకూడా అవలంబిస్తూ యిర్లు, లేకధాములు సంపాదించిన వారికి యీ సౌకర్యం వర్తించదు. (నాటివిగాద అయివేజు వచ్చినా రాకపోయినా సరే) ప్రతివానివిషయం ఎగ్జిక్యూటివ్ అధికారులు శ్రద్ధగా విచారించి న్యాయమని తోచినవారికే సౌకర్యం వర్తింపజేయాలి.

తివాసీలు నేయడంవంటి లాభదాయక పరిశ్రమలను సాగిస్తున్నవారికి (చేనేతవారిలో) కూడా యీ సౌకర్యం వర్తించదు. చేనేతవస్త్రాల విక్రయదార్లకు కూడా యీ సౌకర్యం వుండదు.

చేనేతవృత్తిదార్లకే యీ సౌకర్యం వుద్దేశించి బడ్జినప్పటికీ, ఆర్థిక స్థితి దృష్ట్యా అవసరమైతే యితరులకు కూడా తగు అధికారుల సమ్మతితో స్థానికసంస్థలు యీ సౌకర్యం కలిగించవచ్చు.

అయితే యిలా పన్నుల మినహాయింపు సౌకర్యం యిస్తున్నందుకు ప్రభుత్వంనుంచి ఎట్టి పరిహారమూ స్థానికసంస్థలు కోరరాదు. ఎందువల్ల నంటే ప్రభుత్వానికంత బాధ్యతి వుందో స్థానికసంస్థలకూ అంతే వుంది వీరి విషయంలో. (స్వ. వి.)

ఖాదీ ఉత్పత్తి సంస్థలకు దనసహాయం

ఖాదీ, గ్రామోద్యోగ బోర్డుకు విజ్ఞప్తి

శ్రీకాకుళం, ఏప్రిలు 18: ఆంధ్రరాష్ట్ర (ధృవపత్రములు పొందిన) ఖాదీ ఉత్పత్తి సంస్థల మహాసభ ఈనెల 14-న విజయనగరంలో కానుకొండ్రివారి సత్రములో జరిగినది. శ్రీ మల్లిమడుగుల కోదండరామస్వామిగారు అధ్యక్షత వహించారు. అఖిలభారత ఖాదీ, గ్రామోద్యోగబోర్డు పరిపాలనకు సంబంధించిన యితర తీర్మానములతోపాటు ఈ దిగువ తీర్మానములుకూడ ఏకగ్రీవముగా ఆమోదించారు.

ప్రస్తుతం ఆంధ్రదేశములో నడుచున్న ధృవపత్ర సంస్థలు స్వల్పమూలధనములతో స్థాపింపబడిన సార్వజనిక సంస్థలగుటచేతనున్నూ, స్థానికమైనటువంటి నిర్వహణాను ప్రోత్సహించే ఉద్దేశ్యముతో స్థాపింపబడిన దగుటచేతను, ఖాదీయొక్క మూలమే వికేంద్రీకరణ సిద్ధాంతమగుటచేతను, యిట్టి సంస్థలకు వారివారి కార్యక్షేత్రములలో పూర్తిగా పనిచేయుటకు సామర్థ్యత కలుగచేయుటఅవసరమగుటచేతనుఅఖిలభారత ఖాదీ గ్రామోద్యోగబోర్డువారిని ఈ సంస్థలకు అవసరమైన పెట్టుబడి సహాయము చేయవలసినదిగా కోరుతూ సభవారు తీర్మానించారు.

ఖద్దరు ఉద్యమముతోపాటు మహాత్మా గాంధీగారినిర్మాణ కార్యక్రమములోని ఇతర విషయములనుకూడ అమలుపరచవలసినదిగా ధృవపత్రసంస్థలవారిని సభవారు హెచ్చరించారు.

పై తీర్మానములనుఖాదీబోర్డువారికి, అందుకు సంబంధించిన సంస్థలకు పత్రికలకు పంపుటకుగాను, అందుపైని ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుటకు గాను శ్రీ పూడిపెద్ది సుబ్బారావుగారికి అధికార మివ్వడమైనది.

నెల్లూరు జిల్లాలోని మడుకశిర తాలూకా పూర్తిగా తెలుగుప్రాంతమేనని, దానిని మైసూరులో చేర్చుటకు వీలులేదని ప్రకటిస్తూ నేడు కోడూరులో జరిగిన హిందూపురం తాలూకా, రాజకీయ, సరిహద్దు ప్రాంతీయ ప్రజల సమావేశంలో తీర్మానించారు.

మడుకశిర కన్నడప్రాంతమని ప్రచారం చేస్తు, దానిని మైసూరులో చేర్చాలని కన్నడులు చేసే ప్రయత్నాలను తీవ్రంగా ప్రతిఘటించి తీరెదమని సభవారు హెచ్చరించారు.

ఈ మహాసభలో పాల్గొన్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు, యిప్పటి ఆంధ్రరాష్ట్రాన్ని చెక్కుచెదరనీయకుండా కాపాడడమేగాక, యిరుగుపొరుగు రాష్ట్రాలలో ఉండిపోయిన తెలుగుప్రాంతాలను ఆంధ్రరాష్ట్రంలో చేర్చుటకు ప్రభుత్వం శాయశక్తులా కృషిచేస్తుందని హామీ యిచ్చారు.

ఈ మహాసభకు, రాష్ట్రశాసనసభ కాంగ్రెసుపార్టీ కార్యదర్శి వెంకట సుబ్బారెడ్డిగారు అధ్యక్షత వహించారు.

మంత్రులు సంజీవయ్య, సంజీవరెడ్డి గారలు, ఉదయం కర్నూలు నుంచి కారులో వచ్చారు. కల్లూరు సుబ్బారావు ప్రభృతులు వారికి స్వాగతమిచ్చారు.

సేవామందిరం విద్యార్థులు మంత్రులకు గౌరవవందనం సమర్పించారు. కొల్లూరు సుబ్బారావుగారు జాతీయ పతాక ప్రతిష్ఠించి, తరువాత మంత్రులను సభికులకు ఎరుక పరచారు. ఆహ్వానసంఘాధ్యక్షుడు శ్రీ ఎల్. వెంకటరమణప్పగారు, మంత్రులకు, సభికులకు స్వాగతంచెబుతూ, యీ మహాసభ జరుపుటలో ఉద్దేశ్యం, సభను కోడూరుగ్రామం లోనే యేర్పాటు చేయుటకు గల కారణాలను వివరించారు.

రాష్ట్రప్రభుత్వ ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ సంజీవయ్యగారు, మహాసభను ప్రారంభిస్తూ, ప్రజలు రాజకీయంగా నైతిక స్వవంతులై, స్వాతంత్ర్య ప్రాప్తికారణంగా తమపైబడిన గురుతరబాధ్యతలను గుర్తెరుగవలెనని, దేశంసౌభాగ్యవంతం కావలెనంటే, వయోజనవిద్య చాలాఅవసరమని హెచ్చరించారు.

వ్యావసాయికంగా పారిశ్రామికంగా దేశాన్ని అభివృద్ధి చేయగలగాలంటేఎండోడబ్బు కావాలి. ప్రాజెక్టులువగైరాలు ప్రజాభ్యుదయానికి ముఖ్యం. ఇందుకు ప్రభుత్వం అత్యధికంగా శ్రద్ధవహించి పనిచేస్తున్నది ప్రజలు, స్వీయఅభ్యుదయ ప్రణాళికలు జయప్రదంగా అమలు జరుగుటకు ప్రభుత్వంతో సహకరిస్తూ, ఇతరదేశాలతో సమంగా అభ్యుదయ పథంలో పురోగమించాలి" అని సంజీవయ్యగారు విజ్ఞప్తిచేశారు.

తరువాత, రాష్ట్రఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ప్రసంగిస్తూ మద్యపాన నిషేధాన్ని గట్టిగాసమర్థించారు. మద్యపాన నిషేధాన్ని రద్దుచేయుటకు కాంగ్రెసు సనేమీ వొప్పకోదని, 30 ఏళ్లుగా మద్యనిషేధం అభిలషించిన కాంగ్రెసు నేడుదానిని తొలగించుటకు అంగీకరిస్తుందనుకోవడం పిచ్చితనమని, అవసరమైన కాంగ్రెసువారు ప్రభుత్వంనుంచి బైదొలగడానికి సిద్ధమని హెచ్చరించారు.

మద్యనిషేధాన్ని జయప్రదమొనర్చుటకు కావలసిన కఠినచర్యలు తీసుకోవాలని అన్నారు.

మద్యనిషేధం రద్దుచేసి, తద్వారా లభించేడబ్బును అభివృద్ధి ప్రణాళికలకు వినియోగించాలనే సూచనన్యాయసూత్రాలకు, సైతికధర్మానికి విరుద్ధం. ప్రజలు అభివృద్ధిప్రణాళికలు సాఫీగా అమలుజరుగుటకు అవసరమైన డబ్బు సమకూర్చేందుకు యిప్పటికన్నా యెక్కువ పన్నులు చెల్లించడానికి అంగీకరించాలి. అంతేగాని త్రాగుడు దురాచారాన్ని తిరిగి అమలుపెట్టమని కోరరాదు" అని సంజీవరెడ్డిగారన్నారు.

మడుకశిరతాలూకాను మైసూరులో చేర్చాలని కొందరు కన్నడిగులు కోరడం, ఆకోర్కను స్థానికప్రజలు ప్రతిఘటిస్తుండడం, ప్రస్తావించి ఇప్పటున్న ఆంధ్రరాష్ట్రమును, చెక్కుచెదరకుండా కాపాడుటకు ప్రభుత్వం శాయశక్తులా కృషిచేస్తుంది. అంతేగాదు ఇతరరాష్ట్రాలలో ఉండిపోయిన తెలుగుప్రాంతాలను, ఆంధ్రరాష్ట్రములో చేర్చుటకు అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకొంటుంది. ఈ విషయంపై రాష్ట్రప్రభుత్వం ఉన్నతాధికారసంఘానికి నివేదిక సమర్పిస్తుంది. అని ఉపముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

మడకశిర తాలూకా పూర్తిగా తెలుగుప్రాంతమే

కన్నడిగుల ప్రయత్నాలను ప్రతిఘటించుటకు స్థానికప్రజల నిశ్చయం

ఆంధ్రరాష్ట్రాన్ని చెక్కుచెదరనీయమని ఉపముఖ్యమంత్రి హామీ

(స్వకీయ విశేషము)

హిందూపురం, ఏప్రిల్ 19: అనంతపురంజిల్లాలోని మడకశిర తాలూకా పూర్తిగా తెలుగుప్రాంతమేనని, దానిని మైసూరులో చేర్చుటకు వీలులేదని ప్రకటిస్తూ నేడు కోడూరులో జరిగిన హిందూపురం తాలూకా, రాజకీయ, సరిహద్దు ప్రాంతీయ ప్రజల సమావేశంలో తీర్మానించారు.

మడకశిర కన్నడప్రాంతమని ప్రచారంచేస్తు, దానిని మైసూరులో చేర్చాలని కన్నడులు చేసే ప్రయత్నాలను తీవ్రంగా ప్రతిఘటించి తీరెదమని సభవారు హెచ్చరించారు.

ఈ మహాసభలో పాల్గొన్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు, యిప్పటి ఆంధ్రరాష్ట్రాన్ని చెక్కుచెదరనీయకుండా కాపాడడమేగాక, యిరుగుపొరుగు రాష్ట్రాలలో ఉండిపోయిన తెలుగుప్రాంతాలను ఆంధ్రరాష్ట్రంలో చేర్చుటకు ప్రభుత్వం శాయశక్తులా కృషిచేస్తుందని హామీయిచ్చారు.

ఈ మహాసభకు, రాష్ట్రశాసనసభ కాంగ్రెసుపార్టీ కార్యదర్శి వెంకట సుబ్బారెడ్డిగారు అధ్యక్షత వహించారు.

మంత్రులు సంజీవయ్య, సంజీవరెడ్డి గారలు, ఉదయం కర్నూలు నుంచి కారులో వచ్చారు. కల్లూరు సుబ్బారావు ప్రభృతులు వారికి స్వాగతమిచ్చారు.

సేవామందిరం విద్యార్థులు మంత్రులకు గౌరవవందనం సమర్పించారు. కొల్లూరు సుబ్బారావుగారు జాతీయపతాక ప్రతిష్ఠించి, తరువాత మంత్రులను సభికులకు ఎరుకపరచారు. ఆహ్వానసంఘాధ్యక్షుడు శ్రీ ఎల్. వెంకటరమణప్పగారు, మంత్రులకు, సభికులకు స్వాగతంచెబుతూ, యీ మహాసభ జరుపుటలో ఉద్దేశ్యం, సభను కోడూరుగ్రామం లోనే యేర్పాటు చేయుటకు గల కారణాలను వివరించారు.

రాష్ట్రప్రభుత్వ ఆరోగ్యశాఖామంత్రి శ్రీ సంజీవయ్యగారు, మహాసభను ప్రారంభిస్తూ, ప్రజలు రాజకీయంగా నైతిక స్వవంతులై, స్వాతంత్ర్య ప్రాప్తికారణంగా తమపైబడిన గురుతరబాధ్యతలను గుర్తెరుగవలెనని, దేశంసౌభాగ్యవంతం కావలెనంటే, వయోజనవిద్య చాలాఅవసరమని హెచ్చరించారు.

వ్యావసాయికంగా పారిశ్రామికంగా దేశాన్ని అభివృద్ధి చేయగలగాలంటేఎండోడబ్బు కావాలి. ప్రాజెక్టులువగైరాలు ప్రజాభ్యుదయానికి ముఖ్యం. ఇందుకు ప్రభుత్వం అత్యధికంగా శ్రద్ధవహించి పనిచేస్తున్నది ప్రజలు, స్వీయఅభ్యుదయ ప్రణాళికలు జయప్రదంగా అమలు జరుగుటకు ప్రభుత్వంతో సహకరిస్తూ, ఇతరదేశాలతో సమంగా అభ్యుదయ పథంలో పురోగమించాలి" అని సంజీవయ్యగారు విజ్ఞప్తిచేశారు.

తరువాత, రాష్ట్రఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ప్రసంగిస్తూ మద్యపాన నిషేధాన్ని గట్టిగాసమర్థించారు. మద్యపాన నిషేధాన్ని రద్దుచేయుటకు కాంగ్రెసు సనేమీ వొప్పకోదని, 30 ఏళ్లుగా మద్యనిషేధం అభిలషించిన కాంగ్రెసు నేడుదానిని తొలగించుటకు అంగీకరిస్తుందనుకోవడం పిచ్చితనమని, అవసరమైన కాంగ్రెసువారు ప్రభుత్వంనుంచి బైదొలగడానికి సిద్ధమని హెచ్చరించారు.

మద్యనిషేధాన్ని జయప్రదమొనర్చుటకు కావలసిన కఠినచర్యలు తీసుకోవాలని అన్నారు.

మద్యనిషేధం రద్దుచేసి, తద్వారా లభించేడబ్బును అభివృద్ధి ప్రణాళికలకు వినియోగించాలనే సూచనన్యాయసూత్రాలకు, సైతికధర్మానికి విరుద్ధం. ప్రజలు అభివృద్ధిప్రణాళికలు సాఫీగా అమలుజరుగుటకు అవసరమైన డబ్బు సమకూర్చేందుకు యిప్పటికన్నా యెక్కువ పన్నులు చెల్లించడానికి అంగీకరించాలి. అంతేగాని త్రాగుడు దురాచారాన్ని తిరిగి అమలుపెట్టమని కోరరాదు" అని సంజీవరెడ్డిగారన్నారు.

మడకశిరతాలూకాను మైసూరులో చేర్చాలని కొందరు కన్నడిగులు కోరడం, ఆకోర్కను స్థానికప్రజలు ప్రతిఘటిస్తుండడం, ప్రస్తావించి ఇప్పటున్న ఆంధ్రరాష్ట్రమును, చెక్కుచెదరకుండా కాపాడుటకు ప్రభుత్వం శాయశక్తులా కృషిచేస్తుంది. అంతేగాదు ఇతరరాష్ట్రాలలో ఉండిపోయిన తెలుగుప్రాంతాలను, ఆంధ్రరాష్ట్రములో చేర్చుటకు అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకొంటుంది. ఈ విషయంపై రాష్ట్రప్రభుత్వం ఉన్నతాధికారసంఘానికి నివేదిక సమర్పిస్తుంది. అని ఉపముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

ఆంధ్రదేశపు దక్షిణ సరిహద్దులు

ప్రదేశకాంగ్రెసు ఉపసంఘం వారిచే విషయ సేకరణ

చిత్తూరు, ఏప్రిల్ 18: ఆంధ్రరాష్ట్ర సరిహద్దు విషయాలను పరిశీలించి తెలుసుకొని ఉన్నతాధికార సంఘమునకు సమగ్రనివేదికను సమర్పించుటకై ఆంధ్రప్రదేశకాంగ్రెసుసంఘం వారిచే నియమింపబడిన ప్రదేశకాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ కళా వెంకటరావుగారు ప్రదేశకాంగ్రెసు సహాయకార్యదర్శి శ్రీ పార్థసారథిగారితో కలసి మొన్న చెంగల్పట్టుజిల్లాలోని పొన్నేరి, తిరువళ్ళూరుతాలూకాలలో పర్యటించి నిన్న చిత్తూరుజిల్లా తిరుత్తణికి వచ్చారు. అక్కడ దక్షిణ సరిహద్దు సంఘంవారితో సంప్రతించి విషయ సేకరణలో తగు సూచనలనిచ్చి యీ యుదయం చిత్తూరుకు వచ్చారు.

శ్రీ కె. వరదాచార్లుగారు, శ్రీ డి. శ్రీనివాసఅయ్యంగారు, చిత్తూరు తాలూకా దక్షిణసరిహద్దు సంఘాధ్యక్షులు శ్రీ కె. సి. వెంకటరాజుగారు శ్రీ రాజశేఖరరెడ్డి, టి. కె. టి. తాతాచార్లు శ్రీ ఆర్. బి. సుదర్శనవర్మ ఎమ్. ఎల్. ఏ. గారు శ్రీ విశ్వేశ్వరాధం ప్రభృతులు ట్రావెలర్స్ బంగళాబద్ద శ్రీ వెంకటరావుగారికి స్వాగతమిచ్చారు.

శ్రీ వెంకటరావుగారు అచ్చట సమావేశమైన ప్రముఖులతో సరిహద్దుల విషయమై సమగ్రంగా చర్చించి కమిటీలు సేకరించవలసిన ఆధారములను గూర్చి వివరముగా తెలిపారు.

తర్వాత వీరి రాక సందర్భమున ఏర్పాటు చేయబడిన జిల్లాకాంగ్రెసు కార్యవర్గసంఘ సభలో పాల్గొన్న కార్యవర్గ సభ్యులకున్ను తదితరులకున్ను సరిహద్దుల విషయమై సేకరించవలసిన అంశములను గూర్చి అవలంబింపవలసిన పద్ధతులను గూర్చి తగు సలహా లిచ్చారు.

పిమ్మట శ్రీ పార్థసారథిగారు జిల్లాలో కాంగ్రెసును పటిష్టంచేయుటకై తగు విధానములను సభ్యులకు బోధించారు. సాయంత్రం పైగా కుప్పమునకు వెళ్ళారు.

కమిషన్‌కు నివేదిక సమర్పించే గడువు

విశాలాంధ్ర మహాసభకు కమిషన్ ప్రత్యేక సౌకర్యం

విజయవాడ, ఏప్రిల్ 19: రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణసంఘ కార్యదర్శి, విశాలాంధ్రమహాసభ అధ్యక్షులు శ్రీ కాళేశ్వర్రావుగారికొక లేఖ వ్రాస్తూ విశాలాంధ్రమహాసభవారు తమ నివేదికను ఏప్రిలు 24 లోగాకాక ప్రత్యేక సందర్భంగా మే 25 లోగా సమర్పించవచ్చునని తెలిపారు. నివేదికక్లుప్తంగా వుండగలదని ఆశిస్తున్నామని కూడా చేర్కొన్నారు.

వీలైనన్ని వివరాలు సాధ్యమైనంత త్వరలో సేకరించాలని కమిషను వుద్దేశిస్తున్నదనీ, అలాఅయితే అవసరమైన పరిశీలనలు, విచారణలు జరుపుటకు పని ప్రారంభించుటకు వీలుకలుగుతుందనీ తెలిపారు. (స్వ. వి.)

'కవితావిశారద' బిరుద ప్రదానం

యడ్లపల్లి, ఏప్రిల్ 18: ఉభయభాషా ప్రవీణ, శ్రీ ముక్కామల రాఘవయ్యగారికి కవిబ్రహ్మ సాహిత్యమండలివారు "కవితావిశారద" అను బిరుదము నొసంగి సన్మానించారు. సన్మానసభ ఎడ్లపల్లి స్థానికోన్నత పాఠశాలయందు యీనెల 9 వ తేదీన శ్రీ జి. జాషువాగారు అధ్యక్షతన జరిగినది. సుధీమత్ర, శ్రీ జంపాల వెంకట నృసింహముగారు సభను ప్రారంభించారు. కవిరాజు, కొండవీటి వేంకట కవి, శ్రీ కొల్లా శ్రీకృష్ణారావు, విమర్శకాగ్రేసర శ్రీ కొత్త భావయ్యచౌదరి మున్నగువారు రాఘవయ్యగారి ప్రతిభ విశేషాలను గురించి ఉపన్యసించారు. కవిబ్రహ్మ సాహిత్యమండలి అధ్యక్షులు శ్రీ కొండవీటి వేంకటకవిగారు రాఘవయ్య కవిగారికి "కవితా విశారద" అను బిరుదము నొసంగి రు. 116/- బహూకరించి పండితశాలువ, ఖద్దరు ధోవతులతో సత్కరించారు. ఎడ్లపల్లి పంచాయతీబోర్డు అధ్యక్షులు శ్రీమన్నె సత్యనారాయణగారు కవిగారి గ్రంథముద్రణకు రు 200/-లొసంగి సత్కరించారు. ప్రధ

ఆంధ్ర బ్యాంకు, లిమిటెడ్.

మచిలీపట్టణము

ది 18-4-1954 వ తేదీన జరిగిన బ్యాంకుయొక్క 30 వ వార్షిక సాధారణ సమావేశ సందర్భమున బోర్డు ఆఫ్ డైరెక్టర్సుకు అధ్యక్షులయిన జడ్జాతుల్ అల్రాన్ శ్రీమంతు రాజా యార్లగడ్డ శివరామప్రసాద్ బహద్దూర్, చల్లపల్లి జమీందారుగారిచ్చిన ఉపన్యాసము.

మహాశయులారా!

మన ముప్పదవ వార్షిక సమావేశానికి వచ్చిన మీకందరకు నా హృదయపూర్వక స్వాగతము. 1953 సాలుపరి లెక్కలు మీ కిదివరకే అందచేయబడినవి. వాటిని ఆమోదించవలసిందిగా కోరేముందు కొన్ని ముఖ్యవిషయాలు సంగ్రహంగా ముచ్చటిస్తాను.

2. మీ డైరెక్టర్లలో నొకరైన శ్రీ కాకర్ల మూడి సుబ్బారావు నాయుడుగారు గతి జూన్ నెలలో ఆకస్మిక మరణము పొందిన విషయము మీకు తెల్పుటకు విచారించుచున్నాను. ఇందు వలన అమూల్యమైన ఆయన సాహచర్యము మేము కోలుపోయినాము.

3. దేశంయొక్క సమాజ సంపద వృద్ధి పరచడం ద్వారా, ప్రజల జీవన ప్రమాణం పెంపొందించడానికై తయారు చేయబడిన పంచవర్ష ప్రణాళిక, ఇటీవల తీవ్రతరం కాజొచ్చిన నిర్వ్యాపారత్వ సమస్య నెదుర్కొడానికిగాను తగు రీతిగా సవరించబడింది. మొత్తం ప్రణాళికకు అంచనా వేయబడ్డ రు. 2,200 కోట్లలోనూ ఇప్పటికే మొదటి మూడు సంవత్సరాల్లోనూ ఖర్చయినది సమారు రు. 945 కోట్లు. అర్థిక విధానంలో మన భారత ప్రభుత్వం మిశ్రమ అర్థిక విధానము (Mixed Economy) అవలంభిస్తున్న సంగతి మీకు తెలిసినదే. ఈ పద్ధతిలో, ప్రజలకు పుష్కలంగ అన్నం, బట్ట, వసతి సమకూర్చగల శ్రేయోరాజ్య నిర్మాణానికిగాను, ప్రభుత్వ సంస్థలతోపాటు ప్రయివేటు సంస్థలు కూడా తగు కృషి చేసే అవకాశం కల్పించబడివుంది. కాని, ప్రయివేటు సంస్థలు తమ విధిని నిర్వర్తించగల స్థితికి ఇంకా రాలేదు. ఈ విషయంలో తగు సిఫారసులు చేయడానికై భారత ప్రభుత్వం, ప్రసిద్ధులైన బ్యాంకర్ల తోను పరిశ్రమాధి నేతలతోనున్న, [illegible] కమిటీ, అనే దానిని నియమించి త్వరలోనే వారి నివేదిక బయట పడింది.

4. వస్తూత్పత్తి వివిధ రంగాలలో బాగానే కొనసాగుతోంది. కాని, మన కేంద్ర అర్థికమంత్రి నుడివినట్లు ప్రజల చేతుల్లో డబ్బు ఇంకా కొంత ఎక్కువగా అడిచేతప్పి ఈ ఉత్పత్తి ఇలా జరిగింది. మార్కెటులో ఇదివరకు అమ్ముకం దార్లది పైచేయిగా ఉండేది. ఇప్పుడు కొనుగోలు దార్లది పైచేయి అయింది. ఈ పరిస్థితిలో ఉత్పత్తి పెంచి, హెచ్చుతూ ఖర్చులు తగ్గే విధంగా, అర్థిక వ్యవస్థలో కొన్ని పరివర్తనలు చేయవలసిన అవసరం ఉంది. అర్థికమంత్రి తన బడ్జెటు ఉపన్యాసంలో, 'డెఫిసిట్ ఫైనాన్సును గూర్చి' ప్రస్తావించారు. ఈ విధానంలో ప్రమాదం ఏమంత లేదనీ ఇక్కడ కంటె రిస్కే పనుకై ఇది దొర్లుకొని పోవడం చేయగలదని చెప్పవచ్చు. ధరలలో తీవ్రమైన మార్పులు వచ్చి దేశంలోని అర్థిక వ్యవస్థ అట్టిట్టు కాకుండేటంతవరకూ ఈ డిఫెసిట్ ఫైనాన్సింగు మంచిదే.

5. దేశంలోని పన్నుల విధానాన్ని పరిశీలించడానికై ఒక కమిషనును భారత ప్రభుత్వం నియమించి వుంది. ఈ సంవత్సరాంతంలోగా వారి నివేదిక బయటపడాలి. పన్నులచేట్లు ప్రస్తుతం చాల ఎక్కువగా ఉన్నాయి. ఏ పన్నుల విధానమైనా ఆస్తిపాస్తులలో అసమానత్వాన్ని తగ్గించుకొంటూ రావడంతో పాటు, నిలువదేలిన డబ్బులో కొంత దేశం యొక్క అభివృద్ధికై తిరిగి పెట్టుబడుల రూపంలోకి మారే అవకాశం కల్పించేదిగా కూడ ఉండాలి. కమిషను నివేదిక ఎందుకు చక్కని పరిష్కారమార్గం సూచించగలదని ఆశిస్తున్నాను.

6. ఇండస్ట్రియల్ డెవలప్మెంటు కార్పొరేషను అనేదానిని భారతప్రభుత్వం నెలకొల్పబోతోంది. నిధులపైన పెట్టుబడులూ, సాధారణమూ కావలసి వున్న పెద్దపెద్ద స్కీములను ప్రయివేటు సంస్థలు తలపెట్టకుండా వున్నాటిని, తలకెట్టి నిర్వహించడం ఈ కార్పొరేషను ముఖ్యలక్ష్యం. ఈ పరిశ్రమలను నిర్వహించగల తావుతు ప్రయివేటు సంస్థలకు కలిగినప్పుడు, క్రమేణా వీటిని ప్రయివేటు సంస్థలకు అప్పగించడం జరుగుతుంది. ఇది ఈ స్కీములలోని ఒక ప్రధాన విశేషం. ఇదిగాక, ఈ కార్పొరేషను, మార్కెటులో కొనుగోలుదార్లది పైచేయిగా వుండే పరిస్థితులను తట్టుకోడానికి ప్రయివేటు సంస్థలకు అడ్డోచిలంగా సహాయపడుతుంది. ప్రయివేటు సంస్థలలో పెట్టుబడులకు డబ్బు బ్రోసపడడం కష్టతరమవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, పెట్టు సంస్థలకానికి చాలా అవసరం.

7. ఆంధ్రరాష్ట్రం మన ప్రధానిచే అక్టోబరు 1 వ తేదీన అవిష్కరించబడింది. వ్యవసాయ ప్రధానమైన యీ రాష్ట్రంయొక్క సహజసంపదను అభివృద్ధి పరచడానికి, వెంటనే ఒక అర్థిక సమీక్షను జరిపించవలసివుంది. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఈ సమస్యలను పరిశీలించి తగిన రీతిగా వాటిని పరిష్కరించగల్గును గాక యని ఆశిస్తున్నాను. నేడు తలపెట్టబడుతూన్న ఆయా ఇరిగేషను స్కీములన్నీ క్రమేణా కొంత కాలానికి పూర్తికాగలవు. రాష్ట్రంలోని వాపారపు పంటలూ, ఆహారపు పంటలూ అప్పుడింకా బాగా అభివృద్ధినొంది, మన రాష్ట్రం భారతదేశంలోని ఇతర సుసంపన్న రాష్ట్రాలతో సమానంగా పురోగమించగలదు.

8. బ్యాంకింగు మన రాష్ట్రంలో ఇంకా పూర్తిగా అభివృద్ధి చెందలేదు. పంటదినుసుల ధరలు పెరిగిన కారణం చేత, ఇటీవల పట్టణప్రాంతాల్లోకంటె పల్లెప్రాంతాల్లో ఆదాయాభివృద్ధి ఎక్కువయింది. కనుక, పల్లెప్రాంతాలలోని నిల్వలను ఎక్కువగా రాబట్టి, ఆ డబ్బును పరిశ్రమలు, వర్తకవాణిజ్యాలు, వ్యవసాయం వీటి అభివృద్ధికి వినియోగించవలసివుంది. మన బ్యాంకుకు ఇప్పుడు రాష్ట్రంలోని ప్రధాన నగరాలన్నింటిలోనూ ఆఫీసులున్నాయి. వెనుకబడిన ప్రాంతాల్లోకి కూడా బ్యాంకింగు అలవాటును వ్యాపింపజేసే, ప్రజల ఆర్థికాభివృద్ధి కార్యక్రమంలో తన విధినిగూడ తాను నిర్వర్తించడానికి బ్యాంకు ఇంకా ఏమిచేస్తే బాగుంటుంది, అని మీ డైరెక్టర్లిప్పుడు శ్రద్ధగా ఆలోచిస్తున్నారు.

9. ఇక మీకు సమర్పించిన సాలు పరి లెక్కల సంగతి. బ్యాంకు ఈ (1953) సంవత్సరంలో సర్వతోముఖాభివృద్ధి చెందింది. డిపాజిట్లు రు. 4.67 కోట్లనుండి రు. 5.39 కోట్లకు పెరిగాయి. అనగా దాదాపు 15.4% పెరుగుదల. షెడ్యూల్డు బ్యాంకుల డిపాజిట్లు 1953 లో ఎట్టి పెరుగుదలా లేకుండ యీ స్థితిలోనే వుండిపోయిన సంగతి గమనించదగ్గది. ఇక పోతే, మొత్తం డిపాజిట్లలో, రొక్కము, బ్యాంకు బ్యాలెన్సులు, ఇన్వెస్టుమెంటులు—వీటి నిష్పత్తి 53.3% గా వున్నది. ఇది చాలా తృప్తికరమైన పరిస్థితి.

10. బ్యాంకు ఇన్వెస్టుమెంట్లలో 99.1% ఇన్వెస్టుమెంట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సెక్యూరిటీల రూపంలో ఉన్నవి. వీటిలో 92.2% ఇన్వెస్టుమెంట్లు 10 సంవత్సరాలలోపునవూ, తిక్కనవి 10-15 సంవత్సరాలలోను పరిపక్వమౌతాయి. 1953 ఆఖరుకు ఈ సెక్యూరిటీల రిడెంప్షన్ వాల్యూ బుక్కు వాల్యూకంటె రు. 44,875-3-8 లు ఎక్కువ.

11. ఈ సంవత్సరంలో వచ్చిన లాభాన్ని బట్టి, ఆఫీసు సిబ్బందికి ఒక నెల జీతం బోనసుగా ఇవ్వబడింది. మన సిబ్బంది ఖర్చు మొత్తం ఆదాయంలో 38.9% కు మించలేదు. 1952 లో షెడ్యూల్డు బ్యాంకుల సిబ్బంది ఖర్చు, సగటున 37.4% నిష్పత్తిలో ఉన్న సంగతి గమనించ దగ్గది. ఖర్చు లెక్కకైనకొద్దీ ఆదాయం వృద్ధి చేయడానికి మీ డైరెక్టరులు సర్వవిధాలా పాటుపడుతున్నారు.

12. ఇక ముగిస్తాను. బోర్డులోని నా తోడి డైరెక్టరులు తమ అమూల్యమైన సలహాలను అందిస్తూ నా కెంతో తోడ్పడుతున్నారు. ఆఫీసు సిబ్బంది ఎంతో ఉత్సాహంతోనూ సమర్థతతోనూ తమ విధులను చక్కగా నిర్వర్తిస్తూ బ్యాంకు అభివృద్ధికి తోడ్పడుతోంది. వారికి నా కృతజ్ఞతాభివందనములు.

13. కడిటు చేయబడి మీకు సమర్పించబడిన సాలుపరిలెక్కలను ఆమోదించ వలసిందని కోరుతున్నాను.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No.7, Thambu Chetty St. Madras.

రామపాదసాగర్, శబరి ప్రాజెక్టులు

నిర్మాణావకాశములను గురించి చీఫ్ ఇంజనీర్ పరిశీలన

భద్రాచలం, ఏప్రిల్ 20: ఆంధ్ర ప్రభుత్వ చీఫ్ ఇంజనీరు (ఇరిగేషన్) శ్రీ ఎల్. వెంకటకృష్ణయ్యగారూ, గవర్నమెంటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ ఎన్. వి. చలపతిరావు, గవర్నమెంటు సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ పిల్లి రాజమండ్రి అసిస్టెంటు ఇంజనీరు మహమ్మద్ అమీరీ గారలను, వెంట పెట్టుకొని, రామపాదసాగర్, శబరి, మరో రెండు చిన్న ప్రాజెక్టుల నిర్మాణావకాశాలను పరిశీలించేందుకు ఏజెన్సీప్రాంతంలో పర్యటిస్తూ యిక్కడికివచ్చారు. వీరు జన్మగూడెం అనకట్ట, చూచారు. పర్ణశాలవద్ద గోదావరినదిబడ్డు కోతిగూడా వీరు చూచారు.

కేంద్రప్రభుత్వంతో సంప్రదింపులు ముగించుకొని వీరు ఢిల్లీనుంచి సరాసరి యీ ప్రాంతానికి వచ్చినట్లు తెలుస్తున్నది. శబరి ప్రాజెక్టు త్వరలోనే అమలులోకి రావచ్చునని గూడా తెలుస్తున్నది. (స్వ. వి.)

115 డిగ్రీల ఉష్ణోగ్రత

భద్రాచలం, ఏప్రిల్ 20: ఇక్కడ ఎండలు, వడగాడ్పులు చాలా భయానకంగా ఉన్నవి. 4 రోజుల నుంచి గాలి దుమారాలు గూడా ఉధృతంగా ఉన్నవి. ఇవాళ ఉష్ణోగ్రత 115 డిగ్రీల దాకా ఉన్నది. 11 గంటల దాటిన తర్వాత సాయంత్రం 7 గం॥ ల దాకా వీధులలో జనసంచారం ఉండడంలేదు.

తూర్పు గోదావరిజిల్లా వస్తు పారిశ్రామిక ప్రదర్శనశాల (రాజమండ్రి) ఆవరణలో రాజమండ్రి పంచాయితీ యూనియన్‌వారు ఏర్పాటు చేసిన ప్రదర్శనంలో పాల్గొన్న కె. లింగరాజు, జిల్లా కలెక్టర్ హ. సాంబమూర్తి, కొకరపర్తి భాస్కరరావు, నెస్నేటి సత్యనారాయణ, రెబ్బప్రగడ రామబ్రహ్మంగార్లు.



ఆంధ్రదేశపు అటవీ సంపద వస్తుప్రదర్శనం తూర్పుగోదావరి ఉత్తర డివిజన్ ఉద్యోగి శేషగిరిరావు నాయుడుగారిచే రాజమండ్రిలో ఏర్పాటు చేయబడి నప్పటి దృశ్యం.



నూరూరుతెలూకా కోట గ్రామంలో నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డిగారిచే స్థాపించబడిన నేతాజీ హరిజనబాలుర వసతిగృహ వార్షికోత్సవం సారంగం గున్నయ్య నాయుడుగారి అధ్యక్షతన జరిగినప్పటి దృశ్యం.

ఆంధ్ర సంపత్ ప్రభుత్వ జాతీయోత్సవం ఇటీవల గుంటూరులో జరిగినప్పుడు పాల్గొన్న ఆస్థానకవి శ్రీ వాడపల్లి శేషశాస్త్రి ప్రభృతులు.

పారిశ్రామిక పెట్టుబడి సంస్థ పునర్వ్యవస్థీకరణ

ఉపసంఘ సూచనలకు ప్రభుత్వామోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: పారిశ్రామిక పెట్టుబడి సంస్థకు గౌరవాధ్యక్షుడి బదులు జీతంయిచ్చి అధ్యక్షుడిని నియమించాలని, యీ సంస్థ విషయమయి పరిశీలనలు జరిపిన ప్రత్యేక సంఘం వారు సిఫారసు చేశారు. ఈ సిఫారసులను కేంద్ర ప్రభుత్వంవారు సూత్రప్రాయంగా ఆమోదించారు.

ఈ మార్పు జరగాలంటే పారిశ్రామిక పెట్టుబడిసంస్థ చట్టంలో సవరణ లేవలసి వివుంటుంది. ఈ సవరణ బిల్లును పార్లమెంటు వచ్చేసమావేశంలో ప్రవేశపెట్టడం జరుగుతుందని అనుకొంటున్నారు.

ఈ సందర్భంలో, చట్టరీత్యా యీ పారిశ్రామిక పెట్టుబడిసంస్థకు యివ్వబడిన అధికారాలను వినియోగించడంలో అనుసరించవలసిన కొన్ని పద్ధతులను కేంద్రప్రభుత్వంనిర్ణయించింది. పరిశీలక సంఘంవారి సలహాలపై ప్రభుత్వం చేసిన నిర్ణయాలరీత్యా యీ క్రింది ఉత్తర్వులు ఇవ్వబడ్డాయి.

1. ఈ సంస్థ డైరెక్టర్ల సంఘంవారు మద్రాస్, బొంబాయి, కలకత్తా మొదలైన ముఖ్యకేంద్రాలలో (ఢిల్లీ మినహా) సమావేశమై ఆయా ప్రాంతాలలోని పరిశ్రమల శ్రేయోభివృద్ధికి తగు సహాయాలు సలహాలూ యివ్వాలి.

2. ఋణాలకై చేసిన దరఖాస్తుల విషయంలో ఏ ఒక డైరెక్టరుకైనా ఒక ప్రత్యేక దరఖాస్తు విషయంలో సంబంధం ఉన్నా, వ్యక్తిగత వ్యవహారానికి సంబంధించి ఉన్నా, ఆ డైరెక్టరు ఈ విషయం వెంటనే వెల్లడిచేయాలికాగా, ఆ దరఖాస్తు విషయమై జరిగే చర్చలో పాల్గొనరాదు.

3. ఈ సంస్థ ప్రచురించే వార్షికనివేదికలు సమగ్రం వివరాలతో ఉండాలి. ఏ ఏ పరిశ్రమలకి ఈసంస్థ ఎంతెంత ఋణాలు ఇచ్చినదీ పేర్లతో సహా ప్రచురించాలి. సాధించిన అభివృద్ధి సమీక్షించాలి.

4. ఋణాలు మంజూరుచేసినప్పుడు సాధారణంగా 50% కనీసం మార్జిన్ ఉంచాలి. అంతేకాక ఆ యా పరిశ్రమల ఆయవ్యయాలూ, ఆస్థి అప్పులూ వివరంగా పరిశీలించాలి.

5. 50 లక్షలకు పైగా ఋణాలిచ్చే సందర్భంలో ఆ దరఖాస్తును పూర్తి వివరాలతో ప్రభుత్వానికి నివేదించాలి.

ఈ సంస్థ పాగించే అభివృద్ధి కార్యకలాపాలను ప్రజలకు వివరించే నిమిత్తం సంవత్సరానికొకసారి సమీక్ష ప్రచురించాలని కూడా ప్రభుత్వం ఈ సంస్థనుకోరింది.

అణుశక్తి సద్వినియోగం

ప్రపంచ శాస్త్రజ్ఞుల సమావేశ యోచన

లాసాంజెలీస్, ఏప్రిల్ 19: అణుశక్తిని శాంత్యాత్మక ప్రయోజనాలకు వినియోగించుట మేట్లాగా అనే దానిని గురించి పరిశోధించటానికి ఈయేడాది ప్రపంచంలోని ప్రముఖ శాస్త్రజ్ఞులందరితో ఒక సమావేశం ఏర్పాటు చేయదలచినట్లు అణుశక్తి కమిషన్ అధ్యక్షుడు లీవిస్ స్ట్రాస్ గత రాత్రి అన్నారు.

ప్రాచ్య, పాశ్చాత్య దేశాలు ప్రజలకూ, ప్రభుత్వాలకూ ఆటంబాంబు భయం పోయేరోజు దగ్గర పడేటట్లు చేసే వుద్దేశంతో, ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయవలసిందిగా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ అమెరికాలోని ఒక శాస్త్ర విషయక సంస్థను కోరుతారని ఆయన అన్నారు.

శ్రీ వెంకటేశ్వర ప్రాచ్యవిద్యాకళాశాల

ప్రాచ్యవిద్యలో డిగ్రీ కోర్సులు ప్రారంభించాలని నిర్ణయం

తిరుపతి, ఏప్రిల్ 18: శ్రీ వెంకటేశ్వర ప్రాచ్య విద్యాకళాశాలలో వచ్చే విద్యా సం॥ నుంచి ప్రాచ్యవిద్యలో డిగ్రీ తరగతులు ప్రారంభించాలని తిరుమలై దేవస్థానం ధార్మిక కర్తల సంఘంవారు గతరాత్రి శ్రీ వి. యస్. త్యాగరాజ మొదలియార్ గారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తీర్మానించారు. ప్రాచ్యవిద్యాకళాశాల డైరెక్టరు శ్రీ పి. వి. రామానుజస్వామిగారు యీ సూచన చేశారు.

ఆంధ్రప్రభుత్వంవారు చెలువరించనున్న మతివిషయిక పత్రికను నెలకు సుమారు 700 రూ.లు యిస్తే (కాగితం ముద్రణఖర్చుక్రింద) గాని ఉచితంగా దేవస్థానంవారి ప్రెస్సులో ముద్రించరాదని నిర్ణయించారు.

బొంబాయిలోని దేవస్థాన సమాచార కేంద్రంలో వారంవారంజరిగే మతవిషయిక గోష్ఠులకుగాను వారానికి రు. 20/-లు ఖర్చు మంజూరు చేశారు.

తిరుపతిదృశ్యాలు చిత్రంగా తీసి కొలంబోలో ప్రదర్శించాలని కొలంబో సమాచార కేంద్ర సలహా సంఘం చేసిన నిర్ణయాన్ని బోర్డువారు కొట్టివేశారు.

'తిరుపతికి మార్గం' అనే పుస్తకం ప్రచురించుటలో శ్రీ ఎల్. పద్మనాభాచారిగారు గావించిన కృషిని ప్రశంసించారు. (స్వ. వి.)

నేషనల్ కాడెట్ దళాలు

గుంటూరు, తిరుపతి పట్టణాల్లో మహిళా శాఖలు

తిరుపతి, ఏప్రిల్ 18: గుంటూరు తిరుపతి పట్టణాల్లో నేషనల్ కాడెట్ దళాల మహిళాశాఖలు, అవతిపంథ్యాను తెలుసుకున్న విధాన యేర్పాటు చేయాలని విన్న పత్రాలలో ఆంధ్రప్రభుత్వ విద్యాశాఖా మంత్రి శ్రీ పట్టాభిరామారావుగారి అధ్యక్షతన జరిగిన ఆంధ్రరాష్ట్ర నేషనల్ కాడెట్ దళ సమావేశంలో నిర్ణయించారు.

తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర కళాశాల (పురుషుల)లోను, యస్. వి. హైస్కూలులోను వచ్చే విద్యా సం॥ నుంచి యస్. వి. సి. శకుంత యిచ్చాలని తీర్మానించారు. (స్వ. వి.)

పక్తూనిస్థాన్ స్థాపన

పాక్-ఆఫ్ఘన్ సామరస్యానికి అవసరం

కరాచీలోని కాబూల్ ప్రభుత్వ రాయబారి ప్రకటన

కరాచీ, ఏప్రిల్ 19: ఫాక్తునిస్తాన్ సమస్య సవ్యంగా తేలేదాకా, పాకిస్తాన్‌మధ్య ఆఫ్ఘనిస్తాన్ మధ్య సరియైన స్నేహానుబంధం ఏర్పడటం అసాధ్యం అని కరాచీలో ఆఫ్ఘన్ రాయబారిగా పనిచేస్తున్న సర్దార్ ఖాన్‌సే ఆతిక్ ఖ్యారాఫేల్ విశదంచేశారు. కాబూల్ నుంచి ఈ యన ఇవ్వాళ్టే కరాచీకి వచ్చారు. పాకిస్తాన్‌కు ఆఫ్ఘనిస్తాన్‌కు మధ్యవున్న సంబంధాలనుగూర్చిమాట్లాడుతూ అవి యథాపూర్వకంగానే వున్నాయని, వాటిల్లో మార్పు ఏమీ లేదని ఆయన విశదం చేశారు. ఆమెరికా ఉపాధ్యక్షుడు కాబూల్‌కువచ్చినప్పుడు పాక్-ఆఫ్ఘన్ మైత్రినిగూర్చి, ఈ రెండు దేశాలు ఒక న్యాయమైన విధానాన్ని అనుసరించడాన్ని గూర్చి మాట్లాడి, కాబూల్ వారిని ఒప్పించినట్లు బయలుదేరిన ప్రచారాన్ని ఆయన ఖండించారు. నిక్సన్‌తో కాబూల్‌లో ఎవరు ఇట్టి విషయాలను గూర్చి మాట్లాడలేదు అన్నారు.

వేసవి శెలవులలో విద్యార్థుల కర్తవ్యం

విద్యాశాఖ ఉపమంత్రిణి ఉద్బోధ

(స్వకీయ విలేఖరి)

హైద్రాబాదు, ఏప్రిల్ 20: వేసవి సెలవులలో విద్యార్థులు సమాజ వికాస ప్రణాళిక, జాతీయవిస్తరణ కేంద్ర కార్యక్రమాలలో విరివిగా పాల్గొనాలని హైద్రాబాదు విద్యాశాఖ ఉపమంత్రిణి శ్రీమతి సంగం లక్ష్మీబాయ్‌గారు ఇవాళ ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తిచేశారు.

శ్రీమతి లక్ష్మీబాయ్‌గారు ప్రకటన చేస్తూ విద్యార్థులు వేసవిశెలవులను వృథాచేయరాదనీ, నిర్మాణ కార్యక్రమాలకు కాలాన్ని వినియోగించాలనీ అన్నారు. విద్యార్థులకు కొంత భత్యం ఇవ్వటానికి ఏర్పాటుకలదనీ, జాతీయశ్రేయస్సు దృష్ట్యా ఈ కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొనాలనీ అంటూ ఆ ప్రకటనలో వివరించారు. విద్యార్థినులు కూడా పాల్గొనవచ్చునని ఉపమంత్రిణి పేర్కొన్నారు.

మద్రాసు విశ్వవిద్యాలయ పరీక్షా ఫలితాలు

మద్రాసు, ఏప్రిల్ 19: మద్రాసు విశ్వవిద్యాలయం ఎమ్. బి. బి. యస్. మొదటి, రెండుసంవత్సరాలు, మొదటి బి. డి. ఎస్; డి. జి. ఒ; డి. ఎల్. ఒ బి. (ఫార్మసీ) ప్రిలిమినరీ, బి. వి. ఎస్ ఇంటర్మీడియేట్ 1-వ భాగం, మొదటి బి. ఎస్. సి. (వ్యవసాయం) పరీక్షా ఫలితాలు మద్రాసు యూనివర్సిటీ భవనాలలో 21-వ తేదీన రెండుగంటలకు ఆరోజునే దినపత్రికలలోనూ ప్రచురించబడతాయని డిప్యూటీ రిజిస్ట్రార్ ప్రకటిస్తున్నారు.

భద్రాద్రిరామాలయ పూజారి అరెస్టు

భద్రాచలం, ఏప్రిల్ 20: ఇక్కడ శ్రీరామదేవస్థానంలో షుమారు 1½ సం॥ నుండి దేవుడుపల్లి శ్రీరామమూర్తి అనుపేరుతో పూజారిగా ఉంటున్న వ్యక్తిని భద్రాచలం సబ్ ఇన్‌స్పెక్టరు యస్. బలరామమూర్తిగారు నిన్న రాత్రి 2 గంటలవేళ అరెస్టుచేసి, సబ్‌జైలులో రిమాండులో ఉంచారు.

ఈ అరెస్టయిన వ్యక్తి అసలుపేరు సి. హెచ్. సత్యనారాయణ అని, 10, 12 కేసులలో శిక్షితుడైనాడని చెప్పబడుతున్నది. (స్వ. వి.)

అగ్నిప్రమాదం

కర్నూలు, ఏప్రిల్ 20: సంధ్యాలకు సమీపంలో పైళ్ళ దూరంలో ఉన్న ఎర్రుగుడిదిన్నెలో యీనెల 16 తేదీ మధ్యాహ్నం అగ్ని ప్రమాదం సంభవించింది ఒక డబాయిల్లు, 6 పూరిండ్లు, 7 గడ్డివాములు పరశురామప్రీతి అయినవి.

ఈగార్త తెలియరాగానే సంధ్యాలలో అగ్నిప్రమాద నివారణదళం వారు అక్కడికి పైళ్ళ దాదాపు ఒక గంటలో కృషిచేసి మంటలనార్పివేశారు. సుమారు 24, 25 వేల రూపాయలు నష్టం సంభవించినట్లు అంచనా వేయబడింది. కడప అగ్నిప్రమాద నివారణ దళంవారు ఎర్రగుడిదిన్నెకు పైళ్ళ మంటలను అర్పడంలో సహాయపడ్డారు.